

వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శనివారం 16, మే 2026 16 పేజీలు



# భగ్గుమన్న చమురు ధరలు

భారమైన పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు
అన్నింటిపై పడనున్న ధరల ప్రభావం
రవాణా రంగంపై తీవ్ర ప్రభావం
ధరల పెంపుపై రాజకీయ పక్షాల పెదవి విరుపు
ముందుగా ఊహించిందే అంటూ విమర్శలు
ఆందోళనలకు సిద్ధమవుతున్న రాజకీయ పక్షాలు

2లో





## సరస్వతి అంత్యపుష్కరాలకు తగ్గదేలే..

### మాహిష్మతిని తలదన్నేలా భారీ సెట్టింగ్‌లు..

మహాదేవపూర్, ప్రభాతవార్త
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో ఈనెల 21 నుంచి జూన్ 1 వరకు జరగబోయే సరస్వతి నది అంత్య పుష్కరాలు అత్యంత వైభవంగా ప్రారంభం కానున్నాయి. ఈ పవిత్ర ఆధ్యాత్మిక మహోత్సవం, 12రోజుల పాటు జరగనుంది. బాహుబలి సినిమాలో మాహిష్మతిని రాజ్యాన్ని తలదన్నే సెట్టింగులు ఏర్పాటు చేస్తున్నారు పుష్కరాలకు వచ్చే లక్షలాది మంది భక్తులకు కనువిందు చేసేలా సినిమా సెట్టింగులను తలపించేలా భారీ స్వాగత తోరణాలు, వర్ణరంజిత లైటింగ్ అలంకరణలను ఘాట్ల వద్ద అధికారులు ఏర్పాటు చేస్తున్నారు.

కనువిందు చేస్తున్న
స్వాగత తోరణాలు...
భక్తులకు ఇబ్బందులు
కలగకుండా ముమ్మర ఏర్పాట్లు....
సినిమాని తలపిస్తున్న
పుష్కర ఘాట్...

2లో

## రుద్రారం సబ్‌స్టేషన్‌లో అదనపు 5 ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్ చార్జింగ్



నాణ్యమైన విద్యుత్ సరఫరాకు ముందడుగు
పెరగనున్న వోల్టేజ్ సామర్థ్యం

16లో



## సముద్రమంత కష్టం

### చేపల మృతితో తీరని నష్టం..

2లో

చిన్న వడ్డేపల్లిలో 20 టన్నుల చేపలు మృతి
వాటి విలువ 25లక్షలు ఉంటుందని అంచనా
రోడ్డున పడ్డ ముదిరాజు కుటుంబాలు
అనుమానాలు వ్యక్తం చేస్తున్న సొసైటీ సభ్యులు
ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్


వరంగల్ సిటి మే15 ప్రభాతవార్త వరంగల్ నగరంలోని చిన్న వడ్డేపల్లి చెరువులో భారీగా చేపలు మృతి చెందిన విషయం తెలిసిందే. దాదాపు 20 టన్నుల చేపలు మృతి చెందినట్లు మత్స్య సొసైటీ సభ్యులు వెల్లడించారు. వాటి విలువ సుమారు 25 నుంచి 30 లక్షల వరకు ఉంటుందని, పెద్ద మొత్తంలో నష్టం వాటిల్లినట్లు మత్స్యకార సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇంతవరకు చేపలు పట్టలేదని, త్వరలో పట్టుకొని అమ్ముకుందామనే లోపే ఈ సంఘటన జరిగిందని తెలిపారు.

# భగ్గుమన్న చమురు ధరలు

## భారమైన పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు
## అన్నింటిపై పడనున్న ధరల ప్రభావం
## రవాణా రంగంపై తీవ్ర ప్రభావం చూపనున్న ధరలు
## ధరల పెంపుపై రాజకీయ పక్షాల పెదవి విరుపు
## ముందుగా ఊహించిందే జరిగిందంటూ విమర్శలు
## ఆందోళనలకు సిద్ధమవుతున్న రాజకీయ పక్షాలు

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

ప్రతి ఒక్కరూ ఊహించినట్లుగానే జరిగింది. దేశంలోని ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల అనంతరం పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయని రాజకీయ పక్షాలు, ప్రజలు చర్చించుకున్నారు. అనుకున్నట్లుగానే కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి ప్రజలపై మరోసారి భారం మోపింది. ఇప్పటికే పెరిగిన ధరలతో జీవనం అస్తవ్యస్తంగా తయారైన క్రమంలో పెట్రోల్, డీజిల్ ధరల పెంపు సామాన్యులపై మోయలేని భారాన్ని మోపింది. అమెరికా, ఇరాన్, ఇజ్రాయిల్ యుద్ధం కారణంగా ధరలు పెరుగుతాయని యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి చర్చలు కొనసాగుతున్నాయి. ముందుగా గ్యాస్ ధరలను పెంచారు. గృహ సంబంధమైన గ్యాస్ ధరలతో పాటు వాణిజ్య పరమైన గ్యాస్ ధరలను కూడా విపరీతంగా పెంచడంతో తీవ్ర ప్రభావాన్ని చూపాయి. హోటల్స్ నిర్వహించలేక మూత పడ్డాయి. కొందరు హోటల్స్ నడుపుతున్నప్పటికీ భోజనాలు, వివిధ రకాల టిఫిన్స్ ధరలను పెంచి హోటల్స్ నడుపుతున్నారు. చాలా చోట్ల హోటల్స్ మూతపడిన పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడంతో వాహనదారులకు పాలు పోను పరిస్థితి నెలకొంది. లీటరుకు మూడు రూపాయలు పెంచడంతో భారం పడిందని వాహనదారులు అంటున్నారు. ఇప్పటికే నిత్యవసర వస్తువులు, కూరగాయలు, గ్యాస్ ధరల పెంపుతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న, ఆర్థిక భారంతో సతమతమవుతున్న ప్రజలపై మూలిగే నక్క పై తాటి పండు పడ్డట్లు పెట్రోల్ ,డీజిల్ ధరలు పెంచి మరింత భారాన్ని మోపటం తో పాటు ప్రశాంతమైన జీవనాన్ని సంక్షోభంలోకి నెట్టివేశారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం ఉదయం నుండి పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలు అమల్లోకి రావడంతో ఒక్కసారిగా వాహనదారులు, రాజకీయపక్షాలు ఉలిక్కిపడ్డాయి. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. బిజెపి ప్రభుత్వం అనుకున్న పని చేసిందని ఆరోపిస్తున్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో ధరలు పెంచకుండా నిలిపివేసి ఎన్నికల్లో లబ్ధి పొందిన అనంతరం ధరలు పెంచి ప్రజలకు అన్యాయం చేసిందని పలు రాజకీయ పక్షాల నాయకులు ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్, వామపక్షాలైన సిపిఎం, సిపిఐ తదితర పార్టీలు కేంద్ర ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. ధరల పెంపు అన్ని రంగాలపై తీవ్ర ప్రభావం చూపుతోందని వారు అంటున్నారు. ముఖ్యంగా రవాణా రంగంపై ప్రభావం చూపడంతో బస్సు చార్జీలు కూడా పెరిగే అవకాశం లేకపోలేదని అంటున్నారు. పెట్రోల్, డీజిల్ తో నడిచే వాహనాలు ఉన్న నేపథ్యంలో చార్జీలు పెంచక తప్పదు. లేనిపక్షంలో మరింత నష్టపోయే ప్రమాదం ఉంటుంది. వానాకాలం వ్యవసాయ పనులు ప్రారంభం కాబోతున్నాయి. దుక్కులు దున్నాలంటే రైతులు ట్రాక్టర్లను, యంత్రాలను ఉపయోగిస్తారు. ఈ క్రమంలో డీజిల్ అవసరం ఎంతగానో ఉంటుంది. పెట్టుబడి మరింత పెరుగుతుంది. వ్యవసాయ రంగంపై కూడా పెంచిన




పెట్రోల్ డీజిల్ ధరలు తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. ఎరువుల తయారీ ఖర్చు కూడా పెరుగుతుంది. రవాణా ఖర్చు పెరగడంతో కూరగాయలు, నిత్యవసర వస్తువుల ధరలు కూడా పెరిగే అవకాశం ఉంది. పాల ధరలను పెంచుతున్నట్లు ఇప్పటికే కొన్ని కంపెనీలు ప్రకటించాయి. రవాణా ఖర్చు ఎప్పుడైతే పెరుగుతుందో ప్రతి వస్తువు ధర పెరగడంపై ప్రభావం చూపుతుంది. ఆటో, క్యాబ్ చార్జీలు కూడా పెరుగుతాయి. పెట్రోలియం ప్లానింగ్ అండ్ అనాలసిస్ ప్రకారము దేశంలో ప్రతి వందమందికి రోజుకు సగటున 10.4 లీటర్ల పెట్రోల్ ఖర్చు అవుతుంది. డీజిల్ విషయానికొస్తే 21 లీటర్లు అవుతుంది. ఒక్కొక్క రాష్ట్రంలో పెట్రోల్ డీజిల్ వినియోగము ఒక్కోరకంగా ఉంటుంది. హార్మోజ్ జలసందిలో మొదలైన చమురు సరఫరా సంక్షోభం ఇంకా మండుతూనే ఉంది. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఈ ప్రభావము పెట్రోల్ డీజిల్ ధరల పెరుగుదలతో పాటు ప్రతి ఒక్కరూ సమస్యను ఎదుర్కోవాల్సి వస్తుంది. చమురు దిగుమతులు తగ్గిపోవడంతో ధరలు పెంచక తప్పడం లేదు. రూపాయి విలువ పతనమవుతుంది. ధరలు పెరగడంతో మంత్రుల కాన్వాయ్ తగ్గించిన సంగతి తెలిసిందే. ప్రధానమంత్రి తో సహా పలువురు మంత్రుల కాన్వాయ్ తగ్గించేందుకు పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలు కారణమయ్యాయి. ఈ ప్రభావం అన్ని రాష్ట్రాల్లోని ముఖ్యమంత్రులు, మంత్రుల కాన్వాయ్ తగ్గింపు పై ప్రభావం చూపుతుంది. పొదుపు పాటించక తప్పదు. అవసరమైతే ప్రజలు ప్రయాణాలను తగ్గించుకోవాల్సి ఉంటుంది. వర్క్ ఫ్రం హోం చేయాలి. ధరలు పెరగడంతో పలు కంపెనీలకు తిప్పలు తప్పడం లేదు. పెయింట్స్, సిమెంటు, కెమికల్స్, ఎయిర్ లైన్స్, లాజిస్టిక్స్ తదితర రంగాలు దెబ్బతింటాయి. కంపెనీల ఖర్చులు కూడా పెరుగుతాయి. విమానాల్లో వాడే జట్ ఫ్యూయల్ క్రూడ్ ఆయిల్ నుంచి వస్తుంది. దీంతో విమాన టికెట్ల ధరలు పెరుగుతాయి. చమురు ధరల పెరుగుదల ఎయిర్ లైన్స్ పై కూడా పడుతుంది. నాలుగు సంవత్సరాలుగా పెట్రోల్, డీజిల్ ధరలు పెంచకుండా ఉన్న ధరలతోనే కొనసాగిస్తున్నారు. యుద్ధం కారణంగా అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు భారీగా పెరగడం దేశానికి కావలసినంత చమురు సరఫరా కాకపోవడం ధరల పెరుగుదలకు కారణమైంది. ఈ ధరల పెరుగుదల అన్ని రంగాలపై ప్రభావం చూపుతున్నం దున దేశవ్యాప్తంగా ప్రజలతో పాటు వివిధ రాజకీయ పక్షాల నాయకులు బగ్గుమంటున్నారు. ఆందోళనలకు సిద్ధమవుతున్నారు. పెంచిన ధరలను తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. చమురు సంస్థల నిర్వాహకులు ఇప్పటికే నష్టాల్లో కొనసాగిస్తున్నామని ఇక నష్టాలను భరించలేమని తేల్చి చెప్పడంతో కేంద్ర ప్రభుత్వం ధరలు పెంచి కూర్చుంది. ప్రస్తుత పరిస్థితుల్లో పెరుగుతున్న కూరగాయలు, నిత్యవసర వస్తువులు, ఎరువులు, విత్తనాలు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు మాత్రం సామాన్యుల జీవనాన్ని సంక్షోభంలోకి నెట్టి వేస్తుంది. ధరలు తగ్గించాలని రాజకీయ పక్షాలు వరుస ఆందోళనలు చేపట్టి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు సిద్ధమవుతున్నాయి.



# సరస్వతి అంత్యపుష్కరాలకు తగ్గేదేలే...

## మాహిష్మతిని తలదన్నేలా భారీ సెట్టింగ్ లు....
## కనువిందు చేస్తున్న స్వాగత తోరణాలు...
## భక్తులకు ఇబ్బందులు కలగకుండా ముమ్మర ఏర్పాట్లు....
## సినిమాని తలపిస్తున్న పుష్కర ఘాట్...

**మహాదేవపూర్, మే 15,** ప్రభాతవార్త జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో ఈనెల 21 నుంచి జూన్ 1 వరకు జరగబోయే సరస్వతి నది అంత్య పుష్కరాలు అత్యంత వైభవంగా ప్రారంభం కానున్నాయి. ఈ పవిత్ర ఆధ్యాత్మిక మహోత్సవం, 12రోజుల పాటు జరగనుంది. బాహుబలి సినిమాలో మాహిష్మతిని రాజ్యాన్ని తలదన్నే సెట్టింగులు ఏర్పాటు చేస్తున్నారు పుష్కరాలకు వచ్చే లక్షలాది మంది భక్తులకు కనువిందు చేసేలా సినిమా సెట్టింగులను తలపించేలా భారీ స్వాగత తోరణాలు, వర్ణరంజిత లైటింగ్ అలంకరణలను ఘాట్ల వద్ద అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. పుష్కర ఘాట్ల ఆధునికీకరణ భక్తులు సులువుగా పుణ్యస్నానాలు ఆచరించేందుకు వీలుగా గోదావరి, ప్రాణహిత అంతర్వాహిని సరస్వతి నదులు కలిసే త్రివేణి సంగమ తీరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ అంత్య పుష్కరాల నిర్వహణ కోసం 30.63 కోట్ల బడ్జెట్‌తో 162 అభివృద్ధి పనులను ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. 12 రోజుల ఉత్సవాల్లో దాదాపు 30 లక్షల మంది భక్తులు కాళేశ్వరం క్షేత్రానికి వస్తారని అంచనా వేస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, తాత్కాలిక దుస్తులు మార్చుకునే గదులు, వైద్య శిబిరాలు, నిరంతర నిఘా కోసం సీసీ కెమెరాలు మరియు విస్తృత పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు. భక్తులు 12 రోజుల కాలంలో పవిత్ర స్నానాలు ఆచరించి, పిండప్రదానాలు క్షేత్రంలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దర్శనం చేసుకోవడానికి భారీగా భక్తులు తరలిరావాలని దేవాదాయ శాఖ అధికారులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. పుష్కరాల ప్రారంభోత్సవానికి సమయం ఎక్కువ లేకపోవడంతో పనులు త్వరగా పూర్తి చేయాలనే ఉద్దేశంతో డెకరేషన్ స్వాగత తోరణాలు నంది, ఏనుగుల బొమ్మలను అమర్చడానికి కార్మికులు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారు.






# సముద్రమంత కష్టం..

## చేపల మృతితో తీరని నష్టం..
## చిన్న వడ్డెపల్లిలో 20 టన్నుల చేపలు మృతి
## వాటి విలువ 25లక్షలు ఉంటుందని అంచనా
## రోడ్డున పడ్డ ముదిరాజు కుటుంబాలు
## పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న సొసైటీ సభ్యులు
## ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్

**వరంగల్ సిటి మే15** ప్రభాతవార్త వరంగల్ నగరంలోని చిన్న వడ్డెపల్లి చెరువులో భారీగా చేపలు మృతి చెందిన విషయం తెలిసిందే. దాదాపు 20 టన్నుల చేపలు మృతి చెందినట్లు మత్స్య సొసైటీ సభ్యులు వెల్లడించారు. వాటి విలువ సుమారు 25 నుంచి 30 లక్షల వరకు ఉంటుందని, పెద్ద మొత్తంలో నష్టం వాటిల్లినట్లు మత్స్యకార సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇంతవరకు చేపలు పట్టలేదని, త్వరలో పట్టుకొని అమ్ముకుందామనే లోపే ఈ సంఘటన జరిగిందని తెలిపారు.చిన్నవడ్డెపల్లి చెరువు లో ప్రభుత్వం నుండి 15 వేల చేప పిల్లలు,సొసైటీ ద్వారా 15 లక్షల చేప పిల్లలు పోశామని వెల్లడించారు. చేప పిల్లలు చెరువు లో పోసే సమయంలో దాదాపు 20 లక్షలు వరకు ఖర్చు చేసామని మట్టెవాడ మత్స్యశాఖ సొసైటి సభ్యులు తెలిపారు.చేపలు ఎదిగి చేతికి వచ్చే సమయంలో ఇలా జరిగిందని ఆవేదన చెందారు.చేపలు మృతి కి కారణాలు గతంలో ఎన్నడూ లేనివిధంగా చిన్న వడ్డెపల్లి లో చేపలు మృత్యువాత పడడంతో మట్టెవాడ సొసైటీ సభ్యులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.నగరంలోని మురుగు నీరు చెరువు లో కలవడం చెరువు నీరు కలుషితం కావడం తో చేపలు చనిపోయినట్టు ఆరోపిస్తున్నారు.కాగా గత కొద్ది రోజులుగా చెరువు నీటి మట్టం తగ్గిందని దాని వలన నీటీ కాలుష్యం పెరగడం వలన ఆక్సిజన్ స్థాయి తగ్గి చేపలకు ఊపిరి ఆడక చనిపోయి ఉంటాయని స్థానికులు అంటున్నారు.

### చేతికి వచ్చే సమయానికి చేపలు మృత్యువాత..

మట్టెవాడ మత్స్య సొసైటీ సభ్యులందరం కలిసి 18 లక్షలు విలువ చేసే చేపలు పోశాము. చేతికి వచ్చే సమయానికి ఇలా జరగడం వలన 200 కుటుంబాలు జీవనోపాధి ని కోల్పోయామని అన్నారు. గతంలో మండల తహసిల్దార్ కు, ఇరిగేషన్ అధికారులకు మురుగు నీరు చెరువు లో కలువడం పై విన్నవించాము. అయినా వాళ్ళు పట్టించుకోలేదని అన్నారు. అలాగే గత మూడు వారాలుగా చెరువు గేట్ వాల్ సంబంధిత అధికారులు సూచన మేరకు తెరుచారని తెలిపారు. దాని వలన చెరువు నీటి మట్టం తగ్గి చేపల మృతికి కారణం అయిందని సొసైటీ సభ్యులు ఆరోపిస్తున్నారు. పెద్ద మొత్తంలో నష్టం జరిగినా ఇంతవరకు అధికారులు స్పందించలేదని వాపోతున్నారు. చేపలు ఎందుకు మృత్యువాత పడ్డాయో ఇంత వరకు అధికారులు అధికారికంగా వెల్లడించక పోవడం బాధాకరం అన్నారు. ప్రభుత్వం చొరవ చూపి మా మత్స్య కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



మట్టెవాడ మత్స్య సొసైటీ
అధ్యక్షుడు.సుదాకర్

### నష్ట పరిహారం చెల్లించాలి

చేపల పెంపకం దారుల పై ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని అన్నారు. వ్యవసాయంలో పంట నష్టపరిహారం ఉందని, కాని చేపలు చనిపోతే నష్ట పరిహారం లేదని వెల్లడించారు. అలాగే జంతువులకు, పంటలకు టెస్ట్ ల్యాబ్ లు ఉన్నాయని, చేపల కు ఏలాంటి ల్యాబ్‌లు లేవని అన్నారు.ఇప్పుడు మృతి చెందిన చేపలను ఏ విధంగా అంచనా వేసి,ఏ కారణం గా మృతి చెందాయని వెల్లడిస్తారని అన్నారు. మత్స్య కారులకు జరిగిన నష్టాన్ని ఏలా పూరిస్తారని ప్రశ్నించారు. చేపల మృతికి కారణం తెలుపాలని నష్ట పరిహారం కూడా చెల్లించాలని డిమాండ్ చేశారు.



బుస్స మల్లేశం మత్స్యశాఖ సొసైటి సంఘం అధ్యక్షుడు

## విష్ణువర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కాజీపేట్ మండల్ మే15(ప్రభాతవార్త)**

47డివిజన్ బాపూజీనగర్ బ్రిడ్జి దగ్గర ఎమ్మెల్యే,నాయిని.రాజేందర్ రెడ్డి అల్లుడు 47డివిజన్ ఇంచార్జి విష్ణువర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు కేక్ కటింగ్




చేసి వారి ప్రియతమా నాయకుని అభిమానాని చాటు కొని,ఘనంగాజరుపుకున్నారు.అనంతరం ఫాతినగర్ దగ్గర ఉన్నా హౌస్ ఆఫ్ జాయ్ అనాధ ఆశ్రమం దగ్గర ఉన్నా మానసిక వికలాంగులకు పండ్లు బ్రేడ్ పంపిణి సుమారు 70మంది పైగా మానసిక వికలాంగులకు పంపిణి చేశారు.ఈ కార్యక్రమం లో 47డివిజన్ అధ్యక్షులు షేక్ అస్గర్ హుస్సేన్.ఇప్ప.శ్రీకాంత్.సీరిల్.లారెన్స్. పసునూరి.మనోహర్.తమ్మిడి మధు.ఎండి.బిల్లాల్..కొమురవెల్లీ రమేష్. దొంగల.కుమార్ యాదవ్.జి.శివ కుమార్. తిరుపతి శ్రీనివాస్.బర్ల,రాజకుమార్.47డివిజన్ యూత్ ప్రెసిడెంట్ కాళేశ్వరాపు వంశీ. దార్ల రాజకుమార్.పోగుల శ్రీనివాస్. కొమురవెల్లీ శ్రీనివాస్.ఇప్ప రాకేష్.జానపట్ల నీకుంజన్. మాతంగి.వెంకట్, మల్లేశం, భద్రయ్య.సంఘాల ప్రదీప్,నాగేశ్వర్ రావు.చోటు,బండారి నర్సింగ్. తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ, అనుమతి లేని విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు . ఎస్ఐ పోచంపల్లి సతీష్.

**చిట్యాల, మే 15 ప్రభాతవార్త: ;;**

నకిలీ, అనుమతి లేని బిటి 3 విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై పోచంపల్లి సతీష్ హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని పలు ఫర్టిలైజర్స్, ఫెర్టిసైడ్స్, షాపులతోపాటు,



అనుమానాస్పద స్థలాల్లో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై పోచంపల్లి సతీష్ మాట్లాడుతూ మండలం బీటీ 3 విత్తనాలను విక్రయిస్తే సమాచారం అందించాలని కోరారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ బిటి 3 విత్తనాలను కొనుగోలు చేయరాదని సూచించారు. లైసెన్సులు కలిగిన షాపుల్లో విత్తనాలను కొనుగోలు చేసి రసీదులు పొందాలని పేర్కొన్నారు. గత ఏడాది బి టి 3 విత్తనాలను అక్రమంగా విక్రయించారనే నేపథ్యంలో ఈ ఏడాది అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలో భాగంగా దాడులు నిర్వహించిన ట్లు తెలుస్తోంది. తనిఖీలు చేసిన వారిలో ఏఈఓలు ఎం. దీపక్ , సిహెచ్. సన్నీ, మొగిలి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఏసీపి జన్మదిన సందర్భంగా పండ్లు పంపిణీ

**మే 15, ప్రభాతవార్త, హనుమకొండ టౌన్ :**

శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం శ్రమిస్తూ, సమాజ భద్రతకు అంకితమైన ఈ.కిషోర్ కుమార్ ఏసిపి కి హృదయపూర్వక జన్మదిన సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ చిల్డ్రన్ అండ్ వుమెన్ ఎంపవర్మెంట్ ఆర్గనైజేషన్ చైర్మన్ మహమ్మద్ మోహినుద్దీన్ ఆదేశాల మేరకు హనుమకొండ ప్రభుత్వ మెటర్నిటీ హాస్పటల్లో గర్భిణీ స్త్రీలకు రోగులకు పండ్లు, బ్రెడ్, పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో కుమ్మరి సంపత్ స్టేట్ సెక్రటరీ, అల్లం సందీప్, వరంగల్ జిల్లా అధ్యక్షులు బేర.రాజేందర్, బొర్ర కళ్యాణి, స్టేట్ వైస్ ప్రెసిడెంట్,అమరావతి,హనంకొండ ఉపాధ్యక్షులు, రాజేష్, పరమేష్, సంతోష్, విజయలక్ష్మి మ్మ, హాస్పిటల్ సూపరింటెంట్ హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## కుమ్మర్ల సంఘం రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ కన్వీనర్‌గా సిద్దులు

**నర్మెట, మే 15 ప్రభాతవార్త :**



కుమ్మర్ల సంఘం రాష్ట్రక్రమశిక్షణ కమిటీ కన్వీనర్‌గా నర్మెట మండలకేంద్రానికి చెందిన సిద్దులను నియమించినట్లు సంఘం రాష్ట్ర కన్వీనర్ ఏనుగుతల యాదగిరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సిద్దులు మాట్లాడుతూ తనపైనమ్మకంతో అప్పగించిన బాధ్యతలతో సంఘంఅభివృద్ధికి తోడ్పాటు అందించడంతోపాటు సభ్యులందరినీ కలుపుకొని వెళతానని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కో-కన్వీనర్ అమరవాది సారంగపానికి రాష్ట్ర, జిల్లా మండలకమిటీల సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ముగ్గురికి జైలు శిక్ష

**కాజీపేట్ మండల్ మే15(ప్రభాతవార్త)**

కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి.వెంకన్న. ఆధ్వర్యంలో (28)ఇరువై ఎనిమిది మందికి డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వ్యక్తులు పట్టుపడగా అందులో (03)ముగ్గురికి కి మోతాదు కు మించి మద్యం సేవించిగా వారిని సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరుచుగా,(03)వ్యక్తు ల నీ 1)రాచమల్ల.చిన్నా తండ్రిచంద్రయ్య, 2) ముద్దమల్ల.శ్యాంబాబు,తండ్రి,సమ్మయ్య3)బండారి.ఆనంద్ తండ్రి డేవిడ్ కు,డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ రాజశేఖర్ రెడ్డి. రెండు రోజుల జైలు శిక్ష విధించగా వారిని హుజురాబాద్ సబ్ జైలుకు పంపనైనది.

## జీవితంపై విరక్తి చెంది యువకుడు ఆత్మహత్య.....

**మొగుళ్లపల్లి, మే15, ప్రభాత వార్త:**

ఆరోగ్య సమస్యలతో అనేక ఇబ్బందులు పడుతూ జీవితంపై విరక్తి చెంది



ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని పర్లపల్లి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. మండలంలోని పర్లపల్లి గ్రామానికి చెందిన సుంకరి సాయికృష్ణ (27) గత కొంత కాలంగా ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. దీంతో జీవితంపై విరక్తి చెంది గ్రామ శివారులోని నల్లాల బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు మృతుడి తండ్రి సుంకరి వెంకటరాజం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తునట్లు ఎస్సై ముప్పు సురేష్ తెలిపారు.

## గ్రంథాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా వారోత్సవాలు

**ప్రభాతవార్త సుబేదారి:**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగ చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గ్రంథాలయంలో విద్యా వారోత్స వాల కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంన్ని ఉద్దేశించి గ్రంథాలయ చైర్మన్ శ్రీ మహమ్మద్ అజీజ్ ఖాన్ గారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర గౌరవ నీయులైన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారి ఆలోచనకు అనుగుణముగా, ప్రతి విద్య సంస్థలో విద్యా వారోత్స వాలను కార్యక్రమాన్ని ప్రతిష్టతమకంగా ప్రారంభించారు, తెలంగాణ రాష్ట్రాన్ని నిరక్షరాస్యతను, మరియు ప్రభుత్వ పాఠశాలలో, డ్రాప్ ఔట్స్ ని, ప్రతి పౌరుడు, విద్యావంతుడు కావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, తెలిపినారు. చైర్మన్ గారు వారోత్స వ కార్యక్రమంలో భాగంగా గ్రంధాలయములో ఉత్తమ పాఠకులు ఐన లీ. ఆర్తి, ఖీ. ధర్మేంద్ర, ఇరువురిని ఏంపిక చేసి వారిని శాలువాతో సత్కరించారు , కార్యక్రమాలు ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీమతి కే. శశిజా దేవి గారు, మరియు అడల్ట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ డాక్టర్ వేణుగోపాల్ గారు, సీనియర్ సిటిజన్ రిటైర్డ్ ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు గారు, గ్రేడ్ 2 లైబ్రరీ మల్సూర్ గారు, గ్రేట్ 3 లైబ్రరీయన్ పురుషోత్తం రాజు గారు, జూనియర్ అసిస్టెంట్ సంతోష్ గారు, రికార్డ్ అసిస్టెంట్ మమత, ఇంటర్నెట్ సెక్షన్ నిర్వాహకులు రాజేష్, గ్రంథ పాఠకులు. తదితరులు పాల్గొన్నారు.






## స్కూటీ దొంగిలించిన వ్యక్తి అరెస్ట్.. రిమాండ్

**జనగామ టౌన్, మే 15 ప్రభాతవార్త :**

స్కూటీ దొంగిలించిన వ్యక్తిని అరెస్ట్‌చేసి స్కూటీని స్వాధీనం చేసుకోవడంతోపాటు నిందితుడిని రిమాండ్‌చేసినట్లు జనగామ ఎస్ఐ




ఎం.భరత్ తెలిపారు. జనగామ పట్టణంలోని రైల్వేస్టేషన్ ప్రాంతంలోని దిడిగం నరేష్ తన హోండా యాక్టివా స్కూటీ దొంగతనం జరిగిన విషయమై పోలీసులకు చేసిన ఫిర్యాదుమేరకు కేసునమోదు చేసిన పోలీసులు శుక్రవారం స్కూటీని దొంగిలించిన సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ల గ్రామ నివాసి ప్రస్తుతం హైదరాబాద్‌లోని ముషీరాబాద్‌లో ఉంటున్న పోతరవేని రాజును అరెస్టుచేసి అతడి వద్దనుంచి స్కూటీని రికవరీ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ భరత్ తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ భరత్‌తోపాటు క్రైం కానిస్టేబుళ్లు కరుణాకర్, కృష్ణ ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బ్యాటరీ కేటుగాళ్ళ ఆటకట్టు

**సంగెం, ప్రభాతవార్త :**

గత కొన్నేళ్ళుగా వర్ధన్నపేట, మామునూరు, పర్వతగిరి, సంగెం మండలాల పరిధిలోని పలు గ్రామాల్లో రాత్రి వేళల్లో ట్రక్కులు, సర్గరథాల వాహనాలు, పలు వాహనాలకు ఉండే అమ్రాన్, ఎక్సైడ్ బ్యాటరీలు తరుచుగా దొంగలించబడుతుండేవి ఈ సంఘటనపై ఆయా మండలాల పోలీసు స్టేషన్ పరిధిలో వాహన యజమానులు ఫిర్యాదులు చేస్తుండేవారు. ఇట్టి ఫిర్యాదులపై నిఘా పెట్టిన ఆయా పోలీసు స్టేషన్‌ల సిబ్బంది శుక్రవారం వాహనాల తనిఖీలలో భాగంగా ఈ క్రమంలో బ్యాటరీల కేటుగాలు పోలీసు వలలో చిక్కుకున్నారు. మామునూరు, పర్వతగిరి సర్కిల్‌ఇన్స్‌పెక్టర్ కే.రాజ్‌గోపాల్, సంగెం ఎస్సై వంశీకృష్ణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... సంగెం మండల పరిధిలోని ఈ నెల 9,10వ తేదీల్లో గవిచర్ల, రామచంద్రాపురం, తిమ్మాపూర్ గ్రామాల్లో జరిగిన సర్గరథవాహనాలు బ్యాటరీలు దొంగిలించబడడంపై బాధితుల ఫిర్యాదు మేరకు సంగెం ఎస్సై వంశీకృష్ణ తమ సిబ్బందితో పక్కా నిఘా పెట్టి సంగెం, తిమ్మాపూర్ మధ్యలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న ప్రక్రియలో భాగంగా బ్యాటరీల కేటుగాళ్ళ గుట్టు రట్టు అయ్యింది. సంగెం మండల పరిధిలోని తీగరాజుపల్లి గ్రామానికి చెందిన గూడూరు అరవింద్, ఇంగె బన్ని అనే యువకులు కలిసి స్కూటీపై వస్తున్న క్రమంలో పోలీసు సిబ్బంది స్కూటీని ఆపి తనిఖీ చేయగా 6 బ్యాటరీలు స్కూటీని స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి విచారణ మేరకు పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సమాచారం అందుకున్న పర్వతగిరి సర్కిల్‌ఇన్స్‌పెక్టర్ రాజగోపాల్, సంగెం పీఎస్‌లో విచారణ చేయగా ఈ నెల 10వ తేదీన పర్వతగిరి మండలం, ఉప్పరపల్లి గ్రామంలో యధావిధిగా సంగెం మండలంలోని గవిచర్ల, రామచంద్రాపురం, తిమ్మాపురం గ్రామాల్లోని సర్గరథవాహనాల బ్యాటరీలను దొంగించినట్లుగా నిందితులు తెలిపారని, ఇట్టి బ్యాటరీలను వరంగల్‌లో విక్రయించడానికి వెళ్తున్న క్రమంలో వాహనాల తనిఖీల్లో దొరికిపోయారని ఆయన తెలిపారు. వీరి వద్ద నుంచి 6 బ్యాటరీలను రికవరీ చేసి స్కూటీని సీజ్ చేశామని, వీరిద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని, కేసును దర్యాప్తు చేస్తున్నామని సీఐ రాజ్‌గోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై వంశీకృష్ణ, పోలీసు సిబ్బంది సంతోష్‌బాబు, శ్రవన్, నవీన్, కిషోర్, వీరన్నలను సీఐ అభినందించారు.






## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**అంత్యపుష్కరాల ఏర్పాట్ల నేపథ్యంలో మరమ్మతులు**

**వెల్లడించిన కాటారం డీఈ నాగరాజు**

కాటారం, మే 15, ప్రభాతవార్త

కాటారం సబ్‌స్టేషన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు నేడు శనివారం ఉదయం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనుందని విద్యుత్ శాఖ డీఈ నాగరాజు శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. కాళేశ్వరం సరస్వతి అంత్యపుష్కరాల ఏర్పాట్లను పురస్కరించుకుని అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కాటారంలోని 132 కేవీ సబ్‌స్టేషన్‌లో అత్యవసర విద్యుత్ మరమ్మతులు చేపట్టనున్నారని, ఈ కారణంగా నేడు ఉదయం 8:00 గంటల నుండి ఉదయం 10:00 గంటల వరకు రెండు గంటల పాటు విద్యుత్ సరఫరాను పూర్తిగా నిలిపివేయనున్నట్లు తెలిపారు. ఈ మరమ్మతు పనులకు విద్యుత్ వినియోగదారులు, ప్రజలు అందరూ సహకరించాలని అధికారులు కోరారు. ఉదయం పూట పనులు ఉన్నవారు ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.

## ఘనంగా గ్రంథాలయ దినోత్సవం

**మహాదేవపూర్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల**

**ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన**

**ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల**

**కార్యాచరణలో భాగంగా కార్యక్రమం**

మహాదేవపూర్, మే 15, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో ఎడ్యుకేషన్ వీక్ (విద్యా వారోత్సవాలు) ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా జెడ్పీహెచ్ఎస్ మహాదేవపూర్ బాలుర మరియు బాలికల ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో గ్రంథాలయ దినోత్సవాన్ని సంయుక్తంగా, అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పుస్తక ప్రదర్శనను విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులందరితో కలిసి ఉపాధ్యాయులు పుస్తక పఠన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు ఆర్. అనిల్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో పుస్తక పఠన అలవాటు వారి మేధోశక్తిని ఎంతగానో పెంపొందిస్తుందని అన్నారు. కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా బాహ్య ప్రపంచాన్ని అవగాహన చేసుకునే పుస్తకాలను చదవడం వల్ల వారి సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి, భవిష్యత్తు అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందని ఆయన వివరించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. పుస్తకాలు చదవడం వల్ల విద్యార్థుల్లో ఊహాశక్తి, సృజనాత్మకత అద్భుతంగా పెంపొందు తాయని తెలిపారు. పాఠశాల గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న రకరకాల పుస్తకాలను విద్యార్థులు క్రమం తప్పకుండా చదవాలని సూచించారు. అలా చదవడం అలవాటు చేసుకుంటే నిత్యం చదివే పాఠ్యాంశాలు కూడా చాలా సులువుగా అర్థమవుతాయని ఆయన పేర్కొన్నారు. తలవంచి చదివితే.. తలెత్తుకునే భవిష్యత్తు ఉంటుందని గ్రంథాలయ ఇన్చార్జ్ రజిత అన్నారు. బాలికల పాఠశాల గ్రంథాలయ ఇన్చార్జ్ ఉపాధ్యాయురాలు జనగామ రజిత విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ..ఒక స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని ఇచ్చారు. గ్రంథాలయంలో తలవంచుకొని, నిశ్శబ్దంగా పుస్తకాలను శ్రద్ధగా చదివే విద్యార్థులు.. రేపు భవిష్యత్తులో సమాజంలో సగర్వంగా తలెత్తుకొని నిలబడతారని, ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు అని ఆమె వ్యాఖ్యానించారు. విద్యార్థుల్లో పఠనాశక్తిని పెంపొందించేలా సాగిన ఈ విద్యా వారోత్సవాల గ్రంథాలయ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. ఉపాధ్యాయ బృందం తిరుపతి రెడ్డి, మడక మధు, వీరేశం, ప్రసూన, పీడీ రమేష్, ఐఈడీ ఆర్పీ నరేష్ ఉన్నారు.

# కాటారంలో త్వరలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు

**భవనాలను పరిశీలించిన జిల్లా**

**ఇంచార్జి ప్రధాన న్యాయమూర్తి**

**సూర్య చంద్రకళ**

కాటారం, మే 15, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత నెల 30వ తేదీన కొత్త కోర్టుల ఏర్పాటు కోసం అధికారికంగా జీవో విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జి ప్రధాన న్యాయమూర్తి ఎస్.వి.పి. సూర్య చంద్రకళ శుక్రవారం కాటారం మండల కేంద్రంలో పర్యటించారు. కాటారంలో నూతనంగా స్థాపించబోయే జూనియర్ సివిల్ జడ్జి కమ్ జుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు ఏర్పాటుకు సంబంధించిన ముందస్తు ఏర్పాట్లలో భాగంగా ఆమె స్థానిక న్యాయవాదులతో కలిసి పలు ప్రభుత్వ, ప్రైవేటు భవనాలను క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. ఈ పరిశీలనలో భాగంగా కోర్టు నిర్వహణకు కావలసిన అనుకూల వసతులు, భద్రతా ఏర్పాట్లు, ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండేలా రవాణా సౌకర్యాలు వంటి అంశాలను న్యాయమూర్తి పరిశీలించారు. అలాగే కాబోయే కోర్టు ప్రాంగణంలో న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి మరియు వచ్చే కక్షి దారులకు అవసరమైన కనీస సౌకర్యాల లభ్యతను అడిగి తెలుసుకున్నారు. ఈ భవనాల పరిశీలన కార్యక్రమంలో స్థానిక న్యాయవాదులు ఆకుల రాములు, మేషినేని శ్రీనివాస్ రావు, అబ్దుల్ కలాం, రంజిత్ కుమార్, ఆరెల్లి వెంకట స్వామి, రేపాల సంతోష్, ఇందారపు శివ కుమార్, వాల శ్రవణ్ రావు, పోలం సతీష్ తదితరులు పాల్గొన్నారు. కోర్టు స్థాపనపై తమకు గల అభిప్రాయాలను, స్థానిక అవసరాలను వారు జడ్జికి వివరించారు. తీరనున్న సుదీర్ఘ నిరీక్షణ కొంతకాలంగా కాటారం ప్రాంత ప్రజలు స్థానికంగా కోర్టు ఏర్పాటు కోసం ఎదురుచూస్తున్నారు. తాజా చర్యలతో కాటారం పరిసర ప్రాంత ప్రజలకు న్యాయ సేవలు మరింత సులభంగా, తక్కువ ఖర్చుతో అందుబాటులోకి రానున్నాయి. త్వరలోనే కోర్టు పూర్తిస్థాయిలో ప్రారంభమై సేవలు అందిస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ పర్యటనలో న్యాయవాదులు, కోర్టు సిబ్బందితో పాటు స్థానిక రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సరస్వతి అంత్యపుష్కరాలకు తగ్గేదేలే...

**మాహిష్మతిని తలదన్నేలా భారీ సెట్టింగ్ లు**

**కనువిందు చేస్తున్న స్వాగత తోరణాలు**

**భక్తులకు ఇబ్బందులు కలగకుండా**

**ముమ్మర ఏర్పాట్లు**

**సినిమాని తలపిస్తున్న పుష్కర ఘాట్**

మహాదేవపూర్, మే 15, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో ఈనెల 21 నుంచి జూన్ 1 వరకు జరగబోయే సరస్వతి నది అంత్య పుష్కరాలు అత్యంత వైభవంగా ప్రారంభం కానున్నాయి. ఈ పవిత్ర ఆధ్యాత్మిక మహోత్సవం, 12రోజుల పాటు జరగనుంది. బాహుబలి సినిమాలో మాహిష్మతి రాజ్యాన్ని తలదన్నే సెట్టింగులు ఏర్పాటు చేస్తున్నారు పుష్కరాలకు వచ్చే లక్షలాది మంది భక్తులకు కనువిందు చేసేలా సినిమా సెట్టింగులను తలపించేలా భారీ స్వాగత తోరణాలు, వర్ణరంజిత లైటింగ్ అలంకరణలను ఘాట్ల వద్ద అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. పుష్కర ఘాట్ల ఆధునికీకరణ భక్తులు సులువుగా పుణ్యస్నానాలు ఆచరించేందుకు వీలుగా గోదావరి, ప్రాణహిత అంతర్వాహిని సరస్వతి నదులు కలిసే త్రివేణి సంగమ తీరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ అంత్య పుష్కరాల నిర్వహణ కోసం 30.63 కోట్ల బడ్జెట్‌తో 162 అభివృద్ధి పనులను ప్రతిష్ఠాత్మకంగా చేపట్టింది. 12 రోజుల ఉత్సవాల్లో దాదాపు 30 లక్షల మంది భక్తులు కాళేశ్వరం క్షేత్రానికి వస్తారని అంచనా వేస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, తాత్కాలిక దుస్తులు మార్చుకునే గదులు, వైద్య శిబిరాలు, నిరంతర నిఘా కోసం సీసీ కెమెరాలు మరియు విస్తృత పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు. భక్తులు 12 రోజుల కాలంలో పవిత్ర స్నానాలు ఆచరించి, పిండప్రదానాలు క్షేత్రంలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దర్శనం చేసుకోవడానికి భారీగా భక్తులు తరలిరావాలని దేవాదాయ శాఖ అధికారులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. పుష్కరాల ప్రారంభోత్సవానికి సమయం ఎక్కువ లేకపోవడంతో పనులు త్వరగా పూర్తి చేయాలనే ఉద్దేశంతో డెకరేషన్ స్వాగత తోరణాలు నంది, ఏనుగుల బొమ్మలను అమర్చడానికి కార్మికులు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారు.

# చిద్నేపల్లిలో ముమ్మరంగా సాగుతున్న జనగణన

**సర్పంచ్ బాల్నే జగదీశ్వర రెడ్డి**

**క్షేత్రస్థాయి పరిశీలన**

**ఎన్యూమరేటర్లు ఇంటింటికీ**

**వెళ్లి గణాంకాలు సేకరణ**

కాటారం, మే 15, ప్రభాతవార్త



మండల పరిధిలోని చిద్నేపల్లి గ్రామ పంచాయతీలో ప్రభుత్వం చేపట్టిన సెన్సస్ (జనగణన) కార్యక్రమం ముమ్మరంగా సాగుతోంది. గ్రామ సర్పంచ్ బాల్నే జగదీశ్వర రెడ్డి ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఎన్యూమరేటర్ల పనితీరును పర్యవేక్షి ంచారు. సర్పంచ్ ముందు వరసగా పలు వార్డులను సందర్శించగా, ఎన్యూమరేటర్లు ఏకదృష్టితో ఇంటింటికీ వెళ్లి కుటుంబాలకు సంబంధించిన వివరణలను సేకరిస్తున్నారు. వారు ప్రభుత్వ అనుసరణకు తగిన విధంగా ఫార్మ్‌లు నింపుతూ, నివాసం, సభ్యుల సంఖ్య, వయస్సు, లింగం, ఉపాధి వంటి ప్రాథమిక వివరాలను నమోదు చేస్తున్నారు. పరిశీలన సందర్భంగా సర్పంచ్ ఎన్యూమరేటర్లతో సమావేశమయ్యి వారిని ఆత్మవిశ్వాసంతో పనిని పూర్తి చేయమని సూచించారు. సెన్సస్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాన ఎన్యూమరేటర్లలో అనపర్తి తిరుపతి (హెచ్ఎల్ బి 62) మరియు నరివేద్ది సత్యనారాయణ (హెచ్ఎల్ బి 63) ఉన్నారు. వీరు తమకు కేటాయించిన బ్లాక్‌లలో బాధ్యతగా ఇంటింటికీ వెళ్లి ప్రజల నుంచి సమాచారం సేకరిస్తున్నారు. స్థానిక కార్యదర్శులు, సేవాకార్యకర్తలు మరియు తాత్కాలిక సహాయక సిబ్బంది కూడా తగిన సహకారంతో పని చేస్తున్నారు. సర్పంచ్ బాల్నే జగదీశ్వర రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ…ప్రతి కుటుంబం ఎన్యూమరేటర్లకు పూర్తి, సరైన వివరాలు తెలియజేయాలని, ఎలాంటి అప్రమత్తతలక గురికాకుండా సహకరించాలని కోరారు. ఇవి ప్రభుత్వ పథకాల అమలుకు, గ్రామాభివృద్ధి ప్రణాళికలకు అతి కీలక గణాంకాలు అని అన్నారు. అందువల్ల ప్రతి కుటుంబం ఇంటి సభ్యుల నిజమైన వివరాలను ఖచ్చితంగా తెలియజేయాలని సర్పంచ్ తెలిపారు. అంతేకాకుండా ప్రజలలో అవగాహన పెంచే విధంగా అన్ని అవసరమైన మార్గదర్శకాలు తీసుకుని, మోటివేషన్ కలిగించే కార్యక్రమాలు నిర్వహించాలని, ఎన్యూమరేటర్లకు అవసరమైన ఆంతరాయం ఉంటే వెంటనే సంబంధిత అధికారులు పరిష్కరించాల్సి ఉందేనని హక్కుల బాధ్యతలను గుర్తుచేశారు. ప్రజల్లో స్పందన, చివరి భర్తీగ్రామస్తులు సెన్సస్ కార్యాచరణకు సహకరిస్తూ సరైన సమాచారం అందిస్తున్నారని స్థానిక వార్డ్ పనితీరు పర్యవేక్షకులు తెలియజేశారు. ఎలాంటి సందేహాలు ఉంటే ఎన్యూమరేటర్ల ద్వారా స్పష్టత పొందవచ్చని, మరియు సమాచారం అప్‌డేట్ కావడమునే గ్రామాభివృద్ధికి దోహదమవుతుందని వారు సూచించారు. అకస్మాత్ పరీక్షలు, పలు కుటుంబాల విధివిధానాలలో మార్పులు లేదా గడిచిన కాలంలో చోటు చేసుకున్న మార్పుల డేటా సేకరణను కూడా ఎన్యూమరేటర్లు గమనిస్తున్నారన్నారు. చివరి గరిష్ట తేదీకి అంతకుముందే పూర్తి చేయాలనే లక్ష్యంతో సిబ్బంది శ్రద్ధగా పని చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేరు

**-అక్రమ అరెస్టులను ఖండించాలి**

**నల్లబెల్లి, మే 15, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని నెరవేర్చకుండా ఉద్యమకారులను అక్రమ అరెస్టులు చేయడం అరిచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేరు అనుచందాగా ఉందని ఈ అరెస్టులు రాష్ట్రవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు ఖండించాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల సాంబరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సాంబరావు తో పాటు అనగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు తెలంగాణ ఉద్యమకారుడు పరికి కోర్నెల్.జేఏసీ నల్లబెల్లి మండల చైర్మన్ వేముల రాజు లు మాట్లాడుతూ. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు తెలంగాణ తొలి మలిదశ ఉద్యమకారులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవడం తోపాటు 25వేల రూపాయల పెన్షన్, 250 గజాల ఇంటి స్థలాన్ని కేటాయిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారం సాక్షిగా హామీ ఇచ్చి ఎన్నికల అనంతరం ఉద్యమకారులను తీవ్రవాదుల మాదిరిగా చూడడం బాధాకరమన్నారు. ఉద్యమకారులు శాంతియుతంగా ఉద్యమం చేస్తుంటే తెలంగాణ అసెంబ్లీ ముట్టడిస్తారని అక్రమంగా ఉద్యమకారులను అరెస్టు చేయడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇల్లు ప్రశంస పత్రాలు రైలుతోపాటు బస్సు లో ప్రయాణించేందుకు ఉచిత పాసులు అందించి ఆరోగ్య బీమా కల్పిస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చి నేడు విస్మరించడం ప్రభుత్వ పతనానికి నిదర్శనం అన్నారు. గత రెండున్నర సంవత్సరాలుగా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని శాంతియుతంగా డిమాండ్ చేస్తుంటే ఉద్యమకారులను తీవ్రవాదుల కంటే హీనంగా చూస్తూ అక్రమ అరెస్టు చేయడం భావ స్వేచ్ఛను హరించడమే అన్నారు. జూన్ రెండవ తేదీ లోపు ఉద్యమకారులకు ఇచ్చిన హామీని వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చకపోయినట్లయితే తెలంగాణ మలిదశ ఉద్యమం తరాలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలు తప్పవని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా జార్ఖండ్ తరహాలో ఉద్యమకారులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు హితవు పలికారు. అరెస్ట్ అయిన వీరితోపాటు ఓదెల రవి, కొత్తగట్టు ప్రభాకర్, ఎన్నమల్ల. నరసయ్య, మామిండ్ల పెద్ద ఐలయ్య. తదితరులు ఉన్నారు.

## మోడీ వినాశనకర విధానాలతో ప్రజలపై భారాలు

**నర్సంపేట,మే 15,ప్రభాతవార్త**




కేంద్ర మోడీ ప్రభుత్వ వినాశనకర విధానాలతో ప్రజలపై మోయలేని భారాలు పెరుగుతున్నాయని,పేద మధ్యతరగతి ప్రజలపై ఏమాత్రం ప్రేమ ఉన్న తక్షణమే పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను ఉపసంహరించాలని లేకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ హెచ్చరించారు. శుక్రవారం నర్సంపేట లోని పార్టీ కార్యాలయంలో డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ పొదుపు చర్యలు పాటించాలని చెప్తూనే మోడీ ప్రభుత్వం గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలను పెంచడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. నల్లధనాన్ని వెలికి తీస్తామని పేదలకు 15 లక్షల రూపాయలు పంచుతామని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ధరలు దించుతామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఆచరణలో అందుకు విరుద్ధంగా పాలన కొనసాగించడం సిగ్గుచేటు అన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కన్నం వెంకన్న,రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబూరావు,వంగల రాగసుధ,డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమోళి,జిల్లా కమిటీ సభ్యులు సింగతి మల్లికార్జున్, కేశెట్టి సదానందం,కలగొట్ల యాదగిరి పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

**-ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన బొబ్బరోనిపల్లి సర్పంచ్ శెంకెశి కమలాకర్**

**దుగ్గొండి, మే 15, ప్రభాతవార్త**



రైతులు దళారులను నమ్మి మోసపోవకుండా ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని బొబ్బరోనిపల్లి సర్పంచ్ శంకెశి కమలాకర్ సూచించారు. శుక్రవారం బొబ్బరోనిపల్లి గ్రామంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ ప్రారంభించారు. అనంతరం కమలాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు మద్దతు ధర కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి అధికారుల సూచనలు పాటించాలని కోరారు. కొనుగోలు కేంద్రంలో 2389 సన్న రకం, 2369 దొడ్డు రకం ధరతో ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగుతోందని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గాజుల శ్యామ్, ఏపీఎం రమేష్, ఏఈఓ రాజేష్, సిఏ కొనుకటి కృష్ణవేణి, ఉపసర్పంచ్ కొనుకటి అరుణ, వార్డు సభ్యులు రాధారపు నరేష్, గోంగూర కోటి, లలిత, భాషబోయిన రాజు, మయూరి విఓ అధ్యక్షురాలు బొల్లం సావిత్రి, మాజీ సర్పంచ్లు ఎర్ర ఆది రెడ్డి, రైతులు కోడూరి రాజేందర్, కొలిపాక చంద్రమోళి తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి

**నెక్కొండ, మే 15, ప్రభాతవార్త**

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 52 మంది లబ్ధిదారులకు రూ.15లక్షల50వేల విలువైన సీఎం సహాయనిధి చెక్కులను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు లావుడ్య తిరుమల్ చౌహాన్ ఆధ్వర్యంలో నెక్కొండ బ్లాక్ ప్రెసిడెంట్, సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ శుక్రవారం అందించారు. ఈ కార్యక్రమంలో ఈదునూరి సాయికృష్ణ, మాదాటి శ్రీనివాస్, పత్తిపాక సర్పంచ్ లావుడ్య సామ్యనాయక్, పనికర సర్పంచ్ కోల లక్ష్మణ్, గొట్లకొండ సర్పంచ్ భూక్య జనార్ధన్, శ్రీరామారపు రాము, దయ్యాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## పేదింటిలో మెరిసిన విద్యాకుసుమం

**-జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిన జనగాం కావ్యశ్రీ**

**-మల్లంపల్లి హైస్కూల్ వంద శాతం ఉత్తీర్ణత**

**-ఐఏఎస్ లక్ష్యమంటున్న విద్యార్థిని కావ్యశ్రీ**



**దుగ్గొండి, మే 15, ప్రభాతవార్త**



లక్షలాది రూపాయలు ఫీజులు చెల్లించి ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న వారికి ధీటుగా ఓ పేద కుటుంబానికి చెందిన బాలిక మండలంలోని మల్లంపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో పట్టుదలతో పదో తరగతి చదివి మండల స్థాయి కాకుండా ఏకంగా జిల్లాలోనే ప్రభుత్వ పాఠశాలల్లో ప్రథమ స్థానం పొంది ఆదర్శంగా నిలిచింది. ఇటీవల విడుదలైన పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థిని ఏకంగా 600కు గాను 566 మార్కులు సాధించింది. జిల్లాలోనే ప్రభుత్వ పాఠశాలల్లో అగ్రస్థానంలో నిలిచింది.

**-తండ్రిని కోల్పోయి అమ్మమ్మ తాత ప్రోత్సాహంతో...**

కాగా బాలిక మహ్మదాపురం గ్రామానికి చెందిన జనగాం చిరంజీవి-జ్యోతి దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కాగా చిరంజీవి సుమారు 15 సంవత్సరాల క్రితమే అనారోగ్యంతో మృతిచెందారు. దీంతో అతని చిన్న కూతురు కావ్యశ్రీని మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన అమ్మమ్మ తాత అయినటువంటి తడుక కొమురెల్లి కుటుంబం ఆలనా పాలన చూసుకుంది. రెండో తరగతి నుండే స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి విద్యా పరంగా ప్రోత్సాహాన్ని అందించారు. వారిచ్చిన సహకారం ఉపాధ్యాయుల ప్రోత్సాహం విద్యార్థిని పట్టుదలతో జిల్లా స్థాయిలో అగ్రభాగాన నిలిచిందంటున్నారు.

**-ఐఏఎస్ కావడమే లక్ష్యం...**

కాగా తాను ఐఏఎస్ కావడమే లక్ష్యమని విద్యార్థిని కావ్యశ్రీ ప్రభాతవార్తతో పేర్కొంది. ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య, మెరుగైన వసతులు, నాణ్యమైన విద్య అందుబాటులో ఉందన్నారు. ఉపాధ్యాయుల ప్రోత్సాహం, సహకారం, అమ్మమ్మ తాతల అండగా నిలవడంతోనే తాను ఈ స్థాయికి రావడం జరిగిందన్నారు.

**-వంద శాతం ఉత్తీర్ణత సాధించిన మల్లంపల్లి పాఠశాల...**

కాగా పాఠశాలలో మొత్తం 18మంది విద్యార్థులు ఉండగా పదో తరగతిలో వంద శాతం సాధించడం జరిగిందని హెచ్ఎం భార్గవి ప్రభాతవార్తతో పేర్కొన్నారు. కాగా పాఠశాలకు చెందిన బాలిక జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలవడం, పాఠశాల వందశాతం ఉత్తీర్ణత సాధించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఇందుకు ఉపాధ్యాయుల సమిష్టి కృషి, విద్యార్థుల పట్టుదల ఎంతో ఉందన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు సాధిస్తామన్నారు. కాగా ప్రథమ స్థానంలో నిలిచిన జిల్లా కలెక్టర్ సత్యశారద ఘనంగా సన్మానించి వారిని మరింత ప్రోత్సహించారు. ఏదేమైనా ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి మెరుగైన ఫలితాలు సాధించడం పట్ల స్థానిక విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, గ్రామ సర్పంచ్ బూరుగు రాధిక చందుగౌడ్, సంతోషం వ్యక్తం చేశారు.

## మాదన్నపేట చెరువు కట్టపై విద్యుత్ లైన్ పనుల ప్రారంభం

**నర్సంపేట,మే 15,ప్రభాతవార్త**



నర్సంపేట పట్టణంలోని మాదన్నపేట చెరువు కట్టపై శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం నుండి కంఠ మహేశ్వర స్వామి ఆలయం వరకు నూతన ఎల్.టి విద్యుత్ లైన్ ఏర్పాటు పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. 16వ వార్డు కౌన్సిలర్ బానోత్ నవీన్ నాయక్,1వ వార్డు కౌన్సిలర్ కొత్తకొండ మేఘన శ్యామ్ రాజ్ ముఖ్య అతిథులుగా హాజరై,కొబ్బరికాయ కొట్టి ఈ పనులను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ మాదన్నపేట, నాగుర్లపల్లి, పర్ష నాయక్ తండా గ్రామ ప్రజల దశాబ్దాల కాలం నాటి సమస్యకు నేటితో శాశ్వత పరిష్కారం లభించిందన్నారు. ప్రతి ఏటా ఇక్కడ జరిగే మహా శివరాత్రి ఉత్సవాలకు విద్యుత్ దీపాలు లేకపోవడం వల్ల,భక్తులు చీకట్లోనే తీవ్ర ఇబ్బందులు పడేవారని గుర్తుచేశారు. ఈ ఎల్.టి లైన్‌ను కంఠ మహేశ్వర స్వామి ఆలయం వరకు మంజూరు కొరకు మాదన్నపేట,నాగుర్లపల్లె గౌడ సంఘాల కృషి ఎంతో అభినందనీయమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జిసిసి డైరెక్టర్ కొర్ర రాజన్న నాయక్, మాజీ ఎంపిటిసి మచ్చిక నరసయ్య,గౌడ సంఘం నాయకులు గాదుగోని సుదర్శన్, వేముల చంద్రమోళి గౌడ్,నాతి శ్రీను,మేడేపల్లి ప్రసాద్,మచ్చిక సతీష్, పల్లె ప్రశాంత్, తనుగుల విష్ణు,నాతి రమేష్, ఎన్పీడీసీఎల్ లైన్ మాన్ విష్ణు,జూనియర్ లైన్మెన్ ప్రశాంత్,హెల్పర్ రాజేష్,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

**దుగ్గొండి, మే 15, ప్రభాతవార్త**



ప్రతి ఒక్కరు గ్రంధాలయం పటనం ద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని స్థానిక సర్పంచ్ కామిశెట్టి ప్రశాంత్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం గ్రంధాలయ పుస్తక పఠన ప్రదర్శన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతీ యువకులు గ్రంథాలయానికి వచ్చి తమ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. ప్రజలకు అందుబాటులో గ్రంధాలయం ఉంటుందన్నారు. తొగరు వెంకటేశ్వర్లు, గ్రంధాలయ ఇంచార్జి జక్కుల రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

# బండి భగీరథ్ ను అరెస్టు చేయాలి

## మంత్రి పదవికి బండి సంజయ్ రాజీనామా చేయాలి

### మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ బియాబాని



**పరకాల మే 15 (ప్రభాత వార్త )** కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథను వెంటనే అరెస్ట్ చేయాలని బిఆర్ఎస్ పట్టణ మైనార్టీ సెల్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ బియాబాని ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బండి భగీరథ పై పోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు ఇంతవరకు అరెస్ట్ చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఇలాంటి కేసులో సామాన్యులు ఉంటే పోలీసులు నిమిషాల్లో అరెస్ట్ చేసేవారని, కేంద్రమంత్రి కొడుకు కావడం వల్లే నిర్లక్ష్యం చేస్తున్నట్లు తెలిపారు. బాలికను వేధించి బల వంతంగా మద్యం తాగించి అత్యాచారం చేసిన కేసులో పోలీసులు అను సరిస్తున్న తీరు సరి కాదన్నారు. నిందితుడు గతంలో సైతం విద్యాసంస్థల్లో ర్యాగింగ్ చేయడం విద్యార్థులపై దాడులు, దౌర్జన్యాలకు పాల్పడటం వంటి అనేక ఆరోపణలు ఎదుర్కొన్న సంగతి బిజెపి నాయకులు మరిచిపోరా దన్నారు. నిరంతరం దేశం కోసం ధర్మం కోసం అని మాట్లాడే బిజెపి నాయకులు కేంద్రమంత్రి కుమారుడి ఘటన పై ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు. పొద్దున లేచిన దగ్గర నుండి రాత్రి వరకు దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బేటీ బచాఓ అని మాట్లాడుతారని, ఇప్పుడు బేటా బచావో చేస్తున్నారా అని ప్రశ్నించారు. ప్రజా ప్రతినిధులకు ఒక న్యాయం పేదలకు ఒక న్యాయము ఉంటుందా అని ప్రశ్నించారు. దేశంలో చట్టబద్ధ రాజ్యాంగబద్ధ సంస్థలను బీజేపీ నిర్వీర్యం చేస్తుందని చెప్పడానికి ఇదే ఉదాహరణ అని అన్నారు. సమగ్ర విచారణ జరిపి బాధ్యనిపై చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్రమంత్రి కుమారుడు తప్పు చేయనప్పుడు బాధిత కుటుంబానికి డబ్బులు ఎందుకు చెల్లించారో బిజెపి నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బండి సాయి భగీరతను వెంటనే అరెస్టు చేయాలని, మంత్రి పదవికి బండి సంజయ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం ఘటనపై విచారణ చేయకుండా కాలయాపన చేయడం సరైనది కాదన్నారు. తక్షణమే ఘటన పై సమగ్ర విచారణ జరిపించి చట్టపరమైన చర్య తీసుకోవాలని కోరారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

## రిపోర్టర్ శివకుమార్ కుమారుడి

## రిసెప్షన్‌లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

**మహదేవపూర్, మే 15, ప్రభాతవార్త**



మహదేవపూర్ మండల కేంద్రంలోని టస్సర్ కాలనీలో శుక్రవారం రాత్రి జరిగిన వివాహ రిసెప్షన్ వేడుక విశేషంగా సాగింది. మహదేవ్‌పూర్ మండల రిపోర్టర్ పరమారాజ్యుల శివకుమార్ (శ్రీనివాస్) కుమారుడు జయసాయి, కోడలు దీక్షి త (సాయి సుమ)ల వివాహ విందు వేడుకకు మంథని నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ పుట్ట మధూకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పుట్ట మధూకర్ నూతన వధూవరులైన జయసాయి దీక్షి తలను పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. వారిద్దరూ నిండు నూరేళ్ల సంతోషంగా, ఆరోగ్యంగా వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. జర్నలిస్ట్ శివ కుమార్ కుటుంబ సభ్యులతో ఆయన కాసేపు ముచ్చటించి, వివాహ శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలో పుట్ట మధూకర్‌తో పాటు బిఆర్ఎస్ నియోజకవర్గ మహిళా విభాగం ఇంచార్జ్ కేదారి గీత, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ పత్రికల జర్నలిస్టులు పాల్గొన్నారు.

# పుష్కర భక్తులకు స్వాగతం పలుకుతున్న ప్రమాదం...!

## ప్రమాదకరంగా నల్లవాగు వంతెన...

**మహాదేవపూర్, మే 15, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి సమీపంలోనల్లవాగు వంతెన అత్యంత శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారింది. ఈనెల 21 నుండి జూన్ 1 వరకు సరస్వతి అంత్య పుష్కరాలు జరగనున్న నేపథ్యంలో భక్తులకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ అధికారులు వన్ వే చేశారు. ఆ మార్గంలో ప్రయాణించే పుష్కర భక్తులు స్థానిక వాహనదారుల ప్రాణాలకు తీవ్ర ముప్పు పొంచి ఉంది. దశాబ్దాల క్రితం నిర్మించిన ఈ పాత వంతెన పిల్లర్లు దెబ్బతినడం, ఇనుప చువ్వలు బయటపడటంతో రహదారి గుంతలమయంగా మారడంతో ఏ క్షణంలోనైనా కూలిపోయేలా ఉంది. రాబోయే పుష్కరాల నేపథ్యంలో భక్తుల రద్దీ ఊహించని విధంగా పెరిగితే ఈ బలహీనమైన వంతెన తీవ్ర ప్రమాదాలకు కారణమయ్యే అవకాశం ఉందని స్థానికులు వాపోతున్నారు. భారీ వాహనాలు మరియు ఆర్టీసీ బస్సులు నిరంతరం ప్రయాణించడం వల్ల పాత వంతెన నిర్మాణం పూర్తిగా బలహీనపడింది. రక్షణ గోడలు లేకపోవడం వంతెనకు ఇరువైపులా రక్షణ రైలింగ్‌లు విరిగిపోవడం వల్ల రాత్రి వేళల్లో వాహనాలు వాగులోకి దూసుకెళ్లే ప్రమాదం ఉంది. మరమ్మతులు చేపట్టి ప్రమాదకరంగా ఉన్న గుంతలను పూడ్చి, వంతెన పిల్లర్లకు తక్షణ రక్షణ కవచాలు ఏర్పాటు చేసి హెచ్చరిక బోర్డులు వంతెన సమీపంలో రేడియం

# టాస్క్ ఆధ్వర్యంలో కొత్త స్కిల్ డెవలప్మెంట్ సెంటర్

## విద్యార్థులు, నిరుద్యోగ యువతకు శిక్షణ..

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

జిల్లా కేంద్రంలోని జయశంకర్ విగ్రహం వద్ద సింగరేణి ఏరియా వర్క్‌షాప్ పక్కన తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో కొత్త స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేశారు. టాస్క్ ప్రతినిధులు తెలిపారు ఈ సెంటర్ ద్వారా జిల్లాలోని విద్యార్థులు మరియు నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి/ప్రాక్టికల్ శిక్షణ ఫ్రీగా (లేదా షరతుల ప్రకారం) అందించబోతున్నారు. సెంటర్‌లో సూచించిన కంప్యూటర్ బేసిక్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఆర్థమేటిక్ అండ్ రీజనింగ్, సీ లాంగ్వేజ్, జావా, వెబ్ డిజైనింగ్, ట్యాలీ, డేటాబేస్ మేనేజ్‌మెంట్, ఆటో క్యాడ్ మరియు పరిశ్రమ ఆధారిత ఇతర శిక్షణలతో కూడిన ప్రాక్టికల్ తరగతులు నిర్వహిస్తున్నట్లు టాస్క్ అధికారులు తెలిపారు. అభ్యర్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు నేర్పించి, ఉద్యోగ అవకాశాలపై అవగాహన పెంచే విధంగా రూపకల్పన చేయబడిందన్నారు. ఉద్యోగ మరియు స్వయం ఉపాధి అవకాశాలుప్లేస్‌మెంట్ డ్రైవ్‌లు, జాబ్ మేళాల ఏర్పాటు ద్వారా నేరుగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని నిర్వాహకులు తెలిపారు. స్వయం ఉపాధి అవకాశాల గురించి మార్గదర్శకత, స్టార్టప్‌లు ప్రారంభించడానికి సలహాలు మరియు మినహాయింపు/వితరణ వంటి అనుకూల కార్యకలాపాలు కూడా నిర్వహిస్తారన్నారు. శిక్షణ పూర్తి చేసిన వారిలో ఉన్న ప్రతిభను పరిశోధించి, సంబంధిత సంస్థలతో కలిసి సరైన ఉద్యోగ అవకాశాలను రూపొందిస్తారని తెలిపారు. ప్రస్తుతం కొత్త బ్యాచ్‌ల నమోదు ప్రక్రియ ప్రారంభం కాగా, ఆసక్తి గల అభ్యర్థులు వారి ఆధార్, విద్యార్హత పత్రాల జిరాక్స్ కాపీలను తీసుకుని సెంటర్‌లో ప్రత్యక్షంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని అధికారులు సూచించారు. అలాగే క్యూ ఆర్ కోడ్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. సంప్రదించాల్సిన వివరాలుఎవరైతే మరింత సమాచారమో లేదా రిజిస్ట్రేషన్ గురించి స్పష్టత కావలసిన వారెవరో, వారు 8074031962 నంబర్‌ను సంప్రదించాలని నిర్వాహకులు సూచించారు.

# నీట్ పేపర్ లీక్ మాఫీయపై కఠిన చర్యలు తీసుకోవాలి

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన

**భూపాలపల్లి టౌన్, మే 15, ప్రభాతవార్త:**

నీట్ యూజీ 2026 పేపర్ లీక్ మాఫియాకు అండగా నిలుస్తున్న శక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం అంబేడ్కర్ సెంటర్ లోయువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమానికి యువజన కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండ శ్రీకాంత్ ముఖ్యఅథిధిగా హజరై మాట్లాడారు.. గత 10 సంవత్సరాల్లో వరుసగా (89సార్లు) జరుగుతున్న పేపర్ లీక్లు కేంద్ర ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని, విద్యార్థుల కష్టం, తల్లిదండ్రుల ఆశలు, యువత భవిష్యత్తును బీజేపీ ప్రభుత్వం నిర్దాక్షి ణ్యంగా నాశనం చేస్తోందని ఆరోపించారు. దేశంలో చదువుకునే విద్యార్థులకు భద్రత ఇవ్వలేని ప్రభుత్వం అధికారంలో ఉండే అర్హత కోల్పోయిందని తీవ్ర స్థాయిల్లో మండిపడ్డారు. ఎన్టీఏ స్వయంగా పేపర్ లీక్ జరిగినట్లు అంగీకరించి పరీక్షను రద్దు చేయడం. దేశ విద్యా వ్యవస్థకుతరగని మచ్చ అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడే వరకు యువజన కాంగ్రెస్ పోరాటం చేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో యుజన కాంగ్రెస్లజిల్లా. మండలాల అధ్యక్షులు, మహేశ్, క్రాంతి అల్లకొండ కుమార్ సాదు నాగరాజు, కొలుగూరి అనిట్, మెరుగు సురేష్ గౌడ్, నాయకులు, బోయినీ మధుకర్. బొమ్మ కిరణ్ తదితరులు పాల్గొన్నారు..

# ములుగు వార్త

## అక్రమ ఇసుక మైనింగ్‌ను అరికట్టాలి

### కొమురం రామ్మూర్తి.



**మంగపేట మే15, ప్రభాతవార్త.** మంగపేట మండలం లోని పలు గ్రామాల్లో అక్రమంగా ఇసుక మైనింగ్ జరుగుతుందని దీనిని అరికట్టాలని ములుగు జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబుని శుక్రవారం బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు కలవడం జరిగినది. మంగపేట మండలంలో జరుగుతున్న అక్రమ ఇసుక ,మైనింగ్ దంధా అరికట్టించడనికి అధ్యక్షుల కి చెప్పడం జరిగిందని. ధీనిపై వెంటనే స్పందించిన లక్ష్మణ్ బాబు నేడు ఉదయం 7:00 గంటలకు ఇసుక తీస్తున్న ఆయా గ్రామాలు వాడగూడం , రామనక్క పేట , ఆకినేపెల్లి మల్లారం గ్రామాలను ప్రత్యేకంగా సందర్శించనున్నారు కావున మండలంలో ఉన్నా బీ ఆర్ ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు, మండలం నాయకులు అజరు కావలిసినదిగా కోరారు . కలిసిన వారిలో కొమురం రామ్మూర్తి బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు, గొప్ప వీరయ్య మన్య సీమ రాష్ట్ర అధేక్షులు .

# ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన కారు

## వ్యక్తి అక్కడికక్కడే మృతి

## ఒకరికి తీవ్ర గాయాలు

**ప్రభాతవార్త ఏటూర్‌నాగారం మే 15 .** జాతీయ రహదారి 163 రొయ్యూరు సమీపంలో శుక్రవారం ద్విచక్ర వాహనాన్ని కారు ఢీ కొట్టిన





సంఘటన లో మండల కేంద్రానికి చెందిన బాల్నే నరసయ్య అక్కడికక్కడే మృతి చెందగా మరొక వ్యక్తి రాంప్రసాద్ తీవ్ర గాయాలు కాగా మెరుగైన వైద్య చికిత్స కొరకు ఎంజీఎం హాస్పిటల్ కు108 లో తరలించారు . స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రొయ్యూరు పెట్రోల్ బంకు సమీపంలో జాతీయ రహదారి 163 పై చేపలు విక్రయించేందుకు వెళ్తున్న నరసయ్య రాంప్రసాద్ , ద్విచక్ర వాహనాన్ని అతి వేగంగా వచ్చిన కారు వెనుక నుండి ఢీకొట్టడంతో నరసయ్య ద్విచక్ర వాహనం పై నుండి ఎగిరి కింద పడడంతో రోడ్డుకు తల భాగం తగిలి అక్కడికక్కడే మృతిచెందగా, ప్రసాద్ తలకు తీవ్ర గాయాలయ్యా యని, అదే సమయంలో అటువైపు నుండి వస్తున్న కన్నాయిగూడెం తాసిల్దార్ సర్వర్ పాషా ప్రమాదంలో గాయపడిన రాంప్రసాద్ ను తన కారులో వైద్యశాలకు తరలించి మానవత్వాన్ని చాటుకున్నారు . సంఘటనపై పోలీసు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# ఉద్యమాలతోనే ఆదివాసీ హక్కులు సాధ్యం

న్యాయ కళాశాల సాధనకు పూర్తి మద్దతు తెలుపుతున్న, పూసూరు సర్పంచ్ దబ్బకట్ల సుమన్.

**ప్రభాతవార్త వాజేడు** ఉద్యమాలతోనే ఏజెన్సీ ప్రాంత చట్టాలు పూర్తిస్థాయిలో అమలు జరుగుతాయని వాజేడు మండలం పూసూరు సర్పంచ్ దబ్బకట్ల సుమన్ అన్నారు. శుక్రవారం వాజేడు మండలం పూసూరు గ్రామంలో ఆదివాసి యువతతో భద్రాచలం కేంద్రంగా ఆదివాసి న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ. ఈనెల 24న వాజేడు మండల కేంద్రంలో జరగబోయే ఆదివాసి గర్జన సదస్సు ను జయప్రదం చేయాలని పూసూరు సర్పంచ్ దబ్బకట్ల సుమన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఆదివాసి చట్టాలు జీవోలు అమలు కావాలంటే ఆదివాసీ యువత యువకులు న్యాయవ్యవస్థలో ఉత్తీర్ణత పొందాలని అన్నారు, షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసి భూములకు రక్షణ



కరువైందని, వలస గిరిజనేతరులు విచ్చలవిడిగా వచ్చి పార్లమెంట్ చట్టాలను నీరుగారిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాచలం కేంద్రంగా ఆదివాసి న్యాయ కళాశాల ఏర్పాటు చేసే విధంగా, ఆదివాసి ఎమ్మెల్యేలు అసెంబ్లీలో తీర్మానం చేయాలని కోరారు. వాజేడు మండల కేంద్రంలో జరగబోయే ఆదివాసి గర్జన సభకు ఆదివాసి ప్రజాప్రతినిధులు ఆదివాసి యువత అధిక సంఖ్యలో రావాలని ఆదివాసులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జీఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర, ములుగు జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్, మండల నాయకులు కారం రాజబాబు పద్దం సుధాకర్, కిషోర్, ప్రవీణ్, నాని, సులోచన ఆదివాసీ మహిళలు పాల్గొన్నారు...

# ఏటూరునాగారం వార్త

## కర్లపల్లి విషాద కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సీతక్క

.బాధితులకు రూ.20 వేల ఆర్థిక సాయం అందజేత.



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** మండలంలోని కర్లపల్లి గ్రామంలో బావిలో పడి మృతి చెందిన తండ్రీ కొడుకుల కుటుంబాన్ని మంత్రి దనసరి అనసూయ సీతక్క గురువారం రాత్రి పరామర్శించారు. మృతులైన రసపుత్ రాజు, పవన్ కుటుంబ సభ్యులను కలిసి సీతక్క ఓదార్చారు. ఒకే కుటుంబంలో ఇద్దరు మరణించడం అత్యంత దురదృష్టకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను కలచివేసిందని, బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబానికి తక్షణ సాయంగా తన వంతుగా రూ. 20 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ప్రభుత్వం తరఫున అందాల్సిన పరిహారాన్ని త్వరగా అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాధితులకు అన్ని విధాలా అండగా నిలుస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గ్రామాల్లో భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. మృతుల కుటుంబానికి మనోధైర్యం కల్పించ చేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలన్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు ఈ పరామర్శ కార్యక్రమంలో పాల్గొన్నారు. కుటుంబ సభ్యుల కన్నీరు తుడిచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సీతక్క భరోసా ఇచ్చారు. బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని స్పష్టం చేశారు.

# శ్రీ హేమాచల లక్ష్మీ నర్సింహా స్వామి హుండీ లెక్కింపు.

భారీగా పెరిగిన ఆదాయం.



**మంగపేట మే15, ప్రభాతవార్త.** శ్రీహేమాచల లక్ష్మి నృసింహస్వామి వారి దేవస్థానంకు భక్తులు వేసిన కానుకలను శుక్రవారం లెక్కింపు చేశారు. కానుకలు పెద్దఎత్తున వచ్చాయి. మంగపేట మండలం లోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నర్సింహా స్వామి బ్రహ్మోత్స వాల్లో భాగంగా ఏర్పాటు చేసిన హుండీలను ఆలయ కమిటీ వారు శుక్రవారం లెక్కింపు ప్రారంభించారు. భక్తులు సమర్పించాన కానుకలు మొక్కుబడి హుండీలు మొత్తం 15. ముందుగా ఎర్పాటు చేసిన హుండీలు9 బ్రహ్మోత్సవాల సమయం లో ఎర్పాటు చేసిన హుండీలు 6 ఈ యొక్క 15హుండీలను దేవస్థానం కార్యనిర్వాణాదికారి ఏం.వీరస్వామి. దేవదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకులుగా కురవి దేవస్థానం కార్యనిర్వాణాదికారి ఎస్ సత్యనారాయణ సమక్షంలో విప్పి లెక్కింపు చేయగా రూపాయలు 9.22.224. ఆదాయం సమకూరింది. ఈకార్యక్రమంలో దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ సురేష్ కమిటి సభ్యులు దేవస్థానం అర్చకులు. సిబ్బంది. పోలీస్ సిబ్బంది. గ్రామస్తుల శ్రీవారి సేవబృందం మణుగూరు వారు పాల్గొన్నారు.

# రైతులకు అన్యాయం జరగనివ్వం

.లారీ యజమానులు అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని రైతుల ఫిర్యాదు.

.సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చిన పసర ఎస్ఐ తాజుద్దీన్.

**గోవిందరావుపేట ప్రభాత వార్త.** మండలంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పసర ఎస్ఐ తాజుద్దీన్ ఆకస్మికంగా సందర్శించారు. ప్రాజెక్టు నగర్, పసర, టపమంచ, రాఘవపట్నం కేంద్రాల్లో రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం తరలింపు సమయంలో లారీ యజ మానులు అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని రైతులు ఎస్ఐకి ఫిర్యాదు చేశారు. బస్తాల తూకంలో తేడాలు, చెల్లింపుల్లో జాప్యం జరుగు తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను సావధానంగా విన్న ఎస్ఐ తాజుద్దీన్ వెంటనే స్పందించారు. అక్రమ వసూళ్ల జరిగితే ఉపేక్షిం చేది లేదని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని సంబంధిత ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణమే పరిష్కరిస్తానని రైతులకు భరోసా ఇచ్చారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా



జరిగేలా చూస్తామన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మేరకు ప్రతి గింజను కొనుగోలు చేయాలని, మధ్య దళారులకు తావు లేకుండా చూడాలని సూచించారు. రైతులు ఎలాంటి సమస్య ఉన్నా వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకత పాటించాలని, ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతుల సంక్షేమే ప్రభుత్వ లక్ష్యమని, వారికి అండగా నిలుస్తామని తెలిపారు.

## అత్యవసర వైద్య సేవలకు ఆటంకం లేకుండా చూడాలి.

గోవిందరావుపేటలో బంద్ పై అధికారులకు ముందస్తు సమాచారం.



**గోవిందరావుపేట ప్రభాతవార్త** మండల మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. 20 మే 2026న దేశవ్యాప్తంగా జరగనున్న బంద్ గురించి అధికారులకు ముందస్తుగా తెలియజేసేందుకు ఈ మెమోరాండం సమర్పించారు. దేశంలో నెలకొన్న పలు అంశాలపై నిరసనగా వివిధ సంఘాలు సంయుక్తంగా ఈ బంద్‌కు పిలుపునిచ్చాయి. బంద్ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని అసోసియేషన్ సభ్యులు కోరారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య సేవలకు ఆటంకం కలగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. అత్యవసర వైద్య సేవలు యథావిధిగా కొనసాగేలా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. బంద్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రజల భద్రతే ప్రథమ ప్రాధాన్యత అని అధికారులు స్పష్టం చేశారు. మెడికల్ అసోసియేషన్ సభ్యులు బంద్ ఉద్దేశం, కారణాలను వినతిపత్రంలో వివరించారు. శాంతియుతంగా బంద్ నిర్వ హించేందుకు సహకరించాలని అధికారులను కోరారు. తహసీల్దార్ వినతి పత్రాన్ని స్వీకరించి ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అసోసియేషన్ సభ్యులు, వైద్యులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికుల జీతాలు ఆలస్యంపై మంత్రి సీతక్క ఫైర్

జీతాలు ఆలస్యం చేయడం సరికాదు..

పారిశుధ్య కార్మికుల కష్టాన్ని గుర్తించండి..

సకాలంలో జీతాలు చెల్లించండి..

పారిశుధ్య కార్మికుల జీతాల అంశంపై ప్రభుత్వం అలర్ట్..

ఆలస్యంపై విచారణ జరిపి చర్యలు తీసుకోండి..

కార్మికుల సంక్షేమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత..

పారిశుధ్య కార్మికుల జీతాలు ఆలస్యంపై మంత్రి సీతక్క ఆగ్రహం.

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** మండలంలో ఉన్న 18 గ్రామపంచాయతీల పారిశుధ్య కార్మికుల జీతాలు ఆలస్యం కావడంపై రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల కష్టాన్ని గుర్తించకుండా జీతాలు ఆలస్యం చేయడం సరికాదని సీతక్క అన్నారు. పారిశుధ్య కార్మికులు రోజూ కష్టపడి ఊరిని పరిశుభ్రంగా ఉంచుతున్నారని గుర్తు చేశారు. వారి జీవనోపాధికి ఆధారమైన జీతాలను సకాలంలో చెల్లించాలని అధికారులను ఆదేశించారు. జీతాల ఆలస్యంపై వెంటనే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్మికుల సంక్షేమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. ప్రతి నెలా నిర్ణీత తేదీలోపు జీతాలు చెల్లించేలా వ్యవస్థను పటిష్టం చేయాలని ఆదేశించారు. ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని హెచ్చరించారు. మంత్రి వ్యాఖ్యలతో పారిశుధ్య కార్మికుల్లో హర్షం వ్యక్తమైంది. తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినందుకు వార్త, పత్రికకు కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు.



# పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి

**సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వంయం.సి.పి.ఐ(యు) పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున డిమాండ్**



**మే 15, ప్రభాతవార్త, హనుమకొండ టౌన్**

:నిన్న అర్ధరాత్రి నుంచి దేశవ్యాప్తంగా పెట్రోల్ కు లీటరుకు 3 రూపాయలు పెంచడం అనేది సిగ్గుచేటు అని ఎం సి పి ఐ ( యు ) పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున అన్నారు. ఎలక్షన్ల ముందు కల్లబొల్లి మాటలు చెబుతూ పెట్రోల్ డీజిల్ ధరలు పెంచమని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం దినదినానికి పెట్రోల్ డీజిల్ రేట్లు పెంచడం అనేది సమంజసం కాదని దీనివల్ల ఇటు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్ ప్రయాణం తో రెక్కడితే గాని డొక్కాడని ఆటో డ్రైవర్ల బతుకులు రోడ్డు మీద పడుతుంటే ఇంకో పక్క కేంద్ర ప్రభుత్వం లీటర్ డీజిల్ కు 3 రూపాయలు ధర పెంచడం వల్ల ఆటో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ చావాలో బతకాలో తెలియలేని పరిస్థితి ఉందని మూలిగే నక్క పైన తాటిపండు పడ్డట్టు ఉందని అన్నారు. ఈ దేశంలో పేద ప్రజలు బతికే పరిస్థితులు లేకుండా నరేంద్ర మోడీ తన ఇష్టం వచ్చినట్లు అత్యవసర వస్తువుల రేట్లు పెంచుకుంటూ పోతున్నాడు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి పెంచిన డీజిల్ పెట్రోల్ ధరలను వెంటనే తగ్గించాలని ఎం సి పి ఐ ( యు ) పార్టీ డిమాండ్ చేస్తుంది, లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరిస్తున్నాం అని అన్నారు.

## భద్రఖాళీ అమ్మవారి రథం నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే నాయిని

**కుటుంబ సమేతంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే దంపతులు**

**మే 15, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి శుక్రవారం ఉదయం కుటుంబ సమేతంగా శ్రీ భద్రఖాళీ అమ్మవారిని దర్శించుకున్నారు. భద్రఖాళీ ఆలయ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా అమ్మవారి మాడవీధుల ద్వారా జరిగే విశేష సేవల కోసం నూతనంగా నిర్మిస్తున్న రథం పనులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులను ప్రారంభించారు. అంతకుముందు ఆలయానికి



చేరుకున్న ఎమ్మెల్యే దంపతులకు ఆలయ అర్చకులు, అధికారులు, పాలక మండలి సభ్యులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలక మండలి సభ్యులు, ఆలయ అధికారులు, అర్చకులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు భక్తులు పాల్గొన్నారు

# సాగులో ఉన్న భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలి

**జల్గూరి రమేష్**

**నడికుడ మే 15(ప్రభత వార్త) :**



గత ప్రభుత్వ హయాంలో సాదా బైనామా క్రింద భూమి పట్టాల కోసం ధరఖాస్తు చేసుకున్న రైతులకు ప్రస్తుత ప్రభుత్వం నిర్వహిస్తున్న భూ భారతి ద్వారా వెంటనే పట్టాలు ఇవ్వాలని తెలంగాణ రక్షణ సేన ఉమ్మడి వరంగల్ జిల్లా కార్మిక సీనియర్ నాయకులు జల్గూరి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన తన నివాసం కౌకొండలో వార్త విలేకరితో మాట్లాడుతూ.. అనాదిగా సాగులో ఉన్న భూములకు కూడ ఇప్పటికి పట్టా హక్కులు లేకపోడం బాధాకరమైన విషయమని అన్నారు. గత ప్రభుత్వం సాదా బైనామా ధరఖాస్తులను నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడ ఆశలు చూపిస్తూ కాలయాపన చేస్తుందని విమర్శించారు. నడికుడ మండలంలోని వివిధ గ్రామాలలో వందల ఎకరాలు సాగులో ఉన్నప్పటికీ రైతులకు హక్కులు లేవని గుర్తుచేశారు. వెంటనే సాగు చేసుకుంటున్న రైతులకు భూభారతి ద్వారా హక్కులు కల్పించి, పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని రమేష్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు వరి దాన్యాన్ని కల్లాలో పోసి కొనుగోలు కోసం పడిగాపులు పడుతున్నారని, అదునుగా బావించిన మిల్లర్లు తాలు తరుగు పేరుతో రైతులను దోపిడీ చేస్తున్నారని అన్నారు. వెంటనే దోపిడీని అరికట్టి కొనుగోలు వేగవంతం చేసి మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేయాలని రమేష్ కోరారు

# అన్నదాతలకు తప్పని అవస్థలు

**ధాన్యం కొనుగోలుకు ఎదురుచూపులు**

**పేరుకుపోయిన ధాన్యం రాశులు**

**ఆందోళనలో రైతులు**

**( పరకాల ప్రభాత వార్త )**

నేల తల్లిని నమ్ముకొని ఆరుగాలం శ్రమించి, చెమటోడ్చి పండించిన పంట చేతికొచ్చిన వేళ.. ఆ సంతోషం రైతు దరికి చేరడం లేదు. పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద పరిస్థితి చూస్తుంటే, అన్నదాతల కష్టం అగమ్యగోచరంగా మారింది. నియోజకవర్గంలోని పరకాల, నడికూడ, ఆత్మకూర్, మండలాల పరిధిలో ఉన్న కేంద్రాల్లోనూ దాదాపు ఇదే దుస్థితి నెలకొంది. పట్టించుకోని అధికారులు... ప్రభుత్వ నిబంధనలు కాగితాల మీద పటిష్టంగా కనిపిస్తున్నా, క్షేత్ర స్థాయిలో మాత్రం అమలుకు నోచుకోవడం లేదు. రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో చాలా వరకు అలాగే ఉన్నాయి. ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ అన్నదాతలు నరకయాతన అనుభవిస్తున్నారు. ఎండలు మండుతున్నా కేంద్రాల వద్ద కనీసం తలదాచుకోవడానికి నీడ లేదు. తాగడానికి గుక్కెడు నీరు దొరకని పరిస్థితి నెలకొంది.

### గన్ని బ్యాగుల కొరత.

..గన్ని బ్యాగుల (సంచుల) కొరత రైతులకు శాపంగా మారింది. దీనికి తోడు తూకం వేయడంలో జరుగుతున్న జాప్యం వల్ల, పొలాల్లో ఉండాల్సిన రైతన్నలు రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల వద్దే పడిగాపులు కాస్తున్నారు. ధాన్యంలోని తేమను కొలిచే యంత్రాలు సక్రమంగా లేకపోవడం, విద్యుత్ దీపాలు ఏర్పాటు వంటి చిన్న చిన్న అవసరాలను కూడా పట్టించుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నది.కొనుగోలు కేంద్రాల్లో తూకం ప్రక్రియను వేగవంతం చేసి, ధాన్యం సేకరణ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రైతులు కోరుతున్నారు. కొనుగోలులో జాప్యాన్ని ఆసరా చేసుకొని దళారులు తక్కువ ధరకే ధాన్యాన్ని ప్రమాదం ఉంది.

### వానొస్తే ఖతమే..

.రోజుల తరబడి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేచిచూస్తున్న రైతులు.. ఏ సమయాన వర్షం పడుతుందోనని భయంతో బిక్కుబిక్కుమంటున్నారు. సాయంత్రం అయితే మారుతున్న వాతావరణ పరిస్థితులకు భయాందోళన చెందుతున్నారు. వర్షం వస్తే మా కష్టం నీళ్లపాలవుతుందనే భయంలో ఉన్నామని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు త్వరితగతిన కొనుగోళ్లు చేపట్టి ధాన్యాన్ని తరలించాలని అన్నదాతలు వేడుకుంటున్నారు.






## పీఎం శ్రీ వేసవి శిక్షణ శిబిరం తనిఖీ



**ధర్మసాగర్, మే 15 (ప్రభాతవార్త):**

ధర్మసాగర్ పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాన్ని జిల్లా సమాజ చైతన్య సమన్వయకర్త సుమాదేవి శుక్రవారం తనిఖీ చేశారు.శిబిరం అమలు తీరు,విద్యార్థుల హాజరు,సౌకర్యాలను ప్రధానోపాధ్యాయులు వెంగళ మురళిని అడిగి తెలుసుకొని పరిశీలించారు. యోగా,కంప్యూటర్ శిక్షణ,కుట్టుపని,రైటింగ్ స్కిల్స్,గేమ్స్,డ్రాయింగ్ వంటి కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మొబైల్ ఫోన్ కు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో యోగా ఇన్‌స్ట్రక్టర్ పొలుమారి ప్రఫుల్ల కుమార్,కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్ శ్రావణి,తెలుగు గ్రామర్ బోధకురాలు గంగారపు అనిల,కుట్టుపని శిక్షకురాలు రమాదేవి,అటెండర్ ధనుంజయ్,స్వీపర్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గృహ నిర్మాణ శాఖ సమీక్షా సమావేశం పాల్గొన్న హనుమకొండ డీసీసీ అధ్యక్షులు

**మే 15, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్:**



హైదరాబాద్‌లోని తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ( టి జి హెచ్ సి ఎల్ ) ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం మరియు గృహ నిర్మాణ ప్రగతిపై జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కీలక సమావేశంలో మంత్రులు ధనసరి సీతక్క, కొండా సురేఖ, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొని కీలక విషయాలను లేవనెత్తారు.గత 15 సంవత్సరాలకు పైగా నిరంతరం ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ క్షేత్రస్థాయిలో బలమైన పరిచయాలు, ప్రజాదరణ కలిగి కలిగి ఉండటం, ప్రజా సమస్యలపై తనకున్న అవగాహనను వివరించారు. నిరంతరం పార్టీ కోసం, ప్రజల కోసం శ్రమిస్తున్న క్షేత్రస్థాయి కార్యకర్తలు మరియు నిరుపేదల అవసరాలను గుర్తించి, తనకు కూడా ప్రత్యేక కోటా ద్వారా కొన్ని ఇండ్లను కేటాయించాలని, తద్వారా నిజమైన లబ్ధిదారులకు మరింత వేగంగా న్యాయం చేసే అవకాశం ఉంటుందని మంత్రి కి విజ్ఞప్తి చేశారు.

# పుస్తక పట్టణం ద్వారానే నిరంతర విజ్ఞానం సాధ్యం

## వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వై.వి గణేష్

**వరంగల్ మే 15 ప్రభాతవార్త**



పుస్తక పట్టణం ద్వారానే నిరంతర విజ్ఞానం సాధ్యం అవుతుందని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వై.వి గణేష్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికల 99 రోజుల కార్యచరణ ప్రణాళిక విద్యా వారోత్సవాలలో బాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో గ్రంథాలయ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ వై. వి గణేష్ పాల్గొని విద్యార్థుల మద్దేశించి మాట్లాడారు. గ్రంథాలయ సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తమ తమ ప్రాంతాల్లోని గ్రంథాలయాలను నిరంతరం సందర్శిస్తూ పుస్తకాలు చదిని విజ్ఞాన పరిజ్ఞానాన్ని పెంపుదించుకోవాలని సూచించారు. ఆధునిక యుగంలో ప్రతి ఒక్కరూ మొబైల్ ఫోన్లకు అలవాటు పడి గ్రంథాలయాలు నిరక్ష్యల్ల చేస్తున్నారు. మన దేశ జాతీయ నాయకులు గాంధీ, అంబేద్కర్, స్వామివివేకానంద వంటి వారు కూడా గ్రంథాలయాల నుండే పుస్తకాలు చదివి మహానుభావులుగా ఎదిగారని అన్నారు. అలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని జీవితంలో మనం కూడా ఆదర్శవంతంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రంగయ్యనాయుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గ్రంథాలయాన్ని సందర్శించడానికి వెచ్చించి తద్వారా అన్ని రకాలైన పోటీ పరీక్షలకు సన్నద్ధమై ఉద్యోగ అవకాశాలను పెంపొందించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎం.ఈ.వో ఎస్.వెంకటేశ్వరావు, మట్టెవాడ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు, కె.అరుణ, సిబ్బంది ఎం.చిన్నబాబు, లిలిత, రజిత విద్యార్థులు పాల్గొన్నారు.




## మెరిట్ విద్యార్థులకు పర్వతగిరి మండల ఆర్యవైశ్య సంఘం ఆర్థిక సహాయం అందజేత

**పర్వతగిరి ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని మండల ఆర్యవైశ్య సంఘం కన్యకా పరమేశ్వరి పరపతి సంఘం ఆధ్వర్యంలో ఇంటర్ మరియు ఎస్ఎస్సిలో మెరిట్ వచ్చిన ఆర్యవైశ్య కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు దారం పూర్ణ చందర్ మాట్లాడుతూ పర్వతగిరి మండలంలోని ధర్మిని శ్రీనివాస్ దర్మిని కరుణల కుమార్తె రిత్విక కు 7400 రూపాయలు అందజేశారు. అదేవిధంగా ఎస్ఎస్సి లో మెరిట్ కనపరిచిన దారం ప్రణవ్ కుమార్ 4116 నగదు అందించినట్లు తెలిపారు. పరపతి సంఘం మండల అధ్యక్షుడు పుల్లూరి బిక్షపతి సెక్రెటరీ చందా శ్రీనివాసులు ఆ విద్యార్థులకు షీల్డ్ ను బహుకరించి సన్మానం చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ రిటైర్డ్ విద్యావేత్త జి.స్వయం ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం సంఘానికి గర్వకారణం అని కొనియాడారు. కల్లెడ గ్రామానికి చెందిన చిదురాల కోటిలింగం కుమారుడు చిదురాల శ్రీనివాస్ 5116 లను ప్రత్యేకంగా విద్యార్థి రిత్వికకు అందజేశారు. అదేవిధంగా ఆర్యవైశ్య సంఘ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని విజయవంతం చేసే ముఖ్యులు పర్వతగిరి గ్రామ అధ్యక్షుడు దారం రామచందర్ కు దుబ్బరాజుకు ప్రత్యేకంగా శాలువాతో సన్మానించారు. పర్వతగిరి మండలం ఆర్యవైశ్య సంఘం సభ్యులు ప్రతినిధులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పఠనాశక్తి పెంపొందించడంలో గ్రంథాలయాల ప్రాధాన్యత అమోఘం

**ఎడ్యుకేషన్ కేయూ, మే 15 ప్రభాతవార్త :**




జ్ఞానసాధనకు, పఠనాసక్తి పెంపొందించడంలో గ్రంథాలయాల ప్రాధాన్యత అమోఘం" అని కాకతీయ విశ్వవిద్యాలయ వైస్‌చాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ˜ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా నిర్వహిస్తున్న విద్యావారోత్సవాల సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయ కేంద్ర గ్రంథాలయంలో విద్యార్థులకోసం ఏర్పాటుచేసిన పుస్తక ప్రదర్శనను శుక్రవారం ఆయన ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు, పరిశోధకులు పాఠకులను ఉద్దేశించి మాట్లాడుతూ మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా గ్రంథాలయ వనరుల వినియోగం, సమాచార అన్వేషణపై విద్యార్థులకు అవగాహన కల్పించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. యూనివర్సిటీ లైబ్రరీ మెంబర్ ఇన్‌చార్జ్ డాక్టర్ బి.రాధికారాణి మాట్లాడుతూ గ్రంథాలయ కార్యక్రమాలు, అందుబాటులో ఉన్నవనరులు, ఓపెన్ యాక్సెస్ రిసోర్సెస్, ఓపెన్ ఎడ్యుకేషనల్ రిసోర్సెస్‌పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. పుస్తకప్రదర్శనలో నూతనంగా వచ్చిన పుస్తకాలు, పరిశోధనా నివేదికలు, జర్నల్స్‌ను ప్రదర్శించినట్లు వివరించారు. అనంతరం కేయూ వైస్‌ఛాన్సలర్ గ్రంథాలయాన్ని తిరిగి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య రాజేందర్‌కట్ల, కంప్యూటర్‌సైన్స్ విభాగాధిపతి డాక్టర్ రమ, లైబ్రరీ అసిస్టెంట్ తేజావత్ జావేర్, విద్యార్థులు, అధ్యాపకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## మొల్ల విగ్రహాన్ని ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్

**నర్సంపేట, మే 15, ప్రభాతవార్త**



తొలి తెలుగు కవయిత్రి కుమ్మరి ఆతుకూరి మొల్లమాంబ విగ్రహాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మిరామానంద్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో సరళమైన శైలిలో మొల్ల రామాయణం రచించి, తెలుగు జాతి కీర్తిని దశదిశలా చాటిన కుమ్మరి శాలివాహన కులరత్నం ఆతుకూరి మొల్లమాంబ అని కొనియాడారు. నేటి సమాజంలో మహిళలు, యువత, విద్యార్థులు మొల్లమాంబ జీవితాన్ని, ఆమె పట్టుదలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి కుల సంఘ ప్రతినిధులు, కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీకేజీపై సమగ్ర విచారణ జరపాలి

**ఎడ్యుకేషన్ కేయూ, మే 15 ప్రభాతవార్త :**



దేశవ్యాప్తంగా నీట్ యూజీ 2026 ప్రవేశపరీక్షను పకడ్బందీగా నిర్వహించడంలో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, నీట్‌పేపర్ లీకేజీ ఘటనకు నైతికబాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, వరంగల్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు బోయినపల్లి అజయ్ డిమాండ్‌చేశారు. శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ గెస్ట్‌హౌస్‌లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బి.నరసింహారావు, బోయినపల్లి అజయ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ యూజీ 2026 పరీక్ష పేపర్‌లీకేజీ ఆరోపణలు బయటపడటం తీవ్ర ఆందోళనకరమని, లక్షలాదిమంది విద్యార్థులు సంవత్సరాలపాటు కష్టపడి చదివి పరీక్షరాస్తుంటే, కొందరి అక్రమాలవల్ల వారిభవిష్యత్తు అనిశ్చితిలో పడుతున్నదని ఆందోళన వ్యక్తంచేశారు. కేంద్రప్రభుత్వం సంబంధిత పరీక్షాసంస్థలు ఈ ఘటనపై పూర్తిస్థాయి పారదర్శక విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర గర్ల్స్ కో-కన్వీనర్ పి.అనుష, యూనివర్సిటీ నాయకులు సంధ్య, హర్షిత్, రాజేష్, కుమార్, వినయ్, సందీప్, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

## బండి సాయి భగీరథను వెంటనే అరెస్టు చేయాలి

**నర్సంపేట, మే 15, ప్రభాతవార్త**



మైనర్ బాలికపై అత్యాచారం జరిపిన బండి సాయి భగీరథను వెంటనే అరెస్టు చేయాలని టిజెఎస్ అంబటి శ్రీనివాస్ అన్నారు. దేశభక్తి దైవభక్తి స్త్రీల మీద మాకు ఎక్కడలేని గౌరవం ఉన్నట్లు బహిరంగ సభల్లో ప్రెస్ మీట్‌లలో గొప్పగా చెప్పుకునే బిజెపి జాతీయ రాష్ట్ర నాయకులకు బండి సాయి భగీరత్ దుర్మార్గం కనిపించడం లేదా అని అన్నారు. తండ్రి అధికార బలాన్ని అడ్డుపెట్టుకొని విచ్చల విడితత్వంతో పరాయి ఆడపిల్లలను ముఖ్యంగా మైనార్టీ తీరని ఆడపిల్లలను నిత్యం వేధిస్తూ వెంటపడే క్రూర మనస్తత్వం కలిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కుమారుడైన బండి సాయి భగీరథును తక్షణమే అరెస్టు చేయాలని మహిళలపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఏమాత్రం గౌరవం ఉన్న తక్షణమే బండి సంజయ్ కుమార్‌ను మంత్రివర్గం నుంచి భర్తరఫ్ చేయాలని అతని చేతిలో అధికారం ఉన్నంతసేపు మైనర్ బాలికను న్యాయం జరగదు మైనర్ బాలికను ఎప్పుడు మేజర్ అని కేసును తప్పు తోవ పట్టించడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ ప్రెస్ మీట్‌లో వరంగల్ జిల్లా అధ్యక్షులు షేక్ జావిద్, రాష్ట్ర నాయకులు గుంటి రామచందర్, బోనగాని రవీందర్, మహమ్మద్ సందాని తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య బి.సురేష్‌లాల్‌కు అంతర్జాతీయ గౌరవ డాక్టరేట్

**ఎడ్యుకేషన్ కేయూ, మే 15 ప్రభాతవార్త :**

కాకతీయ విశ్వవిద్యాలయ అర్థశాస్త్ర అధ్యాపకులు ఆచార్య బి.సురేష్‌లాల్ విద్యా, సాహిత్యరంగాల్లో చేసిన విశిష్టసేవలను గుర్తిస్తూ 2026 సంవత్సరానికి గాను ప్రతిష్ఠాత్మకమైన ˜డాక్టర్ ఆఫ్ హానోరిస్ కాజా" గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు. మెక్సికోకు చెందిన ప్రపంచసాహిత్య, చరిత్ర, కళాసాంస్కృతిక అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ జేవియర్ రామిరోజ్ ఎస్. నుంచి అందినట్టు ఆచార్య బి.సురేష్‌లాల్‌కు తెలిపారు. విద్యారంగంలో విశిష్టకృషి, పరిశోధనలతో పాటు సాహిత్యరంగంలో చేసిన సేవలకు గుర్తింపుగా ఈ అంతర్జాతీయ పురస్కారం లభించడం విశేషం. ఆచార్య బి.సురేష్‌లాల్‌కు లభించిన ఈ అరుదైన అంతర్జాతీయ గౌరవంపట్ల కాకతీయ విశ్వవిద్యాలయ వైస్‌చాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, అధ్యాపకులు, పరిశోధకులు విద్యార్థులు హర్షంవ్యక్తం చేస్తూ ఆయనకు శాలువా, జ్ఞాపికతో అభినందనలు తెలిపారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య సురేష్‌లాల్‌ను అభినందించారు.



# కలెక్టర్ తీరుపై ఇన్‌చార్జి మినిస్టర్‌కు ఫిర్యాదు

**- పొంగులేటిని కలిసిన కలెక్టర్ బాధితుల రక్షణ కమిటీ**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జనగామ జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ వ్యవహారశైలిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కలెక్టర్ బాధితుల రక్షణకమిటీ ప్రతినిధి బృందం జిల్లా ఇన్‌చార్జిమంత్రి, రెవెన్యూ హౌసింగ్‌శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ని హైదరాబాద్‌లో కలిసి మెమోరాండం సమర్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యుడు వేంనరేందర్‌రెడ్డి ని కూడా వారు కలిసినట్లు తెలియచేశారు. హైదరాబాద్‌లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్లపై నిర్వహించిన ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశం సందర్భంగా ఈ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ కన్వీనర్ ఎండి.సాధిక్‌అలీ మాట్లాడుతూ మూడునెలల క్రితం జనగామ జిల్లాకు వచ్చిన కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ విధానాలవల్ల ప్రజలు, ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు, న్యాయవాదులు, ఉద్యోగులు, కార్మికులు, వ్యాపారులు, రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. సమీకృత కలెక్టరేట్‌లో అధిక ఆంక్షలు విధించి ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన పరిపాలనను నిర్బంధ వాతావరణంగా మార్చారని విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అవసరమైన ఇసుక, మట్టికొరత తీవ్రంగా ఏర్పడిందని, మట్టి సరఫరాచేసే వాహనాలపై భారీ జరిమానాలు విధించడం వల్ల జేసీబీ, లారీ, ట్రాక్టర్ యజమానులు భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. దీని ప్రభావంతో భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి దెబ్బతిందన్నారు. అలాగే ప్రజాప్రతినిధులు, విలేకరులు, న్యాయవాదులు, ప్రజాసంఘాల నాయకులు కలెక్టర్‌ను కలవాలంటే ముమ్మర తనిఖీలు ఎదుర్కోవాల్సి వస్తోందని, కలెక్టరేట్‌ను రాజ్‌భవన్ తరహాలో మార్చారని ఆరోపించారు. ప్రజలకు చేరువ కావాల్సిన కలెక్టర్‌నే ఇప్పుడు సమస్యగా మారారని వ్యాఖ్యానించారు. కలెక్టర్ వైఖరిలో మార్పు తీసుకురావాలని, అవసరమైతే బదిలీ చేయాలని కమిటీ ప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరారు. కాగా, ఈ విషయంపై స్పందించిన రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి తమ దృష్టికి ఇప్పటికే ఈ అంశం వచ్చినట్లు తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీఇచ్చినట్లు కమిటీ సభ్యులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కమిటీ కో-కన్వీనర్లు కన్నారపు పరుశరాములు, రాగళ్ల శ్రీహరి, బానోతు ధర్మభిక్షంనాయక్, బూడిది గోపి, పాలమాకుల జితేందర్ తదితరులు పాల్గొన్నారు.



## పీహెచ్‌సీలో ఫలితంలేని వైద్యం..!

**- సమయపాలన పాటించని సిబ్బంది**

**- వైద్యులు లేక రోగుల ఇబ్బందులు**

**- చిల్పూర్‌లో కోతి దాడికి గురై మల్కాపూర్ పీహెచ్‌సీలో సొమ్మసిల్లిన భక్తుడు**

*చిల్పూర్, మే 15 ప్రభాతవార్త :*

చిల్పూర్ మండలపరిధిలోని మల్కాపూర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో కనీస వైద్యంఅందక రోగులు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. స్థానిక సిబ్బందిలో సమయపాలన కరువవడంతో, అత్యవసర సమయాల్లో వైద్యంఅందక రోగులు నరకయాతన అనుభవిస్తున్నారు.

వివరాల్లోకి వెళ్తే చిల్పూర్ మండలకేంద్రంలో అత్యంత ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రమైన శ్రీబుగులు వెంకటేశ్వరస్వామి వారిదర్శనం కోసం ఓ భక్తుడు వచ్చాడు. అయితే, ఆలయ పరిసరాల్లో ఓ కోతి సదరు భక్తుడిపై దాడిచేసి, తీవ్రంగా గాయపరిచింది. కోతికాటుకు గురైన బాధితుడు తీవ్రనొప్పితో ఇంజక్షన్ చేయించుకోవడంకోసం సమీపంలోని మల్కాపూర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి పరుగులు తీశాడు. తీరా అక్కడికి చేరుకునే సరికి ఆసుపత్రి తలుపులు తెరిచే ఉన్నప్పటికీ లోపలకనీసం ఒక్కరంటే ఒక్కవైద్యుడు గానీ, సిబ్బందిగానీ అందుబాటులో లేకపోవడం గమనార్హం. అత్యవసర సమయంలో ఆసుపత్రికి వస్తే కనీస ప్రాథమిక చికిత్స అందించే నాథుడే కరువయ్యాడు. నొప్పితో విలవిలలాడుతూ, సరైన సమయానికి వైద్యం అందకపోవడంతో ఆ భక్తుడు ఆసుపత్రి ప్రాంగణంలోనే తీవ్ర ఇబ్బందికి గురై చివరికి అక్కడే సొమ్మసిల్లి పడిపోయాడు. ప్రభుత్వ ఆసుపత్రులలో సిబ్బంది బాధ్యతారాహిత్యం, సమయపాలన లేకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. అత్యంత ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఉన్న మండలంలో ఇలాంటి అపసవ్య పరిస్థితులు ఉండటంపై భక్తులు, ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, మల్కాపూర్ పి.హెచ్.సీలో వైద్యులు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు





తీసుకోవాలని, బాధ్యులపై కఠినచర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఉపాధి పనులకు రావాలి

**- ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి**

**- ఎంపీడీఓ కావ్య శ్రీనివాస్**

*నర్మెట, మే 15 ప్రభాతవార్త :*

కూలీలు ఉపాధిహామీ పనులకు రావాలని ఎంపీడీవో కావ్య శ్రీనివాస్ కోరారు. నర్మెట మండలకేంద్రంలోని యాదవకాలనీ, ఎస్సీకాలనీలలో అధికారులతో కలిసి శుక్రవారం ఆమె కూలీలకు అవగాహన సమావేశాలు ఏర్పాటుచేసి పనులకు తప్పకుండా హాజరు కావాలన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని గ్రామాలను అభివృద్ధి చేయాలని సూచించారు. సకాలంలో డబ్బులు రావడంలేదని చేసిన పనులకు డబ్బులు గిట్టుబాటు కావడంలేదని ఈ సందర్భంగా కూలీలు అసంతృప్తిని వ్యక్తంచేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గోపగోని శ్రీధర్‌గౌడ్, ఎంపీఓ ఆకులవెంకట మల్లికార్జున్, ఏపీఓ బిల్యాకిరి రమాదేవి, పంచాయతీ కార్యదర్శి ఎండి.నజీరుద్దీన్, ఉపసర్పంచ్ కొ లెపాక స్వామి, కారోబార్ చిర్ర వెంకటరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ భూక్య రమేష్, చేర్యాల మార్కెట్ డైరెక్టర్ ఎస్‌ఆర్ల అంజయ్య, వార్డు సభ్యులు పాతూరు ప్రశాంత్, కొలెపాక యాదగిరి, నాయకులు బుసఅంజయ్య, మేకల పెద్దాపురం, కన్నబోయిన శ్రీనివాస్, ముక్కెర మహేందర్, కూలీలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూమిని కాపాడుకుందాం

*కొడకండ్ల, మే 15 ప్రభాతవార్త :*

కొడకండ్ల మండలకేంద్రంలోని ప్రభుత్వభూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడుకుందామని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్‌గౌడ్ అన్నారు. గ్రామపంచాయతీలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లోని బతుకమ్మకుంట వద్ద ఉన్న ప్రభుత్వభూమిని, మాలకుంటను, అంగడి స్థలాన్ని సర్వేచేయించి రాతి స్తంభాలను నాటి అన్యాక్రాంతం కాకుండా భవిష్యత్ అవసరాలకు ఆ భూమిని కాపాడుకోవాలన్నారు. బతుకమ్మకుంటను మినీక్రీడ ప్రాంగణంగా తీర్చిదిద్దడంకోసం సర్వేచేయాల్సిన అవసరం ఉందని దీనిపై తహసిల్దార్‌కు వినతిపత్రం ఇవ్వాలని తీర్మానం చేశారు. 20లక్షల నిధులను ఇటీవల ఎమ్మెల్యే యశ్వస్విని రెడ్డి మంజూరు చేసినట్లు ఆమె తెలిపారు. దశలవారీగా పనులు చేస్తున్నట్లు వివరించారు. గ్రామాల్లోని మోదుగులచెరువు, ఇతర కుంటలలో ఉపాధిహామీపని ద్వారా కట్టలపై చెట్లను తొలగించాలని, పెండింగ్ బిల్లుల చెల్లింపు గురించి చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఆంజనేయులు, వార్డుసభ్యులు ఏదులనవీన్, ఐలా స్వప్న వెంకన్న, అందె అరుణ్‌కుమార్, కోట రాజు, తాళ్ళపెల్లి యాకయ్య, సరోజన, శివరాత్రి వెంకన్న, అందె సైదయ్య తదితరులు పాల్గొన్నారు.



# జనగామ వార్త

## కొనసాగుతున్న ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు

**- డీఐఈఓ కె.జితేందర్‌రెడ్డి**

*జనగామ టౌన్, మే 15 ప్రభాతవార్త :*

జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు మూడవ రోజైన శుక్రవారం ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయని డీఐఈవో కె.జితేందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు 1425మంది విద్యార్థులకు గాను 45మంది పరీక్షకు గైర్హాజరు కాగా 1380మంది విద్యార్థులు (96.84శాతం) హాజరయ్యారని తెలిపారు. ఒకేషనల్ 199మందికి గాను 16మంది విద్యార్థులు గైర్హాజరు కాగా, 183మంది విద్యార్థులు (91.95శాతం) హాజరయ్యారని తెలిపారు. అలాగే మధ్యాహ్నం నిర్వహించిన ద్వితీయ సంవత్సరానికి జరిగిన పరీక్షలకు గాను జనరల్ పరీక్షలకు 355మంది విద్యార్థులకు ఆరుగురు విద్యార్థులు గైర్హాజరు కాగా, 349మంది విద్యార్థులు పరీక్షలకు(98.30శాతం) హాజరయ్యారని, అలాగే ఒకేషనల్ పరీక్షలకు 139మంది విద్యార్థులకు గాను ఐదుగురు విద్యార్థులు గైర్హాజరు కాగా, 134మంది విద్యార్థులు (96.40శాతం) హాజరయ్యారని తెలిపారు. జిల్లాలోని పలు పరీక్షా కేంద్రాలను డీఐఈవో కె.జితేందర్‌రెడ్డి, డెక్ సభ్యులు సునంద, కృష్ణయ్య, ఫ్లయింగ్‌స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు సందర్శించి పరిశీలించినట్లు తెలిపారు. శుక్రవారం మూడవరోజు జరిగిన పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని డీఐఈవో తెలియచేశారు.

## జనగామలో ఎఫ్.ఎస్.ఎస్.ఏ.ఐ లైసెన్స్ రిజిస్ట్రేషన్ మేళా

*జనగామ, మే 15 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాలోని ఆహారవ్యాపార నిర్వాహకుల (ఫుడ్ బిజినెస్ ఆపరేటర్ల) కోసం ఎఫ్.ఎస్.ఎస్.ఏ.ఐ (ఎఫ్ఎస్ఎస్ఎఐ) లైసెన్స్, రిజిస్ట్రేషన్ మేళాను ఈనెల16న నిర్వహించనున్నట్లు ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ సి.హెచ్.వినీల్‌కుమార్ శుక్రవారం ఒకప్రకటనలో తెలిపారు. ఈమేళా జనగామ కలెక్టర్ కార్యాలయంలోని రూమ్ నెం.బి2లో ఈనెల 16ఉదయం 11గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆహార పరిరక్షణ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని ఆహారవ్యాపార నిర్వాహకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కొత్త ఎఫ్.ఎస్.ఎస్.ఏ.ఐ లైసెన్సులు, రిజిస్ట్రేషన్లు పొందడంతో పాటు, ఇప్పటికే ఉన్న లైసెన్సులను రెన్యువల్ చేసుకోవాలని అధికారులు సూచించారు. ఇతర వివరాలకోసం ఆహార భద్రత అధికారి -7306335795, గెజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ - 9985820544 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు.

## రోడ్డు పనులు ప్రారంభం

*- ఉపాధిహామీ సద్వినియోగం చేసుకోవాలి*

*నర్మెట, మే 15 ప్రభాతవార్త :*

ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకొని అదనపు ఆదాయాన్ని పొందాలని ఆగాపేట సర్పంచ్ డాక్టర్ పగిడిపాటి రాజు అన్నారు. వ్యవసాయ బావులవద్దకు వెళ్లేందుకు మట్టిరోడ్డు పనులను శుక్రవారం ప్రారంభించిన ఆయన మాట్లాడారు. ఉపాధిహామీతో రైతులకు లబ్ధి చేకూరుతుందని, చెరువుకుంటలోని మట్టిని సాగుభూములకు తోలుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కూలీలకు ప్రథమ చికిత్స కిట్లను, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ అనిల్ కుమార్, శ్రీకాంత్, టిపి కృష్ణ, వార్డు సభ్యులు, కూలీలు పాల్గొన్నారు.



# చదువుతో చైతన్యం గ్రంథాలయంతో అభివృద్ధి

### -ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్

**నర్సంపేట,మే 15,ప్రభాతవార్త**

చదువుతో చైతన్యం గ్రంథాలయంతో అభివృద్ధి అని ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అన్నారు. శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఐదవ రోజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేటలో మన గ్రంథాలయం - జ్ఞానోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అధ్యక్షతన గ్రంథ పాలకుడు ఆర్. గణేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ మెడికల్ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్, సుశ్రుత ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ ఎం. రవీందర్



చౌకిదార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల కాంపిటీటివ్ ఎగ్జామ్స్ సెల్ కు యాభై వేల విలువైన పుస్తకాలు, రీడింగ్ చైర్స్ అందజేసి విద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధికి తన వంతు సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రంథాలయంలో ప్రత్యేక పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయగా విద్యార్థులు ఆసక్తిగా వీక్షించారు. విద్యార్థిని హర్షిని రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించి అభినందించారు. అలాగే గ్రంథాలయాన్ని సమర్థవంతంగా వినియోగించుకుంటూ బెస్ట్ రీడర్ గా నిలిచిన బెత్తం అఖిలను సన్మానించారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ గ్రంథాలయం అనేది విద్యార్థుల జ్ఞానానికి నిలయం, పుస్తక పఠనం ద్వారా విద్యార్థుల్లో ఆలోచనా శక్తి, విశ్లేషణా సామర్థ్యం, వ్యక్తిత్వ వికాసం పెరుగుతాయి. పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే పుస్తకాలతో స్నేహం అవసరం అని పేర్కొన్నారు. ముఖ్య అతిథి డాక్టర్ ఎం. రవీందర్ చౌకిదార్ మాట్లాడుతూ పుస్తకాలు మనిషి జీవితాన్ని మార్చగల గొప్ప మిత్రులు. చదివే అలవాటు ఉన్న విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ ఆర్. గణేష్, అసిస్టెంట్ లైబ్రేరియన్ లావణ్యతో పాటు అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

---

## ఇందిరమ్మ గృహ నిర్మాణంతో పేదవారి కళ్ళలో ఆనందం

**నల్లబెల్లి, మే 15, ప్రభాతవార్త**



ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంతో ప్రతి పేదవారి కళ్ళలో ఆనందం కనిపిస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలోతు చరణ్ సింగ్ పేర్కొన్నారు. మండలంలోని నారక్కపేట గ్రామానికి చెందిన మురారి లావణ్య రాజు దంపతులకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా ఆ ఇంటిని నిర్మించుకున్నారు. అనంతరం గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాలోతు చరణ్ సింగ్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్ నూతన గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట తప్పని మడిమతిప్పని ప్రభుత్వం దేశంలోనే ఒకే ఒక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని వారు గుర్తు చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని అధికారంలోకి వచ్చి కేవలం రెండున్నర సంవత్సరాల్లోనే లక్షల కొద్ది ఇందిరమ్మ పథకం పేరుతో గృహాలను నిర్మించి నిరుపేదలకు అందించిందని వారు తెలిపారు. అర్హులైన పేదవారి కళ్ళలో సంతోషాన్ని నింపడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రఘుపతిరావు. కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి, ఎస్ టి సెల్ మండల అధ్యక్షులు బాహు సింగ్. గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీపతి సుమన్, వర్కింగ్ ప్రెసిడెంట్ పోగుల కుమారస్వామి, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు శోభన్, నాయకులు దండం రవీందర్, వార్డు సభ్యులు మీరు శివ, వైనాల సురేష్, మామిడి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

---

## ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

**దుగ్గొండి, మే 15, ప్రభాతవార్త**

మండలంలోని బిక్కాజిపల్లి గ్రామానికి చెందిన సింగనబోయిన ఓదేలు ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద, అర్హులైన పేద కుటుంబాల సొంతింటి కల నిజమవుతోందన్నారు. ఈ పథకం ద్వారా, సొంత స్థలం ఉండి ఇల్లు లేని వారికి గృహనిర్మాణం కోసం ..5 లక్షల ఆర్థిక సహాయాన్ని నేరుగా బ్యాంక్ ఖాతాల్లోకి ప్రభుత్వం జమ చేస్తోందని అలాగే మొదటి విడతలో రానివారికి రెండో విడత జూన్ 2 నుంచి మొదలవుతుందని అర్హులైన లబ్ధిదారులకు వెసులుబాటు కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బిక్కజిపల్లి సర్పంచ్ బండారి రమేష్ మాట్లాడుతూ గతంలో ఇందిరాగాంధీ మహిళా శక్తి గరీబి హటావో నినాదాలతో పేదలకు ఇల్లు స్థలాలు అందించిన సంగతి తెలిసిందే 2009లో ఒక లక్ష తో ప్రారంభమైన ఈ పథకాన్ని కొనసాగిస్తూ ప్రస్తుతం ఆరు హామీల్లో భాగంగా ఐదు లక్షలతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం స్వీకారం చుట్టిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కొలువురు సుమంత్, బండారి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



---

# ప్రముఖులు గ్రంథాలయాలు మానవ మేతో శక్తికి బండాగారాలు

### -తసిల్దార్ ముద్దుకృష్ణ

**నల్లబెల్లి, మే 15, ప్రభాతవార్త**

గ్రంథాలయాలు మానవ మేతో శక్తికి విజ్ఞాన బండాగారాలని నల్లబెల్లి తాసిల్దార్ ముప్పు కృష్ణ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం గ్రంథాలయ రోజుగా ఉన్నతాధికారుల ఆదేశానుసారం ఇన్చార్జి లైబ్రరీ రాపాల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని చేపట్టారు ముందుగా స్థానిక సర్పంచ్ నాగెల్లి జ్యోతి ప్రకాష్, కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం తాసిల్దార్ ముప్పు కృష్ణ చేతుల మీదుగా పుస్తక ప్రదర్శన చేపట్టారు ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ. రాబోయే తరాలకు ఉన్నత విజ్ఞానాన్ని అందేవిధంగా సమాజంలోని మానవ



నడవడిక మెలిగే విధానాన్ని తెలియజేసే ఏకైక దేవాలయం గ్రంథాలయమని ఇలాంటి గ్రంథాలయాలను కాపాడుకోవడం మన అందరి బాధ్యతని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత వేగవంతమైన సమాజంలో 90 శాతం మంది మొబైల్ ఫోన్లకు అలవాటు పడి పుస్తక పటనానికి దూరమైపోవడం శోచనీయమన్నారు. పుస్తక పఠనంతో మానసిక ప్రశాంతతతో పాటు విజ్ఞానం వినయ విధేయతలు ప్రతి మానవునికి కలుగుతాయని ఆయన సూచించారు. నేటి యువత ఉద్యోగ అవకాశాల కోసం పోటీ పరీక్షల్లో రాణించడానికి గ్రంథాలయాల్లో అనేక పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. మండల కేంద్రంలో ఉన్నటువంటి గ్రంథాలయాన్ని మండల ప్రజలు సద్వినియోగపరచుకొని మేతో సంపత్తిని పెంపొందించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంపత్, దళిత రత్న అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పరికి రత్నం. ముచ్చింపుల గ్రామ ఉప సర్పంచ్ బొట్ల దయాకర్. దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు అడ్డరాజు. పాఠకులు త్రికోవేల శ్రీకాంత్ మూటం క్రాంతి కుమార్. కనకం శ్రీకాంత్. వివిధ పార్టీలో మండల నాయకులు వల్లే పర్వతాలు యుగేందర్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

---

# నర్సంపేట వార్త

## మహిళల స్వయం ఉపాధికి నైపుణ్య శిక్షణలు ఎంతగానో ఉపయోగపడతాయి

### -మున్సిపల్ చైర్పర్సన్ శ్రీ లక్ష్మీ రామానంద్

**నర్సంపేట,మే 15,ప్రభాతవార్త**




మహిళల స్వయం ఉపాధికి నైపుణ్య శిక్షణలు ఎంతగానో ఉపయోగపడతాయని నర్సంపేట పట్టణ మున్సిపల్ చైర్పర్సన్ పెండంలక్ష్మీ రామానంద్ అన్నారు. శుక్రవారం రోజున ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ వరంగల్ వారి సహకారంతో ప్రతిభా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్ శిక్షణా, మగ్గం శిక్షణ కార్యక్రమం ప్రారంభోత్సవం, శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్ ప్రధ్నాన కార్యక్రమం సంస్థ డైరెక్టర్ సహాయ అధ్యక్షతన నర్సంపేట పట్టణంలోని విస్డం స్కూల్ ఆవరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నర్సంపేట పట్టణ మున్సిపల్ చైర్పర్సన్ లక్ష్మీ రామానంద్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళ మహిళలకు ఉపాధి లేకపోవడం వలన ఉపాధి అవకాశాలు లేనందున వారు ఉపాధి కొరకై ఇతర ప్రాంతాలకు వలస వెళ్లే పరిస్థితులు ఏర్పడతాయని అటువంటి పరిస్థితులలో మహిళలకు, పిల్లలకు అనేక ఇబ్బందులు కూడా గురయ్యే అవకాశాలు ఉంటాయని దీనిని నిరోధించడానికి ఇటువంటి నైపుణ్య శిక్షణలు ఇవ్వడం ద్వారా మహిళలు వాళ్ళ స్వయం ఉపాధి ఉపాధి మార్గాలను ఏర్పరచుకొని స్వయం సొలంబన సాధిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎర్ర శ్రీకాంత్, ఫైనాన్స్ మేనేజర్ ఎం. అజయ్ కుమార్, నర్సంపేట పట్టణ వార్డు కౌన్సిలర్స్ కౌన్సిలర్స్ జూలూరి రోజా రాణి, శ్రీ రామోజీ రోజా రాణి, వేల్పుల శ్రీలత, ఏసీడీపీఓ జ్యోతి, ట్రైనర్స్ శ్వేత, సంధ్య, షరీఫా తదితరులతో పాటు ప్రతిభా సేవా స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి గిరిగాని సుదర్శన్ గౌడ్ , స్వయంకృషి సేవా సంస్థ కార్యదర్శి బెజ్జంకి ప్రభాకర్, బోయిన వెంకటస్వామి తదితరులతో పాటు సుమారు 70 మంది మహిళలు పాల్గొన్నారు.

## పెట్రోల్ డీజిల్ ధరలతో సామాన్యులపై పెను భారం

**చెన్నారావుపేట, మే 15, ప్రభాతవార్త**

పెంచిన పెట్రోల్, డిజిల్ ధరలతో సామాన్యులపై పెను భారం పడుతుందని ఎన్హెచ్ఆర్సి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పెట్రోల్ డీజిల్ ధరలు లీటర్కు రూపాయలు 3 కంటే ఎక్కువగా పెరిగాయి. మధ్యప్రాచ్య ఉద్రిక్తతలు, అంతర్జాతీయంగా ముడిచమురు ధరల పెరుగుదల కారణంగా ప్రభుత్వాలు నిర్ణయం తీసుకున్నాయన్నారు హైదరాబాద్తో సహా ప్రధాని నగరాల్లోని పెట్రోల్ బంకులపై దీని ప్రభావం పడనుందన్నారు. పెరిగిన డీజిల్ ,పెట్రోలు ధరలు సామాన్యులపై భారం కాకుండా చూడాలని, ప్రభుత్వానికి వినతి చేశారు. సామాన్యులపై భారం పడకుండా చూడాలని ,రాష్ట్రంలో, దేశంలో కేంద్ర సర్కారు డీజిల్ పెట్రోల్ పై పెంచిన ధరలను తగ్గించి సామాన్యులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. మంద నరేష్, మండల అధ్యక్షులు మండల ప్రధాన కార్యదర్శి నూనె తిలక్, నెక్కొండ మండల అధ్యక్షులు కారు స్వామి, పాల్గొన్నారు.



# విద్యారంగానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట

**ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేలా అందరూ కృషి చేయాలి**

**సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్**

**గణపురం మండల కేంద్రంలో బడిబాట ర్యాలీ**




గణపురం, మే 15, ప్రభాత వార్త

విద్యారంగానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేలా అందరూ కృషి చేయాలని గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ అన్నారు. గురువారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ చేతుల మీదుగా బడిబాట ర్యాలీ కార్యక్రమం ఎంపీపీఎస్ గణపురం పాఠశాలలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి గ్రామంలోని బడి ఈడు కలిగిన పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ బడీఈడు కలిగిన పిల్లలందరినీ పాఠశాలలో చేర్పించే విధంగా నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. పదవ తరగతిలో జడ్.పి.హెచ్.ఎస్ గణపురం పాఠశాల నుండి అత్యధిక మార్కులు సాధించిన ఎండి పాహిమాను సర్పంచ్ చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేసు సతీష్ కుమార్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూలం కుమారస్వామి గౌడ్ ఉపాధ్యాయులు కే జలంధర్ డి చంద్రమోళి ఎం శ్రీధర్ ఏ ఏ పీసీ చైర్మన్ దూడపాక రజిత లు పాల్గొన్నారు.

## పశువుల అక్రమ రవాణాపై పోలీసుల గట్టి నిఘ

**రేగొండలో చెక్ పోస్ట్ తనిఖీ చేసిన డిఎస్పి సంపత్ రావు**

రేగొండ మే 15 ప్రభాత వార్త :



పశువుల అక్రమ రవాణాపై పోలీసులు గట్టి నిగా పెట్టారు. రేగొండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఎస్సై దాసరి సుధాకర్ ఆధ్వర్యంలో చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేశారు. ఈ చెక్ పోస్ట్ వద్ద రాత్రి, పగలు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ పశువుల అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్సై దాసరి సుధాకర్ తెలిపారు. కాగా గురువారం రాత్రి భూపాలపల్లి డి.ఎస్.పి సంపత్ రావు, గణపురం సిఐ కరుణాకర్ రావు లు రేగొండలో ఏర్పాటుచేసిన చెక్ పోస్టును ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి సంపత్ రావు మాట్లాడుతూ పశువుల అక్రమ రవాణాకు పాల్పడిన వారిపై గట్టి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చెక్ పోస్ట్ వద్ద పోలీస్ సిబ్బంది, పశు వైద్య సిబ్బంది నిత్యం నిఘ పెట్టాలని సూచించారు. పశువులను రవాణా చేయదలుచుకున్న వారు కచ్చితంగా సరైన పత్రాలు కలిగి ఉండాలని లేనియెడల కేసులు నమోదు చేసి పశువులను గోశాలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. వివిధ సంఘాల వ్యక్తులమని స్వతహాగా వాహనాలు ఆపడం, తనిఖీలు చేయడం వంటివి చేయరాదని హెచ్చరించారు. ఏదైనా సమాచారం ఉంటే పోలీసులకు తనిఖీ చేసి చర్యలు తీసుకుంటామని అన్నారు. చట్టాన్ని చేతిలోకి తీసుకొని వాహనాలు ఆపడం, తనిఖీ చేయడం వంటివి చేసినట్లయితే అలాంటి వ్యక్తులపై కూడా చట్ట ప్రకారం చర్య తీసుకుంటామని అన్నారు.

## బెస్ట్ అవైలబల్ స్కూల్స్ స్కీం క్రింద దరఖాస్తుల ఆహ్వానం

భూపాలపల్లి టౌన్, మే 15, ప్రభాతవార్త:

బెస్ట్ అవైలబల్ స్కూల్స్ స్కీం పథకం 202627 సంవత్సరమునకు క్రింద 1వ తరగతి మరియు 5వ తరగతి లో ప్రవేశము కల్పించుటకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కు 1వ తరగతికి (41) సీట్లు మరియు 5వ తరగతికి (43) సీట్లు కేటాయించబడినవి. ళీది విద్యార్థిని/విద్యార్థులు తేదీ: 15.05.2026 నుండి తేది: 06.06.2026 లోపు దరఖాస్తు చేసుకొనగలరు. భూపాలపల్లిలో జిల్లాలో గల బెస్ట్ అవైలబల్ స్కూల్స్ 1. ఆదర్శ హై స్కూల్ ఇ/మీ గారెపల్లి కాటారం (డి !! రెసిడెన్సియల్), 2. వివేకానంద హై స్కూల్ ఇ/మీ గారెపల్లి కాటారం (డే !! రెసిడెన్సియల్), 3. సెయింట్ పీటర్ హై స్కూల్ ఇ/మీ భూపాలపల్లి (డే స్కాలర్) 4. సువిద్య హై స్కూల్ ఇ/మీ గారెపల్లి కాటారం (డి !! రెసిడెన్సియల్). అర్హతలు: 1. తల్లిదండ్రుల వార్షిక ఆదాయము గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారికి రూ.1,50,000/ లు మరియు పట్టణ ప్రాంతానికి చెందిన వారికి రూ.2,00,000/ లకు మించరాదు.1. పుట్టిన తేది ధ్రువికరణ పత్రము (మున్సిపల్ కార్పోరేషన్/ మున్సిపల్ బోర్డు/తాసిల్దార్ గారి మీ సేవా ద్వారా జారీ చేయబడినది ). 2. 1వ తరగతికి విద్యార్థులు తేది: 01.06.2020 నుండి 31.05.2021 మధ్య జన్మించి ఉండవలెను. 3. 5వ తరగతికి విద్యార్థులు లకు 4వ తరగతి స్టడీ సర్టిఫికెట్ జతచేయవలను. 4. రేషన్ కార్డ్ / ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీ. 5. కుల ధ్రువీకరణ పత్రము, ఆదాయ ధ్రువికరణ పత్రము మరియు నివాస ధ్రువికరణ పత్రము (మీసేవా ద్వారా జారీ చేయబడిన.6. (2) పాస్ పోర్ట్ సైజు కలర్ ఫోటోలు. 7. పాఠశాల నుండి గత సంవత్సర మార్కుల జాబిత జిరాక్స్ కాపీ. ఆసక్తి గల ఎస్సీ విద్యార్థిని/విద్యార్థులు పారాలు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయం లో కలెక్టరేట్ జయశంకర్ భూపాలపల్లి నందు పొంది తేదీ: 15.05.2026 నుండి తేదీ: 06.06.2026 సాయంత్రం 4 గం.ల లోపు సమర్పించాలని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి ఇందిరా ఒక ప్రకటనలో తెలియజేశారు..

# కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల కోసం తాకుతుంది

**భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**

**లింగాలలో మక్కా రైతుల ధర్నా, రాస్తారోకో**

రేగొండ మే 15 ప్రభాతవార్త :



రైతుల గోస కాంగ్రెస్ ప్రభుత్వానికి తాకుతుందని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శుక్రవారం రేగొండ మండలం లింగాల గ్రామ శివారులో ఉన్న రైస్ మిల్లు వద్ద మొక్కలు దిగుమతి కాక వారం రోజులుగా పడిగాపులు కాస్తున్న రైతులు ధర్నా, రాస్తారోకో చేపట్టారు. ఈ ధర్నా కార్యక్రమానికి భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు అమ్ముకునేందుకు మిల్లుల వద్ద ట్రాక్టర్లతో పడిగాపులు కాస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని రైతులు వాపోయారు. గత ఆరు రోజులుగా ఉంటున్నామని, అధికారులు పట్టించుకోవడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. రోజుకు ఒక్కో ట్రాక్టర్ కు 2000 రూపాయల వరకు కిరాయి చెల్లించాల్సి వస్తుందని ఇప్పటికే వేలాది రూపాయలు నష్టపోయామని అన్నారు. వెంటనే కొనుగోలు ప్రారంభించి తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడారు. రైతులను ఇంతలా ఇబ్బందులకు గురి చేయడం దారుణమని అన్నారు. పంట పండించేందుకు రైతు చేసిన కష్టాన్ని ప్రభుత్వం గౌరవించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో జాప్యం వల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని వెంటనే యంత్రాంగం స్పందించి మక్కా కొనుగోలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళన కొనసాగిస్తామని అన్నారు. బిఆర్ఎస్ మండల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## అందరిని కలుపుకొని బహుజన రాజ్యధికారం సాధించాలి

**రాష్ట్ర ఉపాధ్యక్షులుకోరబోయిన సాంబయ్య పటేల్**

గణపురం, మే 15, ప్రభాత వార్త



మున్నూరు కాపు లు బహుజన ఐక్యతతో రాజ్యాధికారం సాధించాలనీరాష్ట్ర ఉపాధ్యక్షులుకోరబోయిన సాంబయ్య పటేల్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ముఖ్య నాయకుల సమావేశం గణపురం మండల కేంద్రంలో గురువారం నిర్వహించారు.ఈ సమావేశానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా ఇంచార్జి కోరబోయిన సాంబయ్య పటేల్ హాజరై మాట్లాడుతూ మున్నూరు కాపు జనగనను రాష్ట్ర ప్రభుత్వం తక్కువ చూపియడం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అయన అన్నారు అందుకే రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తమ రావు పటేల్ నాయకత్వం లో 33 మంది జిల్లా ఇంచార్జీలను నియమించారని వారు జిల్లా అధ్యక్షులు జిల్లా ముఖ్య నాయకుల సమావేశాలు నిర్వహించి మండల వ్యవస్థను పటిష్టం చేసి అన్ని గ్రామాల్లో ప్రతినిదులను నియామకం చేసి సంఘం ఆధ్వర్యంలో కుల గనన చేపడ్తామని అన్నారు అప్పుడు మేమెంతో మా వాటా సాధించే దిశలో బహుజన రాజ్యాధికారం సాధిస్తామన్నారు జిల్లా అధ్యక్షులు పెండేల సంపత్ పటేల్ మాట్లాడుతూ రాష్టం లోనే జయశంకర్ భూపాలపల్లి జిల్లా ను మున్నూరు కాపులను సంఘటీతం చేసి ఆదర్శంగా నిలుపుతామని చెప్పారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్య నిర్వాహన కార్యదర్శి జంగిలి శ్రీనివాస్ పటేల్, జిల్లా ప్రధాన కార్యదర్శి గండు రమేష్ పటేల్, జిల్లా మహిళా అధ్యక్షురాలు మంకు కవిత పటేల్ గణపురం మండల అధ్యక్షులు పుప్పాల దీపక్ పటేల్ గ్రామ కమిటీ అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్ పటేల్ విడిదినేని నర్సింగం పటేల్ శంకర్ పటేల్ పుప్పాల రామారావు పటేల్ గణపురం మండల నాయకులు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## అన్ని దానలకన్నా విద్య దానం గొప్పది

**విద్యార్థులు వేసవి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర రమణ రెడ్డి**

రేగొండ మే 15 ప్రభాతవార్త :

అన్ని దానలకన్నా విద్య దానం గొప్పదని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర రమణ రెడ్డి అన్నారు. శుక్రవారం బిఆర్ఎస్ నాయకులు, పెద్దంపల్లి గ్రామ ఉపసర్పంచ్ సకినాల రవీందర్ ఆధ్వర్యంలో గ్రామంలో ఏర్పాటు చేసిన విద్యార్థులకు వేసవి విద్య బోధన శిబిరం కార్యక్రమాన్నీ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. అనంతరం రమణ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో విద్యార్థుల కు ఇలాంటి శిబిరాలు ఏర్పాటు చేయడం చాలా గొప్ప కార్యక్రమం అని అన్నారు. శిబిరాన్ని ఏర్పాటుచేసిన ఉప సర్పంచ్ రవీందర్ కు అభినందనలు తెలిపారు. బిఆర్ ఎస్ ప్రభుత్వం లో నిరుపేద కుటుంబాలు సైతం చదువు కునే విధంగా అనేక గురుకులాలు ఏర్పాటు చేసిందనీ, పేదింటి బిడ్డ కూడ డాక్టర్ అయ్యో విదంగా జిల్లా కొ మెడికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజి లను ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. విద్యార్థులు చదువుతోపాటు, వ్యాయామాలు కూడా నేర్చుకోవాలని తెలిపారు. సెల్ ఫోన్ వాడకం తగ్గించిన కోకో, కబడ్డీ వంటి ఆటలు ఆడుకోవాలని తెలిపారు. క్రీడల వల్ల శారీరక దృఢత్వం ఏర్పడుతుందని తెలిపారు. బి ఆర్ స్ నాయకులు పసుల రత్నాకర్. మడికొండ భార్గవి, అంబటి కార్తీక్, నివాస్, చందు, బోగి, తదితరులు పాల్గొన్నారు.



# పేపర్ లీకేజి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**-విద్యార్థుల జీవితాలతో ఆడుకోవద్దు**

**-నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తుకు పునాది**

**-టీపీసీసీ డాక్టర్స్ సెల్ జనరల్ సెక్రటరీ డాక్టర్ వీరన్ననాయక్**

మహబూబాబాద్ ప్రతినిధి,మే15,ప్రభాతవార్త: నీట్ పరీక్ష రద్దు విషయంలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తుందని తక్షణమే నీట్ పరీక్ష నిర్వహిస్తున్న ఎన్.టి.ఏను రద్దుచేయాలని టీపీసీసీ డాక్టర్స్ సెల్ జనరల్ సెక్రటరీ డాక్టర్ వీరన్ననాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడోద్దని, నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తుకు పునాది అన్నారు. నీట్ పరీక్ష రద్దుతో రాత్రింబవళ్లు కష్టపడి చదివిన విద్యార్థుల శ్రమ వృధా అయిందని వారి భవిష్యత్తు అనిశ్చితిలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వరుసగా పరీక్షా పత్రాలు లీక్ అవుతుండడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర మానసికి ఒత్తిడికి గురవుతున్నారన్నారు. 2024లో నీట్ పరీక్ష నిర్వహణపై వివాదాలు తలెత్తిన



విషయాన్ని గుర్తుచేస్తూ కేంద్రంలో బీజెపి ప్రభుత్వం పరీక్షల నిర్వహణలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటే డబుల్ లీకేజి ప్రభుత్వామా అని ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యంలో పేద విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని మరల పరీక్ష వ్రాయలంటే ఆర్థికంగా చితికిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఎన్‌టిఏను రద్దు చేసి నూతన పరీక్ష వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై సుప్రింకోర్టులో సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.




## గంజాయి, మాదక ద్రవ్యాల నివారణకై తనిఖీలు

మహబూబాబాద్ టౌన్,మే15,ప్రభాతవార్త:



జిల్లాలో గంజాయి, మాదక ద్రవ్యాలను అరికట్టేందుకు ప్రత్యేక శిక్షణ పొందిన జగిలంతో విస్తృత తనిఖీలు నిర్వహించినట్లు టౌన్ ఎస్సై రామ్‌చరణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. జిల్లా ఎస్పి శబరీష్ ఆదేశాల మేరకు డీఎస్పి తిరుపతిరావు పర్యవేక్షణలో తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. మాదక ద్రవ్యాలను గుర్తించేందుకు ప్రత్యేక శిక్షణ పొందిన జగిలంతో కూడిన జిల్లా డాగ్ స్క్వాడ్ సిబ్బంది సహకారంతో టౌన్ పోలీసులు పత్తిపాక రోడ్‌లోని క్రాంతి ట్రాన్స్‌పోర్ట్, నవత ట్రాన్స్‌పోర్ట్, ఎస్ఆర్ఎంటి ట్రాన్స్‌పోర్ట్ కేంద్రాలతో పాటు ఆర్టీసీ బస్టాండ్‌లోని పార్సిల్ కార్యాలయం, ఎన్‌టీఆర్ స్టేడియంరోడ్డులో ఉన్న అమెజాన్, డెలివరి నౌ, ఫ్లిప్‌కార్టు పార్సిల్ కార్యాలయాల్లో తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అనుమానాస్పద పార్సిళ్లు, సరుకులను పరిశీలించి మాదక ద్రవ్యాల రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా మాదక ద్రవ్యాల నిర్మూలనకోసం ఈ తరహా తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని జిల్లా ఎస్పి డాక్టర్ శబరీష్ తెలిపారు.

## హమాలీ కూలీల సమస్యలను పరిష్కరించాలి

మహబూబాబాద్ టౌన్,మే15,ప్రభాతవార్త:




హమాలీ కూలీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని హమాలీ సంఘం జిల్లా కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ వనిచేసే హమాలీ కార్మికుల సమావేశం భూక్య కాంతి అధ్యక్షతన జరుగగా నాగన్న మాట్లాడుతూ గత 15రోజులుగా వ్యవసాయ మార్కెట్‌లో మార్క్‌ఫెడ్ మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడంతో మార్కెట్ మొత్తం మొక్కజొన్న సంచులతో నిండిపోయిందని దీంతో వ్యాపారస్థులు ధాన్యం, మిర్చి తదితర పంటల కొనుగోళ్లను పూర్తిగా నిలిపివేశారని దీంతో పని దొరకక హమాలీ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తక్షణమే మార్కెట్‌లో ఏర్పాటు చేసిన మార్క్‌ఫెడ్ కేంద్రాన్ని ఇతర ప్రదేశానికి మార్చాలని డిమాండ్ చేశారు. యాబై సంవత్సరాలు దాటిన హమాలీలకు నెలకు రూ.6వేల పెన్షన్ ఇవ్వాలని, ఇఎస్ఐ, పిఎఫ్, ప్రమాధ భీమా వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. సంవత్సరంలో నాలుగు నెలలు మాత్రమే పని దొరుకడంతో మిగిలిన ఎనిమిది నెలలు హమాలీలు ఇబ్బందులు పడుతున్నారని వారికి ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో హరి, లచ్చు, శ్రీను, బాలు, మన్ని, శిరీష, జ్యోతి, హేమ, రవి, మహేందర్, వెంకన్న, చారి, సారాయ్య, రాము, వీరన్న, పద్మ, రాణి, సునిత, హారిక, వెంకటేష్, రాజు, లక్ష్మణ్, లాల్‌శ్రీను, రంగన్న, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పంట అవశేషాలు కాల్చొద్దు

బయ్యారం,మే15,ప్రభాతవార్త:





బయ్యారం మండలంలోని రైతులు పంట అవశేషాల నిర్వహణపై మండల వ్యవసాయ అధికారి కే.రాజు రైతులకు పలు సూచనలు చేశారు. రైతులు పంట కోత అనంతరం మిగిలే అవశేషాలను కాల్చకుండా భూమి లోనే దున్నుకోవాలన్నారు. పంట అవశేషాలను తగులబెట్టడం వలన భూమి సారవంతం తగ్గిపోవడంతో పాటు పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. అలాగే గాలిలో కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలిపారు. పంట అవశేషాలను భూమిలో కలుపడం ద్వారా నేలలో సేంద్రియ పదార్థాలు పెరిగి భూమి ఆరోగ్యం మెరుగుపడుతుందని తద్వారా పంట దిగుబడులు అధికంగా వచ్చే అవకాశముంటుందని పేర్కొన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను రైతులు అనుసరించాలని, ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ యంత్రాలను వినియోగించుకొని పంట అవశేషాలను సేంద్రియ ఎరువులుగా మలచుకోవాలని సూచించారు.

## పెట్రోల్ ధరల పెంపుపై మండిపడ్డ ఎస్టీసెల్ మండల అధ్యక్షులు

బయ్యారం,మే15,ప్రభాతవార్త:



దేశంలో పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భూక్య రవినాయక్ కేంద్రప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఇంధన ధరల పెరుగుదలపై కేంద్రంలోని మోదీ ప్రభుత్వ విధానపరమైన లోపాల వలన సామాన్య ప్రజలు భారీగా నష్టపోవాల్సి వస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుత ధరల పెంపు ఇప్పటికే లీటర్‌కు రూ.3 పెంచి బారం వేసి మొదటి షాక్ ఇచ్చారని మిగిలిన వసూళ్లను రాబోయే రోజుల్లో కిస్తీల రూపంలో లాక్కుంటారని ఎద్దేవా చేశారు. ఎన్నికల సమయంలో తాత్కాలికంగా ధరలను తగ్గించి ఎన్నికలు ముగియగానే సామాన్యులను మోసం చేయడం బీజేపీ ప్రభుత్వానికి అలవాటే అన్నారు. పెట్రోల్, డీజిల్‌తో పాటు కమర్షియల్ ఎల్పీజి సిలిండర్ ధరల పెంపును రవినాయక్ తీవ్రంగా తప్పుబట్టారు.

## అక్రమ బియ్యం నిల్వలపై పోలీస్,రెవెన్యూ సంయుక్త దాడులు

**-98క్వింటాళ్ల బియ్యం స్వాధీనం**

**-కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభం**

మరిపెడ,మే15,ప్రభాతవార్త:

మరిపెడ హౌసింగ్‌బోర్డు కాలనీలోని డబుల్‌బెడ్‌రూం ఇళ్లలో అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని నిల్వ ఉంచారనే నమ్మదగిన సమాచారంతో శుక్రవారం ఉదయం పోలీసులు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఉదయం 10.30 గంటల సమయంలో నిర్వహించిన తనిఖీల్లో ఒక డబుల్‌బెడ్‌రూం ఇళ్లలో భారీ మొత్తంలో పీడీఎస్ బియ్యం నిల్వ ఉంచినట్లు అధికారులు గుర్తించారు. మొత్తం 98క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై 6ఏ కేసు నమోదు చేసి బియ్యాన్ని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా బియ్యం నిల్వ చేసిన గుర్తుతెలియని వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఆర్.ఐ శరత్‌కుమార్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మరిపెడ ఎస్సై గండ్రాతి సతీష్ తెలిపారు. అక్రమ బియ్యం వ్యాపారంలో పాల్గొన్న వ్యక్తులను గుర్తించి అరెస్ట్ చేస్తామన్నారు. ప్రస్తుతం కేసు విచారణలో ఉందన్నారు.



## మోదీ ప్రభుత్వ విధానాలు దేశానికి ప్రమాదకరం

బయ్యారం,మే15,ప్రభాతవార్త:



ప్రధాని మోదీ అవలంబిస్తున్న విధానాలు దేశానికి ప్రమాదకరంగా మారుతున్నాయని బిఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా ఇంచార్జ్ రేపాకుల వెంకన్న అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ దేశంలో ధరలు పెరుగుతుండగా సమస్యలు పరిష్కరించకుండా ప్రతి సమస్యకు కర్మఫలమే పరిష్కారమనే వాదనను బీజేపీకి తెరపైకి తీసుకొస్తుందన్నారు. కేంద్రంలోని బీజేపి సర్కార్ తన అసమర్ధతతో దేశవ్యాప్తంగా లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిందన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ అంటే అభివృద్ధిచేయడం కాదని పేపర్లు లీక్ చేసి నిరుద్యోగుల గొంతు కోయడమేనా అన్నారు. పరీక్షకు 42గంటల ముందు పేపర్లు బయటకు రావడం దారుణమన్నారు. దేశవ్యాప్తంగా 23లక్షల మంది మన రాష్ట్రంలో 70వేల మంది విద్యార్థులు ఈ కుంభకోణం వలన రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కళ్ల తెరిచి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, నష్టపోయిన విద్యార్థులను ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## సురక్షిత ప్రయాణానికి హెల్మెట్ తప్పనిసరి

చిన్నగూడూరు,మే15,ప్రభాతవార్త:



వాహనదారుల సురక్షిత ప్రయాణానికి హెల్మెట్ తప్పనిసరి అని ఎస్సై కుశకుమార్ అన్నారు. శనివారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలో ఉపాధిహామీ పని ప్రదేశాన్ని సందర్శించి కూలీలతో మాట్లాడారు. వాహనాలు నడిపే సమయంలో ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, మత్తు మదార్థాలకు దూరంగా ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడుపవద్దన్నారు. అలాగే సైబర్ నేరాలు, గుడుంబా, గంజాయి నివారణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

# రోడ్డుపై ఆవులు.. చోదకుల అవస్థలు

### యజమానులు ఉన్నా రోడ్లపైకి పశువులు

### నామమాత్రంగానే చర్యలు

( పరకాల ప్రభాత వార్త ) పురపాలక సంఘం అధికారుల నిర్లక్ష్యం.. పట్టింపులేమితో అధ్వానంగా తయారైంది. ఓ వైపు పారిశుధ్య లోపంతో సతమతమవుతున్న పట్టణంలో కొద్దిరోజులుగా రోడ్లపై తిరుగుతున్న పశువుల మందలతో తరచూ ట్రాఫిక్ జాం జరుగుతున్నది. అడ్డువస్తున్న ఆవులు, బర్లతో ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోతూ, ప్రమాదాలూ జరుగుతుండగా, ఇప్పటికైనా యంత్రాంగం మేలుకోవాల్సి ఉన్నది. పరకాల పట్టణంలోని ప్రధాన రహదారుల్లో పశువుల సంచారం ఎక్కువైంది. మందలు మందలుగా తిరుగు తుండడంతో ట్రాఫిక్ సమస్య పెరిగిపోతున్నది. ఇప్పటికే పురపాలక సంఘం అధికారుల నిర్లక్ష్య వైఖరితో క్రమంగా డ్రైన్ పట్టణంగా మారుతుండగా, మరోవైపు పెరుగుతున్న వాహనాలకుతోడు రోడ్లపై తిరుగుతున్న పశువుల కారణంగా ట్రాఫిక్ సమస్య తీవ్రరూపం దాల్చుతున్నది. వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోతున్నాయి. ముఖ్యంగా బస్టాండ్ చౌరస్తా పశువులు పెద్ద సంఖ్యలో తిరుగుతున్నాయి. రాత్రి వేళలో రోడ్లపైనే నిలిచి ఉంటున్నాయి. చీకట్లో పలువురు ప్రయాణికులు గమనించకుండా వాటిని ఢీకొట్టి గాయాలపాలైన సందర్భాలు ఉన్నాయి. కూరగాయల మార్కెట్‌లో, అటు ప్రభుత్వ జూనియర్ కాలేజీ మైదానంలో సంచరిస్తుండడంతో రైతులు, విక్రయదారులు, కొనుగోలుదారులు, వాకర్స్ ఇబ్బందులు పడుతున్నారు. సమస్యకు పరిష్కా రం చూపాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే గోవులు, గేదెల యజమానులు వాటిని తమ సొంత స్థలాలలో నిలుపుకుంటేనే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని చెబుతున్నారు. అయితే పశువులను మూడు రోజుల వ్యవధిలో సొంత



స్థలాలకు తరలించుకోవాలని, లేదం టే గోశాలకు తరలిస్తామని మున్సిపల్ అధికారులు గతంలో ప్రకటన విడుదల చేసినా స్పందన కరువైంది. సమస్య ఎప్పటి లాగే ఉండిపోయింది. అధికారులు కంటితుడుపు చర్యగా ప్రకటన విడుదల చేసి సమస్యను గాలికి వదిలేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పకడ్బందీ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

### హెచ్చరికలతో సరిపెడుతున్న అధికారులు

...ఆవులను రోడ్లపైకి వదిలేస్తున్న యజమానులకు పురపాలక సంఘం అధికారులు కేవలం హెచ్చరికలు జారీచేసి వదిలేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఆవుల యజమానులపట్ల కఠినంగా వ్యవహరించడం లేదని పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### పందులు, కుక్కలు కూడా..

ఆవులతో పాటు పందులు, కుక్కలు కూడా రోడ్లపై తిష్టవేస్తూ పాదచారులు, వాహనదారులపై దాడులు చేస్తున్నారు. పలుమార్లు వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి మూగజీవాలు, కుక్కలు, పందులను తరలించాలని ప్రజలు కోరుతున్నారు.

# తొర్రూరు వార్త

## సెల్‌ఫోన్లకు దూరంగా.. పుస్తకాలకు దగ్గరగా!

### ఇనుగుర్తిలో ఘనంగా లైబ్రరీ డే ఆకట్టుకున్న పుస్తక ప్రదర్శన

*ఇనుగుర్తి, మే 15, ప్రభాతవార్త:*

ప్రజాపాలన విద్యా వారోత్స వాలను పురస్కరించుకొని శుక్రవారం ఇనుగుర్తి శాఖా గ్రంథాలయంలో లైబ్రేరియన్ లింగాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో



గ్రంథాలయ దినోత్స వ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అరుదైన విజ్ఞాన, సాహిత్య, ప్రేరణాత్మక పుస్తక ప్రదర్శన విద్యార్థులు, పాఠకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ ఉత్స వాల్లో పాల్గొన్న సీనియర్ పాఠకులు పరిపాటి నర్స య్య, ఒరుగంటి నర్స య్య మాట్లాడుతూ.. గ్రంథాలయాలు అపారమైన జ్ఞానభాండాగారాలని, నేటి యువత, విద్యార్థులు స్మార్ట్‌ఫోన్ల మాయలో పడి సమయాన్ని వృథా చేసుకోకుండా పుస్తక పఠనంపై దృష్టి సారించి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. నిత్యం మంచి పుస్తకాలను చదవడం ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు, రేపటి సవాళ్లను ఎదుర్కొనే లోకజ్ఞానం లభిస్తుందని వారు ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, స్థానిక పాఠకులు, పాఠశాల విద్యార్థులు ఉత్సా హంగా పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నేతకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

పరకాల మే 15 (ప్రభాత వార్త )



పరకాల మండలం నాగారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ కమిటీ మాజీ అధ్యక్షుడు మద్దెల బాబు (రాజయ్య) శుక్రవారం ఉదయం గుండెపోటుతో ఆకస్మికంగా మృతిచెందిన విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నాగారం గ్రామానికి చేరుకొని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా మద్దెల బాబు (రాజయ్య) పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని సూచించారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ మద్దెల బాబు పార్టీకి అంకితభావంతో పనిచేసిన నిబద్ధత కలిగిన నాయకుడని,ఆయన మరణం వ్యక్తిగతంగా నాకు తీవ్ర వేదన కలిగించిందన్నారు . గ్రామ ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు ఇది తీరని లోటు అని అన్నారు.రాజయ్య కుటుంబానికి ఎల్లప్పుడూ తాను అండగా ఉంటానని, వారి కష్టసుఖాల్లో భాగస్వామ్యం అవుతానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు

## ఏన్టీఏను రద్దు చేయాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్

పరకాల మే 15 (ప్రభాత వార్త )



నీట్ పరీక్ష నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఏన్టీఏ)ను రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాత్రింబగళ్లు కష్టపడి చదివిన లక్షలాది మంది నిరుపేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తును కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం అంధకారంలోకి నెట్టివేసిందని ఆరోపించారు. జాతీయ పరీక్షల సంస్థ ఎన్ టి ఏ ఆధ్వర్యంలో జరిగిన ఈ పరీక్షలో, అక్రమాలు, లీకేజీలపై వస్తున్న ఆరోపణలు దేశ వ్యాప్తంగా విద్యార్థులను, వారి తల్లిదండ్రులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయని మండిపడ్డారు. దేశంలో విద్యా వ్యవస్థను, ప్రతిష్టాత్మక పరీక్షలను సక్రమంగా నిర్వహించడంలో నరేంద్రమోదీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ధ్వజమెత్తారు. ఎంతో మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు రావలసిన మెడికల్ సీట్లు ఈ అక్రమాల వల్ల కోల్పోయే ప్రమాదం ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ పరీక్ష నిర్వహణలో జరిగిన అక్రమాలు, పేపర్ లీకేజీలపై తక్షణమే విచారణ జరిపి ,పరీక్షా నిర్వహణలో విఫలమైన జాతీయ పరీక్షల సంస్థ ఉన్నతాధికారులను వెంటనే విధుల నుంచి తొలగించి, క్రిమినల్ కేసులు నమోదు చేయాలి అని డిమాండ్ చేశారు. నష్టపోయిన అర్హులైన విద్యార్థులందరికీ న్యాయం జరిగేలా కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పష్టమైన చర్యలు ప్రకటించాలి అన్నారు. లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న బీజేపీ ప్రభుత్వ మొండి వైఖరిపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటాలు, ఆందోళనలు ఉధృతం చేస్తామని బొచ్చు కళ్యాణ్ హెచ్చరించారు

## ఆపత్కాలంలో ఆసరా..

### పేదలకు సీఎంఆర్ఎఫ్ భరోసా!

### పాత తండాలో చెక్కులు పంపిణీ చేసిన సర్పంచ్ నరేష్

*ఇనుగుర్తి, మే 15, ప్రభాతవార్త:*

అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా నిలుస్తోంది. ఇనుగుర్తి మండలం పాత తండాకు చెందిన ఇస్లావత్ నరసింహ, ఇస్లావత్ పార్వతిలకు మంజూరైన రూ.31,000 సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం సర్పంచ్ ఇస్లావత్ నరేష్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రోగులకు సీఎంఆర్ఎఫ్ సంజీవనిలా పనిచేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు పారదర్శకంగా అందిస్తామని స్పష్టం చేశారు. సకాలంలో స్పందించి చెక్కులు మంజూరు చేసిన ప్రభుత్వానికి, ప్రత్యేక చొరవ చూపిన సర్పంచ్ కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నీరుకుళ్ళలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన సీపీ సన్ ప్రీత్ సింగ్

ఆత్మకూర్ ప్రభాతవార్త మే 15 ఆత్మకూర్

మండలం నీరుకుళ్ళ గ్రామంలో పి ఎ సిఎ స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న ధాన్యం సేకరణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన సీపీ, రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం తూకం, నిల్వ, రవాణా వంటి అంశాలను పరిశీలించిన పోలీస్ కమిషనర్‌కు రైతులు పలు సమస్యలను వివరించారు. ముఖ్యంగా ధాన్యం కొనుగోలు అయినప్పటికీ మిల్లులకు తరలించేందుకు సరిపడా లారీలు అందుబాటులో లేకపోవడంతో రోజుల తరబడి కేంద్రాల వద్దే ధాన్యం నిల్వ ఉండిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల వాతావరణ పరిస్థితులు అనిశ్చితంగా ఉండటంతో వర్షాలు పడితే ధాన్యం తడిసి నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు తెలిపారు. రైతుల సమస్యలను తెలుసుకున్న సీపీ సన్‌ప్రీత్ సింగ్, లారీల కొరత సమస్యను జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో పని చేయాల్సి న అవసరం ఉందని సూచించారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు అందుతున్న సౌకర్యాలు, ధాన్యం నిల్వ విధానాలను కూడా సీపీ పరిశీలించారు. రైతులు ఆందోళన చెందకుండా అధికారులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ ఇన్‌స్పెక్టర్ సంతోష్‌తో పాటు ధాన్యం కొనుగోలు కేంద్రం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు



## హనుమకొండ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ చైర్మన్‌గా బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నియామకం

ఘన సన్మానించిన తెలంగాణ రాష్ట్ర జూడో సంఘం అధ్యక్షులు కైలాష్ యాదవ్ వారి బృందం

మే 15, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్:



హనుమకొండ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ చైర్మన్‌గా నూతనంగా నియమితులైన బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని తెలంగాణ రాష్ట్ర జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం జరిగింది. శుక్రవారం హనుమకొండ నగరంలోని శ్రీ వారాహి బాంకెట్ హాల్ లో జరిగిన ఈ కార్యక్రమంలో క్రీడా సంఘాల ప్రతినిధులు, కోచ్‌లు, క్రీడాభిమానులు పాల్గొన్నారు. కార్యక్రమంలో బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం హనుకొండ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ చైర్మన్ బొదిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి స్వయంగా క్రీడాకారుడిగా ఉండటంతో రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే క్రీడారంగంలో అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో ప్రభుత్వం పలు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. హనుమకొండ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ చైర్మన్ బాధ్యతలు తనకు అప్పగించిన తెలంగాణ సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తనపై విశ్వాసం ఉంచి ఆదరించిన జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ సభ్యులు, క్రీడా సంఘాల నాయకులు మరియు వరంగల్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బైరబోయిన కైలాసం యాదవ్ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జూడో అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి దుబాయ్ సంతోష్ కుమార్, సంఘాల ప్రతినిధులు నాయకపు నాగరాజు, విష్ణువర్ధన్, వల్లెం సుధాకర్, సంపత్, రాజు రామకృష్ణ, దాసారపు సారయ్య, పరిపూర్ణాచారి, కోచ్ లు తదితరులు పాల్గొన్నారు.

## నాగేశ్వరరావు పై సుధీర్ నిరాధార ఆరోపణలు

కొత్తగూడ, మే15, ప్రభాత వార్త

ఆదివాసీ జాతి కోసం పాటుపడే నాయకుడు దాట్ల నాగేశ్వరరావు పై కొత్తపెల్లికి చెందిన సుధీర్ కుటుంబం నిరాధారణ ఆరోపణలు చేయడం సరైనది కాదని ఆ గ్రామస్తులు పలువురు ఖండించారు. సుమారు 30 ఏళ్ల క్రితం పోడు భూముల వివాదం అప్పటి సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో జరిగిందని, గతంలో పెద్ద మనుషుల సమక్షంలో తండావాసులకు 40 ఎకరాలు, కొత్తపల్లి గిరిజనులకు 30 ఎకరాలుగా పంచగా గ్రామానికి చెందిన మోకాళ్ల సుధీర్ ఇది తమ భూమి అంటూ గొడవకు దిగడంపై గ్రామస్తులు మండి పడుతు న్నారు. సుధీర్ పేదవాడని సంఘ నాయకులు పెద్ద మనసుతో అతనికి



4 ఎకరాలు ఇచ్చినా తృప్తి చెందకుండా ఇప్పుడు ఒక ప్రభుత్వ ఉద్యోగి, ఒక తుడుం దెబ్బ నాయకుడి అండతో గ్రామ ప్రజలపై గొడవలకు దిగుతున్నాడన్నారు. సంఘ నాయకుల మధ్య ఉన్న విభేదాలను ఈ భూమిపై రుద్దాలని చూస్తున్నారని ఇప్పటికైనా సుధీర్ గ్రామంలో అందరితో కలిసిమెలిసి ఉండాలి అని కొత్తపల్లి గ్రామస్తులు అన్నారు.

## ఇనుగుర్తిలో ప్రశాంతంగా ఇంటర్ గురుకుల ప్రవేశ పరీక్ష

పరీక్షకు 422 మంది హాజరు, 58 మంది గైర్హాజరు

ఇనుగుర్తి, మే 15, ప్రభాతవార్త:

ఇనుగుర్తి మండల కేంద్రంలోని స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల పరీక్షా కేంద్రంలో శుక్రవారం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలల ప్రవేశ పరీక్షను ప్రశాంతంగా నిర్వహించారు. పరీక్షా కేంద్రం ప్రధాన పర్యవేక్షకురాలు, ప్రధానోపాధ్యాయురాలు జయశ్రీ ఆధ్వర్యంలో ఈ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించారు. ఈ కేంద్రంలో మొత్తం 480 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా, 422 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. మిగిలిన 58 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. మొత్తం 480 మందికి గాను 422 మంది పరీక్షలకు హాజరుకాగా, 87.9 శాతం హాజరు నమోదైనట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగినన్ని తరగతి గదులను కేటాయించి, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించినట్లు వెల్లడించారు.

## లిఫ్ట్ ఇరిగేషన్ కోసం అధికారుల సర్వే

కొత్తగూడ, మే 3, ప్రభాత వార్త

పాకాల చెరువులో రెండు వాగుల వద్ద నుండి కొత్తగూడ మండలంలోని



చింతలచెరువు, గంగన్న కుంట, ఎర్రగుంట, మైలారం చెరువులకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరుని తరలించేందుకు గురువారం నీటిపారుల శాఖ అధికారులు సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీ ఈ భూక్య రాజు, ఏఈలు శ్రావణి, సౌ!!మ్య,విజయ, వర్క్ ఇన్స్పెక్టర్లు బాలాజీ హరికుమార్ సాంబయ్య ఆదర్శ రైతులు సిద్దమైన భద్రయ్య, మల్లెల రాము బోడ ఈరియ, హరిలాల్, బాలు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

కాజీపేట్ మండల్ మే15(ప్రభాతవార్త)

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఆటో డ్రైవర్ లకు కాజీపేట ట్రాఫిక్ పోలీస్ వారి విజ్ఞప్తి ఏమనగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఆటో డ్రైవర్లు రాత్రిపూట ఆటో నడిపేటప్పుడు ఎల్ఈడి లైట్స్ ఉపయోగించరాదు(ఆటో తో వచ్చిన వార్మ్ లైట్స్ మాత్రమేఉపయోగించాలి 2)ఆటో నడిపేటప్పుడు, తప్పనిసరిగా యూనిఫామ్(ఖాకి, చొక్కా) ధరించాలి. 3)ఆటోకి సంబంధించిన సరియైన పత్రాలు డ్రైవర్ కి లైసెన్స్ కలిగి ఉండాలి. 4)ఆటో యజమానులు మైనర్ డ్రైవర్లకు, డ్రైవింగ్ లైసెన్స్ లేని డ్రైవర్ లకు ఆటో లు ఇవ్వరాదు. 5)అదేవిధంగా ఆటో లో లౌడ్ స్పీకర్లు ఉపయోగించరాదు. పై, నిబంధనలు, అతిక్రమించిన యెడల అట్టి వాహన యజమాని డ్రైవర్ పైన కఠినచర్యలుతీసుకొబడుతాయి. కావున పైన పేర్కొన్న నిబంధనలు పాటించి ట్రాఫిక్ పోలీస్ వారికి సహకరించగలరని కాజీపేట ట్రాఫిక్ పోలీస్ వారి విజ్ఞప్తి.

## చైన్ స్నాచింగ్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

కాజీపేట్ మండల్ మే15(ప్రభాతవార్త)

మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్‌సూచనల, మేరకు విసిబుల్ పోలీసింగ్ లో మడికొండ సెంటర్



పరిసర ప్రాంతాలలో ఉన్న ప్రజలను అప్రమత్తం చేశారు. స్థానిక మహిళలకు ప్రస్తుత కాలంలో జరుగుతున్న చైన్ స్నాచింగ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని రోడ్డుపైన వేగంగా బైక్ మీద వచ్చే వారిని గుర్తించి జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనంతరం మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్స్ ఇళ్ల వద్దకు వెళ్లి ఎటువంటి నేర కార్యక్రమాల్లో పాల్గొనరాదనీ చట్ట వ్యతిరేక చర్యలను ఎట్టి పరిస్థితిలో ఉపేక్షించేది లేదనితెలిపారు. ఏదైనా ఆపద వస్తే సమీపంలో ఉన్న పోలీస్ స్టేషన్లో చెప్పాలని లేదా 100 కు ఫోన్ చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో మడికొండ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఐ ని కలిసిన బి ఆర్ ఎస్ నాయకులు

హసన్ పర్తి, మే 15, ప్రభాతవార్త

.హసన్ పర్తి పోలీస్ స్టేషన్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఆకునూరి మహేందర్ ను మండల బి ఆర్ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి అభినందనలు తెలిపారు. సి ఐ ని కలిసిన వారిలో బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బండి రజినీ కుమార్, సీతంపేట సర్పంచ్ రమ్య భగవాన్ రెడ్డి, మడిపల్లి సర్పంచ్ రంజిత్ కుమార్, అనంతసాగర్ మాజీ ఎంపీటీసీ బండా రత్నాకర్ రెడ్డి , మల్లారెడ్డి పల్లె సొసైటీ మాజీ చైర్మన్ జక్కుల రమేష్ గౌడ్ ,మాజీ జెడ్ పి టి సి సుభాష్ గౌడ్, నాగారం మాజీ సర్పంచ్ అరుణ్ కుమార్, గ్రేటూర్ పల్లి మల్లారెడ్డి, ఎస్సీ సెల్ మండల మాజీ అధ్యక్షుడు చేతపాక చిన్ని, బి ఆర్ ఎస్ వి కేయూ ఇంచార్జ్ రాజేందర్, రాజు తదితరులు ఉన్నారు.






## విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలి

గౌడ సంఘం ర్యాలీ, వినతిపత్రాల అందజేత

గూడూరు, మే 15, ప్రభాతవార్త

గూడూరు మండల కేంద్రంలో వీర పురుషుడు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాటుకు అదేవిధంగా గౌడ కులస్తుల ఆరాధ్యదైవం రేణుక ఎల్లమ్మతల్లి గుడి నిర్మాణానికి స్థల కేటాయింపుకు అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక గౌడ యూత్ అసోసియేషన్, గౌడ సంఘం నాయకులు డిమాండ్ చేసారు. ఈమేరకు శుక్రవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించి సర్పంచ్‌కు, తహసిల్దార్‌కు వినతిపత్రాలు అందజేసారు. అనంతరం వారు మాట్లాడుతూ గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహాన్ని గూడూరులో ఏర్పాటు చేయడానికి నిర్ణయించడం జరిగిందని, ఇందు కొరకు గ్రామ ప్రధాన కూడలిలో ఎక్కడైనా స్థలాన్ని కేటాయించాలని అధికారులను,



గ్రామ సర్పంచ్‌ను కోరడం జరిగిందన్నారు. స్థల కేటాయింపు కోసం ఆరు చోట్ల తమ ప్రతిపాదనలు అందజేసామన్నారు. ఇక గౌడ కులస్తుల ఆరాధ్య దైవం రేణుక ఎల్లమ్మతల్లి ఆలయ నిర్మాణం కోసం కూడా స్థలం కేటాయించాలని కోరడం జరిగిందన్నారు. ప్రస్తుతం పట్టణ శివారులోని పాకాలవాగు ఒడ్డున ఉన్న కంఠమహేశ్వరస్వామి ఆలయం పక్కనే ఉన్న ప్రభుత్వ స్థలాన్ని రేణుక ఎల్లమ్మతల్లి ఆలయ నిర్మాణం కొరకు కేటాయించాలని వినతిపత్రాల ద్వారా కోరినట్లు తెలిపారు. గౌడ కులస్తుల మనోభావాలను గౌరవిస్తూ పంచాయతీ పాలకవర్గం, రెవెన్యూ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో గౌడ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు కప్పల అనిల్, పానుగంటి అజయ్, పానుగంటి రామకృష్ణ, బుర్ర శ్రీనివాస్, గౌడ సంఘం నాయకులు మేర్గు మల్లయ్య, సమ్మెట సాంబయ్య, మేర్గు కేదారి, పానుగంటి వీరస్వామి, కస్న వెంకటేశ్వర్లు, సమ్మెట సుధాకర్, గోపగాని యాదగిరి, పూజారి సందీప్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

గూడూరు, మే 15, ప్రభాతవార్త

'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఎడ్యుకేషన్ డే సందర్భంగా గూడూరులోని ప్రభుత్వ గ్రంథాలయశాఖలో పుస్తక ప్రదర్శన కార్యక్రమం చేపట్టారు. గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న వివిధ సాహిత్య, విజ్ఞాన, పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను పాఠకులకు తెలియజేసే విధంగా ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ వాంకుడోతు సునితకొమ్మాలునాయక్ ప్రారంభించారు. తమ విజ్ఞాన సముపార్జనకు



గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పుస్తకాలను ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ చంటి స్వామి, లైబ్రేరియన్ మేర్గు నరేష్, ఎలమందల శ్రీనివాస్, టి సునిల్, షాజహాన్ పాల్గొన్నారు.

## ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

చెక్‌పోస్ట్ సిబ్బందికి వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్ ఆదేశాలు

ఆత్మకూర్ ప్రభాతవార్త, మే 15:

గోవులతో పాటు మూగజీవాల అక్రమ రవాణాను అరికట్టేందుకు ఏర్పాటు చేసిన పోలీస్ చెక్‌పోస్టుల్లో ప్రతి వాహనాన్ని తప్పనిసరిగా క్షుణ్ణంగా తనిఖీ చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ సూచించారు. శుక్రవారం ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కటాక్ష పూర్ చెక్‌పోస్ట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సీపీ, అక్కడ ఏర్పాటు చేసిన బారికేడ్లు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది విధులను పరిశీలించారు. వేసవి దృష్ట్యా సిబ్బందికి ఏర్పాటు చేసిన ఎయిర్‌కూలర్లు, మంచినీటి సౌకర్యాలను కూడా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రతి వాహనంతో పాటు కంటైనర్లను కూడా పూర్తిస్థాయిలో తనిఖీ చేయాలని, విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే సహించేది లేదని సీపీ హెచ్చరించారు. ఈ తనిఖీలో సీపీతో పాటు ఆత్మకూర్ ఇన్స్పెక్టర్ సంతోష్ పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక ఉద్యమాలకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

**చిన్నగూడూరు,మే15,ప్రభాతవార్త:**



ప్రజా వ్యతిరేక ఉద్యమాలకు వ్యతిరేకంగా ఉద్యమిద్దామని సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి ఎస్.కె మదార్ పిలుపునిచ్చారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 17న జిల్లాకేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాలలో జరిగే సదస్సులో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మహాత్మ గాంధీ జాతీయ ఉపాధిహామి పథకాన్ని జి రాంజి పథకంగా పేరు మార్చారని క్రమేపి ఈ పథకాన్ని రద్దు చేయుటకు కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బండపల్లి వెంకటేశ్వర్లు, భాస్కర్‌రెడ్డి, యాకయ్య, మల్లయ్య, శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

# ప్రతిభా పురస్కారం అందుకున్న ప్రీతిక

**గార్ల,మే15,ప్రభాతవార్త:**



తెలంగాణ ప్రభుత్వం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పదొవ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాదించిన తోకల బిక్షం–రేణుకల కుమార్తె తోకల ప్రీతిక ప్రతిభా పురస్కారం అందుకోవడం అభినందనీయమని విశ్వశాంతి విద్యాలయం కరస్పాండెంట్, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, బీరవెల్లి సంజీవరెడ్డిలు అన్నారు. రాష్ట్ర వెనుకబడిన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లోని బంజార భవన్‌లో ఏర్పాటు చేసిన పదొవ తరగతి ప్రతిభా పురస్కారం కార్యక్రమంలో రాష్ట్ర రవాణాశాఖ, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిధిగా పాల్గొని శాలువాతో సత్కరించి ప్రతిభాపురస్కారంతో పాటు రూ.10వేల చెక్కును అందజేయడం జరిగిందన్నారు. ప్రీతిక పదొవ తరగతిలో 572మార్కులు సాదించి మండల టాపర్‌గా నిలిచిందని, గతేడాది తోకల గీతిక 575మార్కులు సాదించి ప్రతిభా పురస్కారం అందుకోవడం గర్వకారణంగా ఉందన్నారు. అత్యుత్తమ మార్కులు సాదించి ప్రతిభా పురస్కారం అందుకోవడం పట్ల విశ్వశాంతి విద్యాలయ ప్రిన్సిపల్ రమేష్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

# కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**చిన్నగూడూరు,మే15,ప్రభాతవార్త:**



రైతులకు కల్తీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి భాస్కర్, ఎస్సై కుశకుమార్‌లు అన్నారు. శుక్రవారం చిన్నగూడూరు మండలంలోని ఉగ్గంపల్లి రైతువేధికలో వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో వారు మాట్లాడుతూ రైతులకు విత్తనాలు విక్రయించిన సమయంలో కచ్చితంగా రసీదు ఇవ్వాలన్నారు. వ్యాపారస్థులు కచ్చితంగా రికార్డులో వివరాలు నమోదు చేయాలన్నారు. అనుమతి లేని హెచ్‌టి కాటన్ విత్తనాలు ఎవరు అమ్మకూడదని హెచ్చరించారు. ఈ సమావేశంలో విత్తన వ్యాపారస్థులు పాల్గొన్నారు.

# రాగంపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ఖానాపురం, మే 15, ప్రభాతవార్త**



మండలంలోని రాగంపేట గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్, పిఎసిఎస్ ఖానాపురం చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్ శుక్రవారం ప్రారంభించారు. సీఈవో అంజనేయులు, రైతులు, సంఘ సిబ్బంది, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# రుద్రారం సబ్‌స్టేషన్‌లో అదనపు 5 ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్ చార్జింగ్

## నాణ్యమైన విద్యుత్ సరఫరాకు ముందడుగు

## పెరగనున్న వోల్టేజ్ సామర్థ్యం

**మలహర్ రావు, మే 15, ప్రభాతవార్త**



మలహర్ రావు మండల పరిధిలోని రుద్రారం విద్యుత్ సబ్‌స్టేషన్‌లో అదనంగా ఏర్పాటు చేసిన 5 ఎంవీఏ సబ్‌స్టేషన్ ట్రాన్స్‌ఫార్మర్‌ను శుక్రవారం అధికారులు అధికారికంగా చార్జింగ్ చేసి ప్రారంభించారు. ఈ ప్రాంతంలో విద్యుత్ డిమాండ్ పెరగడం, లోవోల్టేజ్ సమస్యలు తలెత్తుతుండటంతో వినియోగదారులకు ఇబ్బందులు కలగకుండా ఈ అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌ను అందుబాటులోకి తెచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ..రుద్రారం సబ్‌స్టేషన్ పరిధిలో ఈ కొత్త 5 ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను చార్జ్ చేయడం వల్ల చుట్టుపక్కల ఉన్న పలు గ్రామాలకు ఇకపై ఎటువంటి అంతరాయం లేకుండా నిరంతర, నాణ్యమైన విద్యుత్ అందుతుందని తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయ రంగానికి, గృహ వినియోగదారులకు లోవోల్టేజ్ సమస్య పూర్తిగా తొలగిపోతుందని స్పష్టం చేశారు. నాణ్యమైన విద్యుత్ సరఫరాకు సహకరించిన సిబ్బందిని, అధికారులను ఈ సందర్భంగా ఎస్ఈ అభినందించారు. ఈ చార్జింగ్ ప్రక్రియ కార్యక్రమానికి జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ బిక్షపతి ముఖ్య అతిథిగా హాజరై పర్యవేక్షించారు. ఆయనతో పాటు ఎంఆర్టీ డీఈ సదానందం, ఆపరేషన్ డీఈ నాగరాజు, టీఆర్ఈ ఏడీఈ, కన్‌స్ట్రక్షన్ ఏడీఈ, ఆపరేషన్ ఏడీఈ , కొయ్యూరు విద్యుత్ శాఖ సహాయ ఇంజనీర్, ఇతర సబ్‌స్టేషన్ సిబ్బంది, లైన్‌మెన్లు తదితరులు పాల్గొన్నారు.

# బడిబాటలో భాగంగా లైబ్రరీ డే వేడుకలు

**చిన్నగూడూరు,మే15,ప్రభాతవార్త:**



మండలంలోని జయ్యారం పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం లైబ్రరీడేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పుస్తక పఠనంపై ఆసక్తి పెంపొందించడం, జ్ఞానాన్ని విస్తరించడం, మంచి అలవాట్లను అలవర్చుకోవడం లక్ష్యంగా పెటుకున్నారన్నారు. పుస్తకం మనకు మంచి మిత్రుడు అనే సందేశంతో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతిరోజు విద్యార్థి పుస్తక పఠనానికి కొంత సమయాన్ని కేటాయించాలన్నారు.

# టీబీ ముక్తభారత్ అభియాన్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**బయ్యారం,మే15,ప్రభాతవార్త:**



టీబీ ముక్తభారత్ అభియాన్ వైద్యశిభిరాన్ని సద్వినియోగం చేసుకొని టీబీ వ్యాది బారిన పడకుండా జాగ్రత్త పడాలని బయ్యారం పిహెచ్‌సి వైద్యాధికారి విజయ్ కుమార్ తెలిపారు. బయ్యారం గ్రామ పంచాయతీ ఆవరణలో వైద్యసిబ్బంది టీబీ ముక్తభారత్ అభియాన్ వైద్య శిభిరాన్ని సర్పంచ్ గుగులోతు శాంతికిషన్‌నాయక్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ టీబీ వ్యాది పూర్తిస్థాయి నివారణకు ప్రభుత్వం ప్రత్యేకంగా కార్యక్రమం నిర్వహించి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తుందన్నారు. వైద్య శిభిరాన్ని ఉద్దేశించి డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఆకలి మందగించడం, బరువు తగ్గడం, చెమటలు పట్టడం, గొంతుబాగంలో గడ్డలు ఏర్పడడం తదితర లక్షణాలుంటే టీబీ వ్యాదిగా గుర్తించాలన్నారు. వైద్య శిభిరంలో ఉప సర్పంచ్ ఏనుగుల ఉమ, పంచాయతీ సెక్రటరీ రాంబాబు, కాంగ్రెస్ నాయిని శ్రీనివాస్ రెడ్డి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్‌లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయాలి

**ఖానాపురం, మే 15, ప్రభాతవార్త**

ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయాలని ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో మేనేజింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరి, మొక్కజొన్నల కొనుగోలు త్వరగా కొనుగోలు చేసే విధంగా సిబ్బందికి పలు సూచన చేశారు. ఈకార్యక్రమంలో ఆంజనేయులు, సీఈఓ డైరెక్టర్స్ దేవినేని వేణు కృష్ణ, వేములపల్లి సునీత, ఆబోతు అశోక్, బత్తిని భాగ్యమ్మ, మేకల కుమారస్వామి, బుద్దె తిరుపతి, సొంటి లక్ష్మణ్ పాల్గొన్నారు.

# ఉచిత వైద్యశిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**గార్ల,మే15,ప్రభాతవార్త:**



మండలంలోని చిన్నబంజరలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ బానోత్ మోతిలాల్ సూచించారు. శుక్రవారం ఉచిత వైద్య శిభిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ జంగాల రాజేశ్వర్‌రావు సేవ్ యువర్ లివర్ ఫౌండేషన్ ద్వారా సాయిరాం హాస్పిటల్స్ వారి సహకారంతో మాట్లాడి ప్రత్యేక చొరవతో ఉచిత కంటి పరీక్షలు వైద్య శిభిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామస్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. హాతిరాం, ఉప సర్పంచ్ కేలోతు భద్రు, వార్డు సభ్యులు నరేష్, బుజ్జి, రోగా, గ్రామ పెద్దలు పంచిరం హీరోలాల్, సురేష్, బిచ్చా, తరుణ, హరి, జగియా, రాందాస్ ప్రజలు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులకు ప్రభుత్వం అండ

**మరిపెడ,మే15,ప్రభాతవార్త:**



మరిపెడ మండలంలోని మొక్కజొన్న రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని కేసముద్రం మార్కెట్ వైస్ చైర్మన్ పెద్దబోయిన ఐలమల్లు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ ఆదేశాల మేరకు బుర్హాన్‌పురం గ్రామంలోని ఐకేపి సెంటర్‌లో కాంట అయిన మొక్కజొన్న బస్తాలను రైతులు తమ ట్రాక్టర్లలో లోడ్ చేసుకొని సుధాకర్ రెడ్డి పత్తిమిల్లుకు దిగుమతి చేయాలని సూచించారు. రైతులు ముందుగా ఐకేపి సెంటర్‌లో తమ పేర్లు నమోదు చేసుకొని కాంట అయిన బస్తాలను ట్రాక్టర్లలో వేయించుకొని మిల్లులో దిగుమతి చెయవచ్చున్నారు. అదేవిధంగా ప్రతి మొక్కజొన్న బస్తా దిగుమతికి ప్రభుత్వం రూ.8చొప్పున రవాణా చార్జీలు అందజేస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# కోటగుళ్ళు గోశాల గోమాతలకు దాన బస్తాల వితరణ

**గణపురం, మే 15, ప్రభాత వార్త**



ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు. గణపురం మండల కేంద్రానికి చెందిన పెద్దపల్లి రమాదేవి విరాట్ చారి దంపతులు. తమ 37వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా దాన బస్తాలను అందజేశారు. మొదట ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. కోటగుళ్ళు గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన దంపతులకు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

### రిపోర్టర్ శివకుమార్ కుమారుడి రిసెప్షన్‌లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

మహాదేవపూర్, మే 15, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండల కేంద్రంలోని టస్సర్ కాలనీలో శుక్రవారం రాత్రి జరిగిన వివాహ రిసెప్షన్ వేడుక విశేషంగా సాగింది. మహదేవ్‌పూర్ మండల రిపోర్టర్ పరమారాజ్యుల శివకుమార్ (శ్రీనివాస్) కుమారుడు జయసాయి, కోడలు దీక్షి త (సాయి సుమ)ల వివాహ విందు వేడుకకు మంథని నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ పుట్ట మధూకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పుట్ట మధూకర్ నూతన వధూవరులైన జయసాయి దీక్షి తలను పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. వారిద్దరూ నిండు నూరేళ్లు సంతోషంగా, ఆరోగ్యంగా వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. జర్నలిస్ట్ శివ కుమార్ కుటుంబ సభ్యులతో ఆయన కాసేపు ముచ్చటించి, వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలో పుట్ట మధూకర్‌తో పాటు బిఆర్ఎస్ నియోజకవర్గ మహిళా విభాగం ఇంచార్జ్ కేదారి గీత, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ పత్రికల జర్నలిస్టులు పాల్గొన్నారు.

## పుష్కర భక్తులకు స్వాగతం పలుకుతున్న ప్రమాదం...!

### ప్రమాదకరంగా నల్లవాగు వంతెన...

మహాదేవపూర్, మే 15, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి సమీపంలోనల్లవాగు వంతెన అత్యంత శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారింది. ఈనెల 21 నుండి జూన్ 1 వరకు సరస్వతి అంత్య పుష్కరాలు జరగనున్న నేపథ్యంలో భక్తులకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ అధికారులు వన్ వే చేశారు. ఆ మార్గంలో ప్రయాణించే పుష్కర భక్తులు స్థానిక వాహనదారుల ప్రాణాలకు తీవ్ర ముప్పు పొంచి ఉంది. దశాబ్దాల క్రితం నిర్మించిన ఈ పాత వంతెన పిల్లర్లు దెబ్బతినడం, ఇనుప చువ్వలు బయటపడటంతో రహదారి గుంతలమయంగా మారడంతో ఏ క్షణంలోనైనా కూలిపోయేలా ఉంది. రాబోయే పుష్కరాల నేపథ్యంలో భక్తుల రద్దీ ఊహించని విధంగా పెరిగితే ఈ బలహీనమైన వంతెన తీవ్ర ప్రమాదాలకు కారణమయ్యే అవకాశం ఉందని స్థానికులు వాపోతున్నారు. భారీ వాహనాలు మరియు ఆర్టీసీ బస్సులు నిరంతరం ప్రయాణించడం వల్ల పాత వంతెన నిర్మాణం పూర్తిగా బలహీనపడింది. రక్షణ గోడలు లేకపోవడం వంతెనకు ఇరువైపులా రక్షణ రైలింగ్‌లు విరిగిపోవడం వల్ల రాత్రి వేళల్లో వాహనాలు వాగులోకి దూసుకెళ్లే ప్రమాదం ఉంది. మరమ్మతులు చేపట్టి ప్రమాదకరంగా ఉన్న గుంతలను పూడ్చి, వంతెన పిల్లర్లకు తక్షణ రక్షణ కవచాలు ఏర్పాటు చేసి హెచ్చరిక బోర్డులు వంతెన సమీపంలో రేడియం లైట్లు, ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## టాస్క్ ఆధ్వర్యంలో కొత్త స్కిల్ డెవలప్మెంట్ సెంటర్...

### విద్యార్థులు, నిరుద్యోగ యువతకు శిక్షణ..

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జిల్లా కేంద్రంలోని జయశంకర్ విగ్రహం వద్ద సింగరేణి ఏరియా వర్క్‌షాప్ పక్కన తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో కొత్త స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేశారు. టాస్క్ ప్రతినిధులు తెలిపారు ఈ సెంటర్ ద్వారా జిల్లాలోని విద్యార్థులు మరియు నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి/ప్రాక్టికల్ శిక్షణ ఫ్రీగా (లేదా షరతుల ప్రకారం) అందించబోతున్నారు. సెంటర్‌లో సూచించిన కంప్యూటర్ బేసిక్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఆర్థమేటిక్ అండ్ రీజనింగ్, సీ లాంగ్వేజ్, జావా, వెబ్ డిజైనింగ్, ట్యాలీ, డేటాబేస్ మేనేజ్‌మెంట్, ఆటో క్యాడ్ మరియు పరిశ్రమ ఆధారిత ఇతర శిక్షణలతో కూడిన ప్రాక్టికల్ తరగతులు నిర్వహిస్తున్నట్లు టాస్క్ అధికారులు తెలిపారు. అభ్యర్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు నేర్పించి, ఉద్యోగ అవకాశాలపై అవగాహన పెంచే విధంగా రూపకల్పన చేయబడిందన్నారు. ఉద్యోగ మరియు స్వయం ఉపాధి అవకాశాలుప్లేస్‌మెంట్ డ్రైవ్‌లు, జాబ్ మేళాల ఏర్పాటు ద్వారా నేరుగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని నిర్వాహకులు తెలిపారు. స్వయం ఉపాధి అవకాశాల గురించి మార్గదర్శకత, స్టార్టప్‌లు ప్రారంభించడానికి సలహాలు మరియు మినహాయింపు/వితరణ వంటి అనుకూల కార్యకలాపాలు కూడా నిర్వహిస్తారన్నారు. శిక్షణ పూర్తి చేసిన వారిలో ఉన్న ప్రతిభను పరిశోధించి, సంబంధిత సంస్థలతో కలసి సరైన ఉద్యోగ అవకాశాలను రూపొందిస్తారని తెలిపారు. ప్రస్తుతం కొత్త బ్యాచ్‌ల నమోదు ప్రక్రియ ప్రారంభం కాగా, ఆసక్తి గల అభ్యర్థులు వారి ఆధార్, విద్యార్హత పత్రాల జిరాక్స్ కాపీలను తీసుకుని సెంటర్‌లో ప్రత్యక్షంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని అధికారులు సూచించారు. అలాగే క్యూ ఆర్ కోడ్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. సంప్రదించాల్సి న వివరాలుఎవరైతే మరింత సమాచారమో లేదా రిజిస్ట్రేషన్ గురించి స్పష్టత కావలసిన వారెవరో, వారు 8074031962 నంబర్‌ను సంప్రదించాలని నిర్వాహకులు సూచించారు.

## నీట్ పేపర్ లీక్ మాఫీయపై కఠిన చర్యలు తీసుకోవాలి..

### యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన

భూపాలపల్లి టౌన్, మే 15, ప్రభాతవార్త:



నీట్ యూజీ 2026 పేపర్ లీక్ మాఫియాకు అండగా నిలుస్తున్న శక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం అంబేడ్కర్ సెంటర్ లోయువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమానికి యువజన కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండ శ్రీకాంత్ ముఖ్యఅథిధిగా హజరై మాట్లాడారు.. గత 10 సంవత్సరాల్లో వరుసగా (89సార్లు) జరుగుతున్న పేపర్ లీక్లు కేంద్ర ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని, విద్యార్థుల కష్టం, తల్లిదండ్రుల ఆశలు, యువత భవిష్యత్తును బీజేపీ ప్రభుత్వం నిర్ధాక్షి ణ్యంగా నాశనం చేస్తోందని ఆరోపించారు. దేశంలో చదువుకునే విద్యార్థులకు భద్రత ఇవ్వలేని ప్రభుత్వం అధికారంలో ఉండే అర్హత కోల్పోయిందని తీవ్ర స్థాయిల్లో మండిపడ్డారు. ఎన్టీఏ స్వయంగా పేపర్ లీక్ జరిగినట్లు అంగీకరించి పరీక్షను రద్దు చేయడం. దేశ విద్యా వ్యవస్థకుతరగని మచ్చ అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడే వరకు యువజన కాంగ్రెస్ పోరాటం చేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో యుజన కాంగ్రెస్లజిల్లా. మండలాల అధ్యక్షులు, మహేశ్, క్రాంతి అల్లకొండ కుమార్ సాదు నాగరాజు, కొలుగూరి అనిట్, మెరుగు సురేష్ గౌడ్, నాయకులు, బోయినీ మధుకర్. బొమ్మ కిరణ్ తదితరులు పాల్గొన్నారు..

## మనస్తాపంతో వివాహిత ఆత్మహత్య

చిట్యాల మే 15 ప్రభాతవార్త :

కుటుంబ సమస్యలు , భర్త బాధ్యతారాహిత్యం కారణంగా తీవ్ర మనస్తాపానికి గురైన ఓ వివాహిత గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని గిద్ద ముత్తారం గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గిద్ద ముత్తారం గ్రామానికి చెందిన పోతుగంటి సునీత కుమార్తె మోనిక (35) కు వరికోల్ పల్లి గ్రామానికి చెందిన దుద్దేటి శ్రీనివాస్‌తో గత 15 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి దాంపత్య జీవితానికి ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. అయితే, భర్త శ్రీనివాస్ ఏ పని చేయకుండా, బాధ్యత రాహిత్యంతో తిరుగుతూ కుటుంబాన్ని నిరక్ష్యం చేసేవాడని తెలిపారు. ముగ్గురు ఆడపిల్లల భవిష్యత్తు ఏమవుతుందో అనే తీవ్ర మనస్తాపం చెందిన మోనిక, ఈ నెల 13 న ఇంట్లో ఎవరూ లేని సమయంలో గడ్డి మందు సేవించగా గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను వెంటనే చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి, గురువారం మోనిక మృతి చెందినట్లు చెప్పారు. మృతురాలి తల్లి సుచిత్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పోచంపల్లి సతీష్ తెలిపారు

## అనాధ బాలికలకు ఉచిత పాలిటెక్నిక్ ప్రవేశాలు

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి టౌన్, మే 15, ప్రభాతవార్త:

జిల్లాలోని అనాథ, పాక్షి క అనాథ బాలికలకు రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ, హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ బాలికల పాలిటెక్నిక్ కళాశాలలో 2026 2027 విద్యా సంవత్సరానికి గాను ఎలాంటి ప్రవేశ పరీక్ష లేకుండానే ఉచిత ప్రవేశం కల్పిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి పూర్తి చేసిన అర్హత కలిగిన బాలికలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఈ నెల 22 లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకునే వారు 10 వ తరగతి మార్కుల జాబితా, బదిలీ సర్టిఫికెట్, స్టడీ సర్టిఫికెట్, కులం, ఆదాయం, నివాసం, అనాథ బాలికలు అయితే తల్లిదండ్రుల మరణ ధృవీకరణ పత్రాలు తదితర ధృవీకరణ పత్రాల నకళ్ళతో జత చేసిన దరఖాస్తు ఫారాన్ని ఈ నెల 22 లోపు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జిల్లా బాలల పరిరక్షణ విభాగం బాల రక్షా భవన్ కలెక్టరేట్ లో అందజేయాలని, అనాథ మరియు పాక్షి క అనాథ బాలికల ఉన్నత విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని ఆయన పేర్కొన్నారు. ప్రవేశాలకు సంబంధించి పూర్తి వివరాల కోసం 9948152061 ఫోన్ నంబర్ లో, జిల్లా బాలల పరిరక్షణ విభాగం కార్యాలయం, కలెక్టరేట్ లో సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

## బండి భగీరథను వెంటనే అరెస్ట్ చేయాలి

హసన్ పర్తి, మే 15, ప్రభాతవార్త.

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథను వెంటనే అరెస్టు చేయాలని బి ఆర్ఎస్ పార్టీ హసన్ పర్తి మండల అధ్యక్షుడు బండి రజని కుమార్ డిమాండ్ చేశాడు. ఒక మైనర్ బాలికను లైంగికంగా వేధించారని, సదరు బాలిక కుటుంబం ఈ నెల 8వ తేదీన మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా, పేట్ బషీరాబాద్ పోలీసు స్టేషన్లో కేసు నమోదు చేసిన విషయం తెలిసింది ,అట్టి ఫిర్యాదును పోలీసులు ఫోక్సో కేసు నమోదు చేయడం , దీనిపై ప్రభుత్వం సిట్ విచారణకు కూడా ఆదేశించింది. బండి భగీరథకు నోటీసులు ఇచ్చినా విచారణకు రాకుండా, పోలీస్ స్టేషన్లో లొంగిపోకుండా పరారిలో ఉండడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. 8 రోజులు గడుస్తున్నా బండి భగీరథను అరెస్టు చేయకపోవడంతో రాష్ట్రంలో ఉద్రిక్త వాతావరణం ఉన్నది. బాధిత మహిళా ఫోటోలను సోషల్ మీడియా లో విస్తృతంగా ప్రచారం చేయడం సరైన పద్ధతి కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. మైనర్ అయిన బాధిత బాలిక ఫోటోలను ప్రచారం చేయడం చట్టపరంగా విరుద్ధం. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరాడు. గత కొన్ని రోజులుగా తప్పించుకొని తిరుగుతున్న బండి భగీరథను పట్టుకోవడంలో ఎందుకు ఆలస్యం చేస్తున్నారనేది ప్రజలకు తెలియజేయాల్సి న అవసరం ఉందని తెలిపాడు. సామాన్యులకు ఒక న్యాయం, అధికార పార్టీలోని మంత్రి కుమారుడికి ఒక న్యాయమా అని ప్రశ్నించాడు. కావున ఫోక్సో కేసును ఎదుర్కొంటున్న బండి భగీరథపై లుక్ అవుట్ కేసు నమోదు చేసి వెంటనే కస్టడీలోకి తీసుకోవాలని డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమం లో మల్లారెడ్డిపల్లి సొసైటీ మాజీ చైర్మన్ జక్కు రమేష్ గౌడ్ ,మాజీ జెడ్పిటిసి కొండపాక సుభాష్ గౌడ్, అనంతసాగర్ మాజీ ఎంపిటీసీ బండ రత్నాకర్ రెడ్డి, సర్పంచులు మడిపల్లి రంజిత్ గౌడ్ సీతంపేట రమ్య భగవాన్ రెడ్డి, గుంటూరు పల్లి మాజీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చేతపాక చిన్ని , రాజేందర్ యూత్ నాయకుడు భాషబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

## సేవా నిరతిని చాటుకున్న సత్యం

చొప్పదండి,ప్రభాతవార్త:

పట్టణం లో యూనియన్ బ్యాంక్ పరిధిలో చిత్తు కాగితాలు కాల్చి వేస్తుండటం తో కాలిన బూడిద అంత ఇళ్లలోకి కొట్టుకు వస్తుండటం తో వార్డు ప్రజలు పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు అనుమాండ్ల సత్యం దృష్టికి తీసుకు రావడం తో వెంటనే స్పందించిన సత్యం రెండు సిమెంట్ గాజులను ఉచితంగా తీసుకు వచ్చి ఆ ప్రాంతంలో పెట్టారు. చెప్పగానే పరిస్థితి ని అర్థం చేసుకొని సిమెంట్ కుండీలను ఏర్పాటు చేసిన సత్యం ను వార్డు ప్రజలు అభినందించారు.

